

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

కరీంనగర్

fb.com/vaartha Digital

Published from Karimnagar, Warangal, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

18-11-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 288 పేజీలు: 8+16 వెల: 6.50

వాహన బీమా తప్పనిసరి.. లేదంటే ఫైన్

5

ఇండి కూటమి పిటిషన్‌పై డిసెంబరు 9న విచారణ

ఇండో పసిఫిక్‌లో

'క్వాడ్' కీలకం

భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా సమన్వయంతో ముందుకు

ఆసియాన్, మరికొన్ని సమావేశాల్లో పాల్గొన్న ప్రధాని మోడీ

అధినేతలు ట్రంప్, లారెన్స్‌వాంగ్, అనుతిన్ చార్న్ విరాకుల్ ప్రభృతులతో మోడీ ద్వైపాక్షిక చర్చలు



మనీలాలో మంగళవారం క్వాడ్ భేటీలో ప్రధాని మోడీ, ఇతర దేశాధినేతలు ట్రంప్, లారెన్స్‌వాంగ్, అనుతిన్ చార్న్ విరాకుల్

మోడీ 'టఫ్ మ్యాన్'

ప్రధానిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలు!

రేర్ ఎర్త్స్ ఉత్పత్తిలో క్వాడ్ దేశాల సహకారాన్ని కోరిన ట్రంప్

2

మనీలా, నవంబరు 17: ఇండోపసిఫిక్ ప్రాంతంలో సహకారాన్ని మరింత బలోపేతం చేసే దిశగా క్వాడ్ కూటమి ముందుకు సాగుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. క్వాడ్ కూటమి కేవలం నాలుగుదేశాల మధ్య సంబంధాలకే పరిమితం కాదని, మొత్తం ఇండోపసిఫిక్ ప్రాంతానికి ఉపయోగపడే ఉత్తమ పరిష్కారాలను అందిస్తుందని పేర్కొన్నారు. సముద్ర భద్రత నుంచి సరఫరా గొలుసుల వరకు, నూతన సాంకేతికతల నుంచి ప్రకృతి విపత్తుల సమయంలో స్పందించడం వరకు వివిధరంగాల్లో క్వాడ్‌కీలక పాత్ర పోషిస్తోందని వివరించారు. ఫిలిప్పీన్స్ >>2

'సమ్మక్క సాగర్'కి

ఎన్‌ఓసి ఇవ్వండి

ఛత్తీస్‌గఢ్ సిఎంను కోరిన ముఖ్యమంత్రి



మంగళవారం రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ సిఎం విష్ణుదేవ్‌తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సాగునీటి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సానుకూలంగా స్పందించిన సిఎం విష్ణుదేవ్

ముంపు ప్రాంతం తగ్గించడానికే బ్యారేజి తుపాకుల గూడెంకు మార్పు

ఛత్తీస్‌గఢ్‌కు పునరావాస నిధులు చెల్లించేందుకు రెడీ: సిఎం రేవంత్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబరు17: ములుగు జిల్లా తుపాకుల గూడెం వద్ద గోదావరి నదిపై బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తి చేయడానికి వెంటనే నిరభ్యంతర పత్రం(ఎన్‌ఓసి) జారీ >>2

కోటి కుటుంబాలకు 2

ఇందిరమ్మ బీమా

ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు

సిద్దిపేట సభలో 19న దరఖాస్తు విడుదల

అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరెలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



హైదరాబాద్‌లో మరో కల్తీ ముఠా పట్టివేత

మిఠాయిలు, పాన్, బేకరీ ఉత్పత్తులపై అల్యూమినియం పరాక్‌ల వాడకం

3

'బిలాంగింగ్'లో తెలంగాణ ఎందుకులేదు?

సోనియా వైఖరి ఏమిటో అర్థమవుతోంది..

కాంగ్రెస్ హామీల మోసానికి మూడేళ్లు

ఎన్ని పెట్టుబడులు వచ్చాయో శ్వేతపత్రం ఇవ్వాలి.. మీడియాతో కెటిఆర్ చిట్‌చాట్



హైదరాబాద్,నవంబరు17,ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చింది సోనియమ్మేనని చెప్పుకునే కాంగ్రెస్ నేతలు, ఆమె ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడంపై సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.సోనియాగాంధీ గుండెల్లో తెలంగాణ ఉందని ఎప్పుడూ చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు, ఆమె >>2

పాత పెన్షన్ విధానం కోసం.. కదం తొక్కిన ప్రభుత్వ ఉద్యోగులు

రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న 1.72 లక్షల మంది

2

ఇండో పసిఫిక్‌లో 'క్వాడ్' కీలకం

>> రాజధాని మనీలాలో మంగళవారం జరిగిన క్వాడ్ సమావేశంలో మోడీ మాట్లాడుతూ భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా సభ్య దేశాలుగా ఉన్న ఈ కూటమి భవిష్యత్తు కార్యాచరణపై సోదాహరణంగా ప్రసంగించారు. క్వాడ్‌ను భారత్ నిర్మాణాత్మక, విశ్వసనీయ భాగస్వామ్యంగా చూస్తోందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మనీలాకు, క్వాడ్ కూటమికి మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని మోడీ గుర్తుచేశారు. 2007లో నాలుగు దేశాల అధికారులు తొలిసారిగా ఇదే నగరంలో సమావేశమయ్యారని తెలిపారు. ఆ తర్వాత పదేళ్లకు, అంటే 2017లో మరోసారి మనీలాలోనే తమ చర్చలను పునఃప్రారంభించారని చెప్పారు. ఇప్పుడు 2026లో మళ్లీ ఇదే నగరంలో క్వాడ్ సమావేశం జరగడం మరో కీలక మైలురాయి అని అభివర్ణించారు. గత కొన్నేళ్లుగా క్వాడ్ దేశాల మధ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని మోడీ పేర్కొన్నారు. నాలుగు దేశాల విదేశాంగ మంత్రులు ఐదుసార్లు సమావేశం కావడం దీనికి నిదర్శనమన్నారు. ఈ సమావేశాలు కేవలం దౌత్యపరమైన చర్చలకే పరిమితం కాలేదని, కూటమి పట్ల నాలుగు దేశాలకు ఉన్న రాజకీయ సంకల్పాన్ని, ఉమ్మడి నిబద్ధతను తెలియజేస్తున్నాయని చెప్పారు. ఇకపై కూడా ఇదే ఉత్సాహంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మోడీ అభిప్రాయపడ్డారు. క్వాడ్ సహకారంలో తదుపరి దశకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న నేతలకు కూటమి అభివృద్ధికి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. వారి నాయకత్వం, వ్యక్తిగత చొరవతో భాగస్వామ్యం మరింత ముందుకు సాగుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు. క్వాడ్ సమావేశంతో పాటు మనీలాలో జరిగిన ఇతర అంతర్జాతీయ సమావేశాల్లోనూ మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే మార్గాలపై చర్చించారు. ముఖ్యంగా పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, సెమీకండక్టర్లు, ఆధునిక తయారీ రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడంపై ఇరువురు నేతలు దృష్టి సారించారు. 2025 సెప్టెంబర్‌లో సింగపూర్ ప్రధాని భారత్‌లో పర్యటించిన సందర్భంగా రూపొందించిన కార్యాచరణ ప్రణాళిక అమలుపైనా సమీక్షించారు. త్వరలో సింగపూర్ ఆసియాన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో లారెన్స్ వాంగ్‌కు మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విషయంలో భారత్ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆసియాన్ దేశాల్లో భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా సింగపూర్ ఉంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విషయంలోనూ ఆ దేశం భారత్‌కు ముఖ్యమైన వనరుగా కొనసాగుతోంది. థాయ్‌లాండ్‌తో రక్షణ, భద్రతకు ప్రాధాన్యం థాయ్‌లాండ్ ప్రధాని అనుతిన్ చార్న్‌విరాకుల్‌తోనూ మోడీ సమావేశమయ్యారు. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఆయనకు అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రత సహా పలు కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకోవడంపై చర్చించారు. భారత్, థాయ్‌లాండ్ సముద్ర పొరుగు దేశాలని, శతాబ్దాలుగా కొనసాగుతున్న చరిత్ర, సంస్కృతి, ఆధ్యాత్మిక సంప్రదాయాలు ఇరు దేశాలను కలిపి ఉంచుతున్నాయని మోడీ పేర్కొన్నారు. 2025 ఏప్రిల్‌లో మోడీ థాయ్‌లాండ్ పర్యటన సందర్భంగా ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచారు. అప్పటి నుంచి సాధించిన పురోగతిని తాజా సమావేశంలో సమీక్షించారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, రవాణా అనుసంధానం, డిజిటల్ సాంకేతికతలు, ఫిన్‌టెక్, పర్యాటకం, సాంస్కృతిక సంబంధాలపై చర్చలు జరిపారు.

బిమ్‌స్టెక్, ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్, మెకాంగ్‌గంగా సహకార వేదికలతో పాటు ఆసియాన్ ఆధ్వర్యంలో జరిగే ప్రాంతీయ సమావేశాల్లోనూ కలిసి పనిచేయాలని ఇరు దేశాల ప్రధానులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా తమ అభిప్రాయాలను పంచుకున్నారు. భారత్ అనుసరిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానానికి థాయ్‌లాండ్ అనుసరిస్తున్న యాక్ట్ వెస్ట్ విధానం పరస్పరం తోడ్పడుతున్నాయని భారత విదేశాంగ శాఖ తెలిపింది. ఇటీవలి సంవత్సరాల్లో ఇరు దేశాల మధ్య వాణిజ్యం గణనీయంగా పెరిగింది. 2025లో ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 21 బిలియన్ డాలర్లకు చేరింది. ఇందులో థాయ్‌లాండ్ వాణిజ్య మిగులు 10 బిలియన్ డాలర్లకు పైగా ఉంది.

తెలంగాణ ఎందుకులేదు?

>> ఆత్మలో తెలంగాణ ఉంటే ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదో వివరించాలని నిలదీశారు. సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ అనే పదం కూడా లేకపోవడం చూస్తుంటే తెలంగాణ పట్ల ఆమెకు,కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడూ నిజమైన ప్రేమ లేదన్న విషయం స్పష్టమవుతోందన్నారు.మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదని, తెలంగాణ ప్రజల పోరాటం, కేసీఆర్ నాయకత్వంలో సాగిన మహత్తర ప్రజా ఉద్యమ ఫలితమని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు సృష్టించిన రాజకీయ అనివార్యత, కేసీఆర్ నాయకత్వంలో ఉవ్వెత్తున ఎగసిన ప్రజా ఉద్యమం నుంచి స్వరాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమ ఉప్పెనలో కొట్టుకుపోతామన్న భయంతోనే కాంగ్రెస్ పార్టీ అనివార్యంగా రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని విమర్శించారు. తెలంగాణ ప్రజల పోరాటాన్ని, కేసీఆర్ నాయకత్వాన్ని విస్మరించి రాష్ట్ర ఏర్పాటు ఘనతను కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడమే ఆ పార్టీకి తెలంగాణ పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని వ్యాఖ్యానించారు.

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుపై కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు చూపిస్తున్న ప్రేమపైనా కేటీఆర్ స్పందించారు. నిజంగా పీవీ నరసింహారావుపై అంత ప్రేమ ఉంటే ఆయన అంత్యక్రియలను ఢిల్లీలో ఎందుకు నిర్వహించలేదని వాణీదేవి ప్రశ్నించిన విషయాన్ని గుర్తుచేశారు. తెలంగాణ నాయకత్వంపై, తెలంగాణ ప్రజలపై సోనియా గాంధీకి గానీ, కాంగ్రెస్ పార్టీకి గానీ ఎన్నడూ నిజమైన అభిమానం లేదని అన్నారు. రాజకీయ అవసరాల కోసం తెలంగాణ ఉద్యమం సృష్టించిన ప్రజాశక్తికి తలొగ్గి రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందే తప్ప, తెలంగాణపై ప్రేమతో కాదని స్పష్టం చేశారు.

రేవంత్ రెడ్డి రాజకీయ వైఖరిని ప్రస్తావిస్తూ, గతంలో రాహుల్ గాంధీని ముద్దపప్పు అని విమర్శించింది తాము కాదని, రేవంత్ రెడ్డే ఆ వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ అన్నారు. సోనియా గాంధీని బలిదేవత అని అన్నది కూడా రేవంత్ రెడ్డేనని గుర్తుచేశారు. ఇప్పుడు తన రాజకీయ అవసరాల కోసం రాహుల్ గాంధీపై ప్రేమను ప్రదర్శిస్తూ, గతంలో చేసిన వ్యాఖ్యలకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము మాత్రం మొదటి నుంచి ఒకే రాజకీయ వైఖరితో ఉన్నామని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా మాట్లాడే అలవాటు తమకు లేదని స్పష్టం చేశారు.

తెలంగాణకు ప్రథమ విలన్, ప్రథమ శత్రువు కాంగ్రెస్ పార్టీయేనని కేటీఆర్ పునరుద్ఘాటించారు. 2001 ఏప్రిల్ 27న కరీంనగర్‌లో కేసీఆర్ ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పారని, 2026లో కూడా బీఆర్ఎస్ అదే వైఖరితో ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి కారణం సోనియా గాంధీ వ్యక్తిగత దయ కాదని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటమేనని మరోసారి స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా సోనియా గాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

ఎన్నికలకు ముందు అభయహస్తం.. ఎన్నికల తర్వాత రిక్తహస్తం. కాంగ్రెస్ వంచనకు అభయహస్తం మేనిఫెస్టోనే ప్రతిరూపమని, ఈ శతాబ్దపు అతిపెద్ద మోసంగా అది చరిత్రలో నిలిచిపోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నోటికి వచ్చిన హామీలన్నీ ఇచ్చి రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సాధించింది శూన్యమని, ఎన్నికల ముందు మోసపూరిత హామీలతో ఓట్లు దండుకుని, అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టడమే కాంగ్రెస్ సాధించిన ఘనతనా అని ప్రశ్నించారు. ఇప్పటికే నాలుగున్నర లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి, ప్రభుత్వ భూములను అమ్ముతూ, కుదువపెడుతూ తెలంగాణ భవిష్యత్తును దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. మూడేళ్లకే రాష్ట్ర పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే మరో రెండేళ్లు ఈ ప్రభుత్వాన్ని ఎలా భరించాలని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు.

తెలంగాణలో అభివృద్ధి, ఉపాధి, పెట్టుబడుల రంగాలు ముందుకు సాగాల్సింది పోయి వెనక్కి వెళ్తున్నాయని కేటీఆర్ విమర్శించారు. మూడు ఏళ్ల తెలంగాణ నాట్ రైసింగ్.. తెలంగాణ ఫాలింగ్ అని వ్యాఖ్యానించారు. మూడేళ్లలో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం, ఎన్ని పెట్టుబడులు వాస్తవరూపం దాల్చాయి, ఎన్ని పరిశ్రమలు, ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి, ఎన్ని ఉద్యోగాలు వచ్చాయనే అంశాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిజంగానే లక్షల కోట్ల పెట్టుబడులు వస్తే ఐటీ ఉద్యోగాలు ఎందుకు తగ్గుతున్నాయని, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం ఎందుకు కుదేలవుతోందని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్, మంచినీటి వ్యవస్థలను పటిష్టంగా ఏర్పాటు చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కూడా సక్రమంగా నిర్వహించలేకపోతోందని విమర్శించారు.

22ఏ పేరుతో భూములను బ్లాక్ చేయడం, హైడ్రా పేరుతో సెలెక్టివ్ డెమాలిషన్లు చేపట్టడం, బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను బెదిరించడం వల్ల హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లిందని కేటీఆర్ ఆరోపించారు. పెద్దవాళ్ల అక్రమ నిర్మాణాలను పట్టించుకోకుండా పేదల ఇళ్లను కూల్చడం కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమన్నారు. హైడ్రా పేరుతో బిల్డర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులను భయభ్రాంతులకు గురిచేస్తూ బ్లాక్‌మెయిల్ చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని అన్నారు. మరోవైపు ఆర్ఆర్ టాక్స్ పేరుతో చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న సమయంలో గ్లోబల్ సమ్మిట్ పేరుతో యూరప్లో రోడ్షోలు నిర్వహించడం కంటే ముందు, గత మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులపై వాస్తవాలు వెల్లడించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. దావోస్, అమెరికా, యూరప్ పర్యటనల్లో లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని ప్రకటించిన ప్రభుత్వం, వాటిలో వాస్తవంగా ఎన్ని పెట్టుబడులు వచ్చాయి, ఎన్ని నంస్థలు తెలంగాణలో పరిశ్రమలు స్థాపించాయి, ఎన్ని లక్షల ఉద్యోగాలు కల్పించాయో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.



మంగళవారం కరీంనగర్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టోను చించి డస్ట్‌బిన్‌లో వేస్తున్న బిఆర్ఎస్ నాయకులు జీవన్‌రెడ్డి, వినోద్, రసమయి, గంగుల తదితరులు

జాతీయ జెండా కార్డును జేబులో భద్రపరుచుకున్న మోడీ!

సోషల్‌మీడియాలో వైరల్ అయిన దృశ్యం



మనీలా, నవంబరు 17: ఫిలిప్పీన్స్ రాజధాని మనీలా వేదికగా జరిగిన క్వాడ్ దేశాధినేతల సమావేశంలో ప్రధాని మోడీచేసిన చిన్నపని ఇపుడు సోషల్‌మీడియాలోవైరల్ అయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, స్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, జపాన్ ప్రధాని సనాయే తకైచి పాల్గొన్నారు. క్వాడ్ గ్రూప్ దేశాధినేతల ఫోటో సమయంలో ప్రధాని మోడీ చేసిన ఓ చిన్న పని ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నేలపై పడివున్న భారత జెండా గుర్తు ఉన్న చిన్న కార్డును స్వయంగా తీసి తన జేబులో పెట్టుకున్నారు. వేదికపై పడి ఉన్న జాతీయ జెండా గుర్తును మోడీ తీసుకుని తన జేబులో పెట్టుకోవడం వీడియోలో కనిపిస్తుంది. గ్రూప్ ఫోటో సమయంలో వేదికపై నేతలు నిలబడే స్థానాలను సూచించేందుకు జాతీయ జెండా మార్కర్లను ఏర్పాటు చేశారు. జాతీయ జెండా కార్డును నేలపై వదిలేయకుండా మోడీ స్వయంగా తీసుకోవడం వీడియోలో కనిపిస్తుంది. ఈ సమావేశంలో ట్రంప్ ప్రధాని మోడీని టఫ్ మ్యాన్ అంటూ ప్రశంసలు కురిపించారు. మోడీ సమర్థవంతమైన నాయకుడని, తనకు మంచి స్నేహితుడని కొనియాడారు. మరోవైపు, మోడీ మాట్లాడుతూ క్వాడ్ కూటమిని విశ్వసనీయ, నిర్ణయాత్మక భాగస్వామ్యంగా అభివర్ణించారు. ఇండోపసిఫిక్ ప్రాంతంలో సముద్ర భద్రత, సరఫరా వ్యవస్థలు, నూతన సాంకేతికత, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో క్వాడ్ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. చివరిసారిగా క్వాడ్ సమావేశం 2024 సెప్టెంబర్‌లో అమెరికాలోని డెలావేర్‌లో జరిగింది. ఆ తర్వాత ఇప్పుడు మనీలాలో జరిగింది.

కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా

సిద్దిపేట బహిరంగ సభలో 19న దరఖాస్తు విడుదల: సిఎం రేవంత్

హైదరాబాద్, నవంబరు17,ప్రభాతవార్త: రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా అందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని సీఎం సూచించారు. ఇందుకోసం ఈ నెల 19న సిద్దిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జూబ్లీహిల్స్ నివాసంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా పథకం అమలు కావాలని, దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. బీమా పథకంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల జీవిత బీమా అందనుంది. ఈ బీమా వల్ల ఉపాధి హామీ కూలీలతో పాటు లక్షలాది మంది పేదలు లబ్ధి పొందుతారని సీఎం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఇప్పటికే అమలవుతున్న వివిధ రకాల బీమా పథకాల్లో జీవిత బీమా కింద రెండు లక్షలు, ప్రమాద బీమా కింద పది లక్షల రూపాయల వరకు అందిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ శాఖల్లో అమలవుతున్న అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, వారికి లభిస్తున్న ప్రమాద బీమాను యథాతథంగా అందేలా చూడాలన్నారు. కొన్ని శాఖల్లో ప్రస్తుతం ఉన్న రెండు లక్షల రూపాయల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. మరోవైపు సిద్ధిపేట బహిరంగ సభలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందాలని సీఎం ఆదేశించారు. చీరలను తక్షణమే అన్ని జిల్లాలకు తరలించాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. ఇందిరమ్మ చీరల పంపిణీలో నిరక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హెచ్చరించారు.ఇందిరమ్మ బీమా పథకంపై విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీమా దరఖాస్తులను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా కలెక్టర్లు దీనిపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. సమీక్ష సమావేశంలో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీఎంవో కార్యదర్శి మానిక్ రాజ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్లానింగ్ శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.



మంగళవారం మనీలాలోని ఖల్సా దివాన్ గురుద్వారలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ

గురుద్వారా సందర్శించిన ప్రధాని మోడీ

మనీలా, నవంబరు 17: ఫిలిప్పీన్స్ పర్యటనలో ఉన్న భారత ప్రధాని మోడీ మనీలా నగరంలోని చారిత్రాత్మక ఖల్సా దివాన్ గురుద్వారాను సందర్శించారు. గురుద్వారా పునరాభివృద్ధి పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సిక్కు సమాజం అందిస్తున్న సేవ లను, గురువుల బోధనల ప్రాముఖ్యతను కొనియాడారు. మనీలాలో జరగనున్న 23వ ఆసియాన్ భారత్ శిఖరాగ్ర సమావేశానికి, 21వ తూర్పు ఆసియా శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యే మోడీ... ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్‌తో ద్వైపాక్షిక సంబంధాలు, సహకారంపై చర్చలు జరుపుతారని సమాచారం.గురుద్వారాను నిర్మించిన పంజాబీలు...మనీలాలోని ఖల్సా దివాన్ గురుద్వారాకు వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. 1929లో భారత్ నుంచి మనీలాకు వలస వెళ్లిన పంజాబీలు గురుద్వారాను నిర్మించారు.

'సమ్మక్క సాగర్'కి ఎన్ఒసి ఇవ్వండి

>> చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి... ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను తెలియజేసి ఎన్ఓసి జారీ చేయాలని కోరారు. ఈ విషయంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని ముఖ్యమంత్రి సమగ్రంగా వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరారు. తొలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. తద్వారా 17 ఆదివాసీ గ్రామాల ముంపుతో పాటు భద్రత, మౌలిక సదుపాయాలపై కూడా ప్రభావం పడుతుందని గుర్తించారు. దీంతో ముంపు ప్రాంతాన్ని తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మార్చారు. ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు రూ. 9.883 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది. బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థం 6.94 టీఎంసీలు. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలకు గోదావరి జలాలను వినియోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. చత్తీస్‌గఢ్ పర్యటన అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి తిరిగి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

పాత పెన్షన్ విధానం కోసం.. కదం తొక్కిన ప్రభుత్వ ఉద్యోగులు

రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్న 1.72 లక్షల మంది

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: ప్రస్తుతం అమలు చేస్తున్న సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు కదం తొక్కారు. తెలంగాణలో పాత పెన్షన్ విధానం సాధన కోసం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు భారీ స్థాయిలో నిరసన గళం వినిపించారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని రద్దు చేసి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్‌ను తక్షణమే పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మేనిఫెస్టో డే సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. తెలంగాణ వ్యాప్తంగా 1,72,000 మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. మేనిఫెస్టో డే సందర్భంగా రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయీస్ యూనియన్ (టీజీసీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో శాంతియుత ధర్మదీక్షలు నిర్వహించారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తే షేర్ మార్కెట్‌లో నిలిచిపోయిన సుమారు రూ.19,000 కోట్ల నుంచి రూ.20,000 కోట్ల నిధులు తిరిగి రాష్ట్ర ఖజానాకు అందుబాటులోకి వస్తాయని యూనియన్ నేతలు స్పష్టం చేశారు. సీపీఎస్ రద్దుతో పాటు అధ్యయన కమిటీ, ఈహెచ్ఎస్ కమిటీల్లో తమకు ప్రాతినిధ్యం కల్పించాలని, పెండింగ్ డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీజీసీపీఎస్ఈయూ రాష్ట్ర అధ్యక్షులు జి. స్థితప్రజ్ఞ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో 15 నియోజకవర్గాల్లో సీపీఎస్ ఉద్యోగుల ఓట్లు గెలుపోటములను ప్రభావితం చేశాయని గుర్తుచేశారు. సర్వీసులో లక్ష రూపాయల జీతం తీసుకుని రిటైర్ అయిన ఉద్యోగులకు ప్రస్తుతం నెలకు కేవలం రూ.1,500 నుంచి రూ.5,218 మాత్రమే పెన్షన్ వస్తోందన్నారు. హెల్త్ కార్డులు లేక, డీఏ ఏరియర్స్ అందక, కనీస వైద్య ఖర్చులకు కూడా డబ్బుల్లేక కొందరు రిటైర్డ్ ఉపాధ్యాయులు కూరగాయల దుకాణాల్లో, వాచ్‌మెన్‌లుగా పనిచేయాల్సిన దుర్భర పరిస్థితి నెలకొంని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామూహిక సెలవులో పాల్గొంటే సర్వీస్ బ్రేక్ అవుతుందని, జీతాలుఆపేస్తామనికొందరు అధికారులు భయపెట్టినా యూనిఫామ్ సర్వీసెస్ (4,550 వేల మంది) మినహా రాష్ట్రంలోని 70 నుంచి 80 శాతం మంది ఉద్యోగులు ధైర్యంగా సెలవు పెట్టి ఐక్యతను చాటారన్నారు.



బెంగళూరులో మంగళవారం కామన్‌వెల్త్ ఉమన్ పార్లమెంటేరియన్స్ ఇండియన్ రీజియన్ సదస్సులో స్పీకర్ ఓం బిర్లా తదితరులు

బెంగళూరులో కామన్‌వెల్త్ ఉమన్ పార్లమెంటేరియన్స్ సదస్సు

హైదరాబాద్,నవంబరు17,ప్రభాతవార్త:కర్ణాటకలోని బెంగుళూరులో మంగళవారం కామన్‌వెల్త్ వుమెన్ పార్లమెంటేరియన్స్ ఇండియన్ రీజియన్‌సదస్సు ప్రారం భమైంది. ఈ సదస్సుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హాజరవ్వగా, దేశంలోని అన్ని రాష్ట్రాలనుంచి మహిళా ఎంపీలు,ఎమ్మెల్యేలు హాజరయ్యారు. తెలంగాణ నుంచి ఎంపి డికె అరుణ, ఎమ్మెల్యే నల్లమాడ పద్మావతిరెడ్డి, మాజీ ప్రధాని పివి నరసింహారావు కుమార్తె ఎమ్మెల్సీ వాణిదేవి, శాసనమండలి సెక్రటరీ డాక్టర్ వి. నరసింహాచార్యులు తదితరులు హాజరయ్యారు.

వారం - వర్జ్యం

18-11-2026, బుధవారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
కార్తీక మాసం, దక్షిణాయణం,
శరదృతుపు, శుక్లపక్షం, విశాఖ కార్తె,
తి.నవమి పూర్తి, న.శతభిష ఉ.6.10
వ.మ.12.14 - మ.1.57
దు.ఉ.11.30 -మ.12.15
రా

గవర్నర్ శివప్రతాప్‌శుక్లాతో మహిళా భద్రత డిజిపి సౌమ్యమిశ్రా భేటీ

హైదరాబాద్,నవంబరు17,ప్రభాతవార్త: మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా విభాగాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) డాక్టర్ సౌమ్యమిశ్రా మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్ శివప్రతాప్‌శుక్లాను కలిశారు. రాష్ట్రంలో మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు.

అక్రమాస్తుల కేసులో అరెస్టయిన నిమ్స్ మాజీ అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీభాస్కర్‌కు బెయిల్

నిమ్స్‌లో కొనసాగుతున్న ఎసిబి సోదాలు

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: అక్రమాస్తుల కేసులో అరెస్టయిన నిమ్స్ అడిషనల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌కు ఎసిబి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత సెప్టెంబరు 22న డాక్టర్ లక్ష్మీ భాస్కర్‌ను ఎసిబి అధికారులు అక్రమాస్తుల కేసులో అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన చంచల్‌గూడ జైలులో రిమాండులో ఉన్నారు. ఇదే సమ యంలో అక్టోబరు 1న ఆయనను నిమ్స్ అధికారులు సస్పెండ్ చేశారు. 55 రోజులుగా జైలులో ఉన్న లక్ష్మీ భాస్కర్‌కు ఎసిబి కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ప్రతి మంగళవారం ఎసిబి అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. రూ. 25 వేలతో కూడిన రెండు పూచీకత్తులు సమర్పించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను పాటించిన లక్ష్మీ భాస్కర్ తరపు న్యాయవాదులు బెయిల్ ఉత్తర్వులను చంచల్‌గూడ జైలు అధికా రులకు అందజేయడంతో సాయంత్రం ఆరున్నర గంటల సమయంలో ఆయన విడు దలయ్యారు.

ఇదిలా ఉండగా ఎసిబి అధికారులు మంగళవారం మరోసారి నిమ్స్‌లో సోదాలు నిర్వహించారు. అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరి శీలించారు. 10 మంది ఎసిబి అధికారుల బృందం ఈ తనిఖీల్లో పాల్గొంది. గత నెలలో జరిగిన సోదాలకు అనుగుణంగా మరోసారి సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. మ్యాన్‌పవర్ రిక్రూట్‌మెంట్, సెక్యూరిటీ, క్యాంటీన్, స్టోర్స్, మెడికల్ షాపు టెండర్ల పత్రాలను పరిశీలించినట్లు సమాచారం. ఎసిబి అధికారులు అడిగిన డాక్యుమెంట్స్‌ను డాక్టర్లు అందించినట్లు తెలిసింది. ఈ యేడాదిలో వరుసగా నాలుగోసారి నిమ్స్ ఆస్పత్రిలో ఎసిబి సోదాలు నిర్వహించింది. 2014 నుంచి నిమ్స్ హాస్పిటల్‌లో జరిగిన అక్రమార్కుల దందాపై దృష్టి సారించిన ఎసిబి అధికారులు అన్ని అక్రమాలను వెలికితీస్తున్నారు.



భూపాలపల్లి జ్యుయెలర్స్ అసోసియేషన్ భవనంలో మంగళవారం నగల వ్యాపారులకు బిఐఎస్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

భూపాలపల్లిలో బిఐఎస్ అవగాహన కార్యక్రమం

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: రాష్ట్రంలోని భూపాలపల్లి జ్యుయెలర్స్ అసోసియేషన్ భవనంలో నగల వ్యాపారుల కోసం హాల్‌మార్కింగ్ అవగాహన కార్య క్రమం జరిగింది. హైదరాబాద్ బ్రాంచ్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్), ఆదిత్య హాల్‌మార్కింగ్ సెంటర్, వరంగల్‌లోని మహేశ్వరి హాల్‌మార్కింగ్ సెంటర్ సహకారంతో అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు సంబంధిత సంస్థలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపాయి. సైంటిస్ట్, హైదరాబాద్ బ్రాంచ్ ఆఫీస్ హెడ్ పి.వి.శ్రీకాంత్ ప్రసంగిస్తూ, బంగారం, వెండి హాల్‌మార్కింగ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. 2025 సెప్టెంబరులో ప్రవేశపెట్టిన సిల్వర్ హెచ్‌యుఐడి కార్యక్రమం, ఇటీవలి నియంత్రణ నవీకరణలు, మరియు వినియోగదారుల రక్షణను నిర్ధారించడంలో నగల వ్యాపారుల కీలక పాత్రను గూర్చి ప్రముఖంగా ప్రస్తా వించారు. అంతేకాకుండా ఒక ఇంటరాక్టివ్ సెషన్ కూడా నిర్వహించారు. ఈ సంద ర్భంగా బిఐఎస్, హెచ్‌ఎమ్మార్‌కు చెందిన ప్రశాంతి హాల్‌మార్కింగ్ విధానాలు, సం బంధిత అవసరాల గురించి పాల్గొన్నవారు లేవనెత్తిన వివిధ సందేహాలకు సమా ధానమిచ్చి స్పష్టతనిచ్చారు. హాల్‌మార్కింగ్ ప్రమాణాలను ప్రోత్సహించడం, నాణ్య తా హామీని కల్పించడం, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షి చడం పట్ల తమ నిబద్ధతను బిఐఎస్ పునరుద్ఘాటించింది. ఈ కార్యక్రమంలో సుమారు 80 మంది స్థానిక నగల వ్యాపారులు పాల్గొన్నారు.

వాణిజ్య పన్నులపై ఎల్‌నినో ఎఫెక్ట్

రాష్ట్రంలో రూ.500 కోట్లు తగ్గనున్న జిఎస్టీ ఆదాయం

రాష్ట్ర సర్కార్‌కు నివేదిక సమర్పించిన అధికారులు

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: ఎల్‌నినో ప్రభావం కారణంగా ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో రాష్ట్ర ఆదాయంపై ప్రభావం చూపనుంది. ఇందులో భాగం గా వాణిజ్య పన్నుల శాఖకు ఆదాయం తగ్గుతుందని ఆ శాఖ అధికారులు భావి స్తున్నారు. ఈ నెలతోపాటు, డిసెంబరులో రాష్ట్రంలో వస్తు, సేవల పన్ను (జిఎస్టీ) కింద వచ్చే ఆదాయంలో రూ.500 కోట్లు కోతపడే అవకాశం ఉందని క్షేత్రస్థాయి పరిశీలన తదుపరి అధికారులు అంచనా వేశారు. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం ప్రభుత్వానికి వాణిజ్య పన్నుల శాఖ అధికారులు నివేదిక సమర్పిం చారు. ఈ నివేదిక ప్రకారం రాష్ట్రంలో ఏర్పడిన ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయ కార్యకలాపాలపై వీటి ప్రభావం ఈ నెల నుండి వసూలు కావాల్సిన పన్నుల ఆదాయంపైపడే వీలుందని స్పష్టం చేశారు. ఫలితంగా ప్రభు త్వానికి అంచనా వేసిన రాబడికంటే తక్కువ వసూలు అవుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధానంగా, వరి, పత్తి, మిరప తదితర వాణిజ్య పంటల ఉత్పత్తి తగ్గడంతోపాటు, రవాణా, ప్రాసెసింగ్ తదితర వాటిల్లో రాబడి తగ్గుందుని ప్రతి పాదనలో తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయానికి సంబంధించిన ఇతర వాణిజ్య కార్యకలాపాలు మందగించే వీలుందని నివేదికలో పేర్కొన్నారు. సాధారణంగా పంటల కోత కాలంలో వ్యవసాయ మార్కెట్ యార్డులు, రైస్ మిల్లులు, జిన్నింగ్ మిల్లులే కాకుండా రవాణా రంగం ద్వారా వాణిజ్య పన్నుల శాఖకు గణనీయంగా ఆదాయం లభిస్తోందని వివరించారు. అయితే వర్షాభావ పరిస్థితుల నేపథ్యందలో పంటలు తగ్గడం, వాటి ఉత్పత్తులు పడిపోవడం, మార్కెట్ కార్యకలాపాలు మందగించడం వంటి వివిధ కారణాలతో వాణిజ్య పన్నుల వసూళ్లపై తీవ్ర ప్రభావం చూపించనుందని ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులు స్పష్టం చేశారు.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

Tender Notice No:27/2026-27/CE(GVMC)/SE(South)/ EE(South)/DB/GVMC/Dt.16.11.2026

Number of works : 01, Value of works: Rs.1482.31 Lakhs

Tender Opening Dt:17-11-2026, Closing Dt:03-12-2026

Note: Further details at http://tender.apeprocurement.gov.in

O/o. the EE (South) Cell No.79979 54406

Sd/- Commissioner, GVMC

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్

వార్తా పత్రికా ప్రకటన

"తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌కు బ్యాండ్ ఎక్విప్‌మెంట్ యొక్క ప్రొక్యూర్‌మెంట్" నిమిత్తం టెండర్ పిలుపు ప్రకటన. వివిధ టెండర్ సంబంధిత ఈవెంట్స్ యొక్క టైమ్ షెడ్యూల్ ఈ క్రింది విధంగా

బిడ్ పిలుపు తేదీ:	18.11.2026
ప్రి-బిడ్ సమావేశం:	23.11.2026 ఉ.11.30 గం. TGTS కార్యాలయం, 2వ అంతస్తు, HACA భవన్, పబ్లిక్‌గార్డెన్స్ ఎదుట, నాంపల్లి, హైదరాబాద్-500004.
బిడ్ ముగింపు తేదీ/సమయం:	30.11.2026 మ.03.00 గం.
TGTSL సంప్రదించవలసిన వ్యక్తి:	మేనేజింగ్ డైరెక్టర్: mngdirector-tgts@telangana. gov.in డిప్యూటీ జనరల్ మేనేజర్: -kcsheker-tgts@telangana.gov.in
టెండర్ రిఫరెన్స్ నెం:	TGTS/HWP1/SED/BAND/2026

సవివర టెండర్ ప్రకటన మరియు ప్రత్యేక వివరణలు గురించిన తదుపరి వివరాలకు దయచేసి http://www.tgts.telangana.gov.in, www.tender.telangana.gov.in వీక్షించండి.

సం/- మేనేజింగ్ డైరెక్టర్, తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్

DIPR.No.13882-PP/CL/Advt/1/2026-27, తేది: 17.11.2026

హైదరాబాద్‌లో మరో కల్తీ ముఠా పట్టివేత

మిఠాయిలు, పాన్, బేకరీ ఉత్పత్తులపై అల్యూమినియం పరాక్‌ల వాడకం

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో కల్తీ వస్తువుల తయారీ ఆగడం లేదు. ఇప్పటికే అనేక రకాల కల్తీ వస్తువులు పట్టుబడగా తాజాగా మిఠాయిలతోపాటు పాన్, బేకరీ ఉత్పత్తులపై వుంచే వెండి ప్లేక్స్ (సన్నపాటి వెండిపూత)కు బదులు అల్యూమినియం పరాక్‌లు తయారుచేస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా నిందితుల నుంచి 49 బండిళ్ల అల్యూమినియం తీగలతోపాటు 13 కిలోలకుపైగా అల్యూమినియం ప్లేక్స్ సహా ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. దీనికి సంబం ధించిన వివవరాలను సిటీకొత్వాల్ మహేష్ భగవత్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. హైదరా బాద్‌లోని పలు మిఠాయిల దుకాణాలతోపాటు పాన్ షాపులు, బేకరీ కేంద్రాలలో వెండి పూతకు బదులు అల్యూమినియం పరాక్‌లు వాడుతున్న విషయమై టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందింది. దీనిపై నిఘా ఉంచిన టాస్క్‌ఫోర్స్ పోలీ సులు పక్కాగా వ్యవహరించి నకిలీ వస్తువులను తయారుచేస్తున్న ముఠాకు చెందిన నేరగాళ్ల స్థావరాలు గల చార్మినార్, ఫలక్‌నుమాలోని నాలుగు కేంద్రాలపై సోమవారం రాత్రి దాడులు చేశారు.

అసలైన వెండి వరాక్‌కు బదులుగా అల్యూమినియం పరాక్‌లు, ప్లేక్స్‌తో నకిలీవి భారీగా పట్టుబడ్డాయి. కాజుకత్లీ, చమ్‌చమ్, స్వీట్‌పాన్, కేకుల్లో నకిలీ సిల్వర్ వరాక్‌ను వినియోగిస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. దాడుల సందర్భంగా చార్మినార్ మక్కామసీదు పక్కన గల షాప్ నంబర్ 2046లోని మెస్సర్స్ ఇత్తెహాద్ పరాక్ షాప్ యజమాని మహమ్మద్ అక్బర్ (45), ఇదే ప్రాంతంలోని పంచ్ మొహల్లాలోని మెస్సర్స్ యుటిసి సిల్వ ర్ లీఫ్స్ యజమాని మహమ్మద్‌వలీ ఉద్దీన్ (62), పంచ్ మొహల్లాలోని మెట్రో వరఖ్ షాప్ యజమాని మహమ్మద్ షరీఫ్(60), ఫలక్‌నుమాలోని బీబీ కాచష్మా, అచ్చిరెడ్డి నగర్‌లోన తారా యూనిట్ యజ మాని మహమ్మద్ జలీల్ ఖాన్ (47)లు పట్టుబడ్డారు. మొత్తం నాలుగు కేంద్రాలపై కేసులు నమోదు చేశారు. వీరివద్ద నుంచి 49 బండిళ్ల నకిలీ సిల్వర్ ఆకులు, 13 కిలోలకు పైగా అల్యూమినియం ప్లేక్స్ జప్తు చేశారు.

దీంతోపాటు ఒక కిలో నకిలీ షుగర్ బాల్స్, భారీగా తంబాకు, టాల్కమ్ పౌడర్, పాన్‌చట్నీలు పట్టుబడింది. తయారీకి ఉపయో గించే మిక్సర్లు, ప్యాకింగ్ మెషిన్లను పోలీసులు జప్తు చేశారు. దీంతోపాటు జంతు చర్మాలతో తయారైన ఐదు బుక్స్ షీట్లు గుర్తించి స్వాధీనం చేసుకు న్నారు.

నకిలీ వరాక్ వినియోగంతో కిడ్నీ లపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని, నరాల సంబంధిత సమస్యలు, ఎముకల వ్యాధులు, జీర్ణకోశ సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, టాస్క్‌ఫోర్స్ డిసిపి వైభవ్ గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.



నకిలీ పరాక్‌లను తయారుచేస్తున్న నిందితుల పట్టివేత వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న కొత్వాల్ మహేష్‌భగవత్. చిత్రంలో శాంతిభద్రతల అదనపు పోలీసు కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్, టాస్క్‌ఫోర్స్ డిసిపి వైభవ్‌గైక్వాడ్ తదితరులు

AU SMALL FINANCE BANK

నమోదిత కార్యాలయం: 19-A ధులేశ్వర్ గార్డెన్, జైపూర్, రాజస్థాన్, ఇండియా, 302001. www.au.bank.in

బంగారంపై రుణం-"ఏది ఎక్కడ ఎలా ఉన్నవీ అక్కడ అలా" ప్రాతిపదికపై వేలం ప్రకటన

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") నుండి బంగారంపై తీసుకున్న రుణ సౌకర్యాలకు సంబంధించి, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు తమ బకాయి మొత్తాలను చెల్లించాలని నోటీసులు జారీ చేయబడ్డాయి. రుణగ్రహీత/లు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, మేము తాకట్టు పెట్టిన బంగారు వస్తువులు/వస్తువుల వేలంను 21 డిసెంబర్ 2026న ఉదయం 11:00 నుండి మధ్యాహ్నం 3:00 గంటల (సమయం) మధ్య, క్రింద పేర్కొన్న శాఖలలో, అందులో నిర్దేశించిన పద్ధతి ప్రకారం నిర్వహించవలసి వస్తోంది. మరణించిన రుణగ్రహీతల విషయంలో, అన్ని నిబంధనలు వారి చట్టబరమైన వారసులకు వర్తిస్తాయి. పైన పేర్కొన్న వేలం విఫలమైన పక్షంలో, ముందస్తు సమాచారం లేకుండా మరో వేలం నిర్వహించే హక్కు బ్యాంకుకు ఉంటుందని దయచేసి గమనించండి.

భౌతిక వేలం వివరాలు

రుణ ఖాతా నం.	కస్టమర్ పేరు	బ్రాంచ్	రుణ మొత్తం (రూపాయలలో	రుణ ఖాతా నం.	కస్టమర్ పేరు	బ్రాంచ్	రుణ మొత్తం (రూపాయలలో	రుణ ఖాతా నం.	కస్టమర్ పేరు	బ్రాంచ్	రుణ మొత్తం (రూపాయలలో
L26660000663216	కుడుముల రవి	అచ్చంపేట	250000	L26660000680913	జన్నె దిలీప్	హుజూరాబాద్	250000	L26660000682869	పొలగాని సందీప్	మిర్యాలగూడ	168600
L26660000680023	గుజ్జుల శ్రీజ	ఆర్మూర్	219600			కరీంనగర్		L26660000686692	తస్నీరు వెంకటరమణ	మిర్యాలగూడ	167800
L26660000670722	దేవి సన్నిత్	ఆర్మూర్	146600	L26660000556297	దేశబోయిన రంజిత్	హుజూరాబాద్	250000	L26660000632945	నవనీత వడ్డేపల్లి	ముత్కూర్	150000
L26660000612993	అంగోత్ సుధాకర్	బాన్సువాడ	188500			కరీంనగర్		L26660000754395	ముక్కుల లింగమల్లు	ముత్కూర్	160300
L26660000676871	వడ్ల జ్ఞానేశ్వర్	బాన్సువాడ	245600	L26660000550308	మడిపెల్లి శ్రీధర్	హుజూరాబాద్	241000	L26660000746730	బెజ్జంకి భాస్కర చారి	ముత్కూర్	169000
L26660000596031	మైథారి గణేష్	బాన్సువాడ	159300			కరీంనగర్		L26660000727196	దీతీ సందీప్	ముత్కూర్	80800
L26660000665322	సయ్యద్ రహీం	బాన్సువాడ	249900	L26660000622274	కొండపర్తి హరీష్	హుజూరాబాద్	220000	L26660000541676	దీతీ సందీప్	ముత్కూర్	165200
L26660000650170	మమత భూక్య	భూపాలపల్లి	250000			కరీంనగర్		L26660000729733	పానుగంటి శ్రీకాంత్	ముత్కూర్	157900
L26660000549861	చెచెల నర్సయ్య	భూపాలపల్లి	245000	L26660000642796	సరిగొమ్ముల సిద్ధార్థ	హుజూరాబాద్	153600	L26660000625818	మద్దోజు మహేంద్ర చారి	ముత్కూర్	118700
L26660000599736	ముష్మే రవీందర్	భూపాలపల్లి	227400			కరీంనగర్		L26660000604078	బొంత మధు	ముత్కూర్	83700
L26660000684296	ఏకు జ్యోత్స్న	భూపాలపల్లి	250000	L26660000672828	గజే మౌనిక	హుజూరాబాద్	154100	L26660000603380	బొంత మధు	ముత్కూర్	186200
L26660000618712	బల్లాల్ సంజీవ్	బోధన్	186700			కరీంనగర్		L26660000647666	సాధు కావ్య	ములుగు	174000
L26660000746190	పెరిక వినీల్ పాల్	బోధన్	249900	L26660000674165	కొండం రామ	హుజూరాబాద్	140600	L26660000704470	ఎల్లందుల విష్ణు వర్ధన్	ములుగు	211000
L26660000676971	పాశం బాస్కర్	బోధన్	231900			కరీంనగర్		L26660000721517	పి చంద్రశేఖర్	నాగర్ కర్నూల్	250000
L26660000650650	ఫసియుద్దీన్	బోధన్	204000	L26660000726048	మైసా శ్రీధర్	హుజూరాబాద్	197000	L26660000743916	తెల్కపల్లి మల్లేష్	నాగర్ కర్నూల్	248600
L26660000670322	బొత్తడి రవి	బోధన్	240900			కరీంనగర్		L26660000579894	చాపల పరమేష్	నాగర్ కర్నూల్	213700
L26660000587868	మంగలి చరణ్	బోధన్	208300	L26660000727436	జొన్నల రాజేష్	హుజూరాబాద్	250000	L26660000676291	బొల్లం బాలరాజు	నాగర్ కర్నూల్	164500
L26660000671540	పుట్టి శివకుమార్	బోధన్	127200			కరీంనగర్		L26660000577827	మొగ్గం రోహన్ రాజ్	నక్కలగుట్ట వరంగల్	232900
L26660000624170	గంగా ప్రదీప్	బోధన్	168900	L26660000673626	ప్రదీప్ అనగందుల	జగిత్యాల్	239000				
L26660000625348	రజితా రాంప్రకాష్ ఉద్రా	బోధన్	234900	L26660000723834	ఎట్టనేని ఆంజనేయులు	జగిత్యాల్	134800	L26660000697701	చేవూరి సునీల్	నక్కలగుట్ట వరంగల్	162000
L26660000746970	పిట్ల మహేష్	బోధన్	167000	L26660000673726	చీటీ సంతోష్ రావు	రంజగిత్యాల్	122400				
L26660000553593	అల్లె శంకర్	బోధన్	243900	L26660000681911	ఎలగుర్తి ఎల్లమ్మ	జగిత్యాల్	124400	L26660000733605	దూలం ఉదయ్ కుమార్ గౌడ్	నక్కలగుట్ట వరంగల్	215000
L26660000691172	బోతాల్కర్ గంగా శంకర్	బోధన్	235000	L26660000703932	నలువల నీరజ	జగిత్యాల్	160000				
L26660000725050	సుప్పల సాయితేజ	బోధన్	216700	L26660000555679	బండమీది గంగాధర్	జగిత్యాల్	93000	L26660000754585	బుడిగే ఝాన్సీ	నల్గొండ	244000
L26660000730710	బుర్రి లక్ష్మయ్య	చిట్యాల	140700	L26660000647216	బండమీది గంగాధర్	జగిత్యాల్	220400	L26660000606105	కిసాన్ బిక్కా నాయక్	నారాయణపేట	124600
L26660000715809	బాసోజు నవీన్ కుమార్	చిట్యాల	227000	L26660000565220	బండమీది గంగాధర్	జగిత్యాల్	170400	L26660000645460	నారాయణపేట దోర్నాల గణేష్	నారాయణపేట	250000
L26660000667658	పాన్నెబోయిన స్వప్న	చిట్యాల	250000	L26660000681361	బక్కోళ్ల ప్రీతి	జగిత్యాల్	159000	L26660000685024	పిచ్చుకుంట్ల నారాయణ	నారాయణపేట	225000
L26660000654093	పల్సం ఉమ	చౌటుప్పల్	222000	L26660000612083	పొద్దుటూరి రవి కుమార్	జగిత్యాల్	250000	L26660000701846	ఎస్ నర్సప్ప	నారాయణపేట	241000
L26660000647246	అలిశెరి తరుణ్	చౌటుప్పల్	212400	L26660000548633	దాసరి సంపత్	జగిత్యాల్	233900	L26660000631066	నాగమోల మాణిక్ ప్రభు	నారాయణఖేడ్	157600
L26660000732166	సారా చంద్ర శేఖర్	చౌటుప్పల్	180000	L26660000635969	దొనకొండ నరేష్ కుమార్	జగిత్యాల	150400	L26660000724012	జక్కునాలె దత్తు	నారాయణఖేడ్	119000
L26660000698789	సిరిపంగి శంకర్	చౌటుప్పల్	165500	L26660000661259	వరుణ్ వేములు	జగిత్యాల్	218800	L26660000709641	జాదవ్ రమేష్	నారాయణఖేడ్	194000
L26660000720329	చక్రం లింగస్వామి	చౌటుప్పల్	177900	L26660000685124	బత్తుల దేవేందర్	జగిత్యాల్	242000	L26660000615867	సొన్నయిల సైమన్	నారాయణఖేడ్	193000
L26660000681421	మద్దెల రాజ్ కుమార్	ధర్మారం	248500	L26660000670942	పులూరి సురేష్	జమ్మికుంట	245600	L26660000698769	అంగోత్ విట్టల్ నాయక్	నారాయణఖేడ్	217900
L26660000711156	వల్లెపు అశోక్	దుబ్బాక	219000	L26660000648245	యాగమతి మహేశ్వరి	జనగాం	245000	L26660000670842	ఈదునూరి మౌనిక	నర్సంపేట	220500
L26660000678957	టి రాములు	గజ్వేల్	198200	L26660000614829	ఎనుగుల రఘు	జనగాం	206000	L26660000573025	పొన్నాల రామకృష్ణ	నర్సంపేట	166000
L26660000720419	నట్టి స్వామి	గజ్వేల్	201200	L26660000695635	జాలిగం మహేష్ బాబు	జనగాం	124000	L26660000707775	అజ్మీరా అనూష	నర్సంపేట	210000
L26660000665722	జామచెట్టు శంకర్	గజ్వేల్	249900	L26660000708953	గొంగులూరి కిరణ్ కుమార్	జోగిపేట	186500	L26660000755733	గుండారం కవిత	నిజామాబాద్	245000
L26660000703872	అంబాలా ఐలయ్య	ఘన్‌పూర్	95000	L26660000657187	యర్రగొల్ల దుర్గా ప్రసాద్	జోగిపేట	185000	L26660000640439	బర్ల నాగబాబు	పాల్వంచ	249999
L26660000703452	అంబాలా ఐలయ్య	ఘన్‌పూర్	143500	L26660000631506	స్వామి కమిలి	కామారెడ్డి	249500	L26660000642586	సిద్ది రాంభాయ్	పాల్వంచ	240400
L26660000588126	తొట్టి చంద్రయ్య	ఘన్‌పూర్	247000	L26660000541806	బొమ్మల సాహిత్రి	కామారెడ్డి	231700	L26660000579094	సమ్మా వీరాస్వామి	పాల్వంచ	222800
L26660000555279	వడ్లకొండ సతీష్	ఘన్‌పూర్	238000	L26660000723124	కమ్మరి అనిత	కామారెడ్డి	220000	L26660000603810	జంపాల హరికృష్ణ	పాల్వంచ	224000
L26660000702964	బొమ్మగళ్ల రాజు	ఘన్‌పూర్	216600	L26660000674965	గడ్డవీధి రాకేష్	కామారెడ్డి	240200	L26660000757579	నాగుల అమరేందర్	పాల్వంచ	212000
L26660000631786	పిట్టల అరుణ్ కుమార్	ఘన్‌పూర్	171500	L26660000730790	రేకులపల్లి రాజశేఖర్	కామారెడ్డి	212700	L26660000697671	బొడిగి రాజు	పరకాల్	112900
L26660000711806	సంకేండ్ల రవి	ఘన్‌పూర్	180000	L26660000753706	దుబాసి అనిల్	కరీంనగర్	235500	L26660000698209	బొడిగి రాజు	పరకాల్	221600
L26660000668466	ఎర్ర శ్రీనివాస్	ఘన్‌పూర్	119000	L26660000634461	హన్మండ్ల ఆంజనేయులు	కరీంనగర్	183000	L26660000644772	జీల కుమార స్వామి	పరకాల్	170600
L26660000686872	మాచర్ల స్వప్న	ఘన్‌పూర్	229000	L26660000700847	బందం ప్రియాంక	కాటారం	243000	L26660000741179	ఆకుల అభినయ్	పరకాల్	165200
L26660000608701	చీమల వెంకన్న	ఘన్‌పూర్	216000	L26660000628583	గుడిపాటి అశ్వంత్	ఖమ్మం	125600	L26660000675743	చుక్కా సునీల్	పరకాల్	208300
L26660000620197	లకావత్ రూపసింగ్	ఘన్‌పూర్	200600	L26660000546396	మాట్ల రేణుక	ఖమ్మం	249500	L26660000662207	వాడికారి విశ్వాస్	పరకాల్	212700
L26660000700967	బాల్య నవ్య	ఘన్‌పూర్	130000	L26660000609299	షేక్ సిరాజ్ హుస్సేన్	ఖమ్మం	209300	L26660000736809	అసూరి ప్రశాంత్	పెద్దపల్లి	250000
L26660000705478	పసుల శ్రీను	ఘన్‌పూర్	207000	L26660000614549	బొద్దు యూకూబ్	ఖమ్మం	215700	L26660000688128	వడ్ల మాధవా చారి	పెద్దపల్లి	243600
L26660000628383	జన్ను అనిల్ కుమార్	హన్మకొండ వరంగల్	146700	L26660000626466	బత్తుల కల్యాణి	ఖమ్మం	231800	L26660000657107	గుగ్లోత్ నర్సింహా	సంగారెడ్డి	202800
				L26660000737877	వడ్డె ఆంజనేయులు	కొడంగల్	207400	L26660000736509	బేగరి రేష్మ	సంగారెడ్డి	250000
L26660000645890	భూషబోయిన వినయ్	హన్మకొండ వరంగల్	146000	L26660000586180	బూర్గు సంధ్య	కోరుట్ల	198600	L26660000756781	అమిధేపురం హరి కిరణ్ కుమార్	సత్తుపల్లి	200600
L26660000540847	ఉప్పరి శేఖర్	హన్మకొండ వరంగల్	232800	L26660000650290	పెద్దబోయిన నారాయణ	కోరుట్ల	232000				
				L26660000646418	నాయిని గంగరాజం	కోరుట్ల	250000	L26660000668446	చిల్లగుండ్ల పవన్	సత్తుపల్లి	228300
L26660000636177	బూరుగుల సునీల్	హన్మకొండ వరంగల్	142600	L26660000625918	తమ్మెళ్ల లక్ష్మి	కోరుట్ల	229500	L26660000667428	కుమ్మరి శ్రీకాంత్	షాద్‌నగం	239000
				L26660000697891	అనుగంటి ప్రవీణ్	కోరుట్ల	250000	L26660000599596	గోపి పరమేష్	షాద్‌నగర్	212600
L26660000604808	మోడెలా రాణి	హన్మకొండ వరంగల్	169700	L26660000746300	ఎల్లుటపు నవీన్	కోరుట్ల	250000	L26660000730160	జాలిగామ పూర్ణ చందు	షాద్‌నగర్	121400
				L26660000582627	తోకల వంశీ	కోరుట్ల	226500	L26660000610176	కర్రకాంతి నరేష్	సిద్దిపేట	150200
L26660000618232	భాషిక అశోక్	హన్మకొండ వరంగల్	168500	L26660000703322	భూపెల్లి రజిత	కోరుట్ల	140000	L26660000642096	నిషాని ప్రవీణ్ కుమార్	సిద్దిపేట	247700
				L26660000607613	గొర్రె రాజేష్	కోరుట్ల	250000	L26660000745272	పసుపుల శంకర్	సిద్దిపేట	204400
L26660000758777	గడిపాక అభినాష్	హన్మకొండ వరంగల్	171400	L26660000619000	మహ్మద్ సోహరాబ్ సోఫియాన్ అజీజ్	కోరుట్ల	130700	L26660000704990	కొడిదల నర్సయ్య	సూర్యాపేట	196300
								L26660000706156	మీసాల దేవయ్య	సూర్యాపేట	142000
L26660000700027	గంటా వివేక్	హన్మకొండ వరంగల్	225000	L26660000623112	పరిపెల్లి లక్ష్మణ్	కోరుట్ల	250000	L26660000635349	గంటెపంగు ప్రవీణ్ కుమార్	సూర్యాపేట	225800
				L26660000630358	మహమ్మద్ హన్వర్	కోరుట్ల	241000	L26660000586560	బాతం నాగేంద్ర	తొర్రూర్	198000
L26660000699647	గంటా వివేక్	హన్మకొండ వరంగల్	195800	L26660000633503	మార్కం అనిల్	కోరుట్ల	220600	L26660000679266	నాంపెల్లి రాజు	తొర్రూర్	219400
				L26660000639342	రాశమల్ల సుస్మిత	కోరుట్ల	171500	L26660000728135	బోయిని శ్రీనివాస్	తొర్రూర్	213800
L26660000702704	కొలగాని

వార్త

పొగడ్త స్నేహితులను తీసుకొస్తుంది. నిజం చెప్పడం అంటే శత్రువులను తెచ్చుకున్నట్లే.

న- జార్జి హెర్బర్ట్

బ్లోఔట్.. బ్లో కోల్డ్!

కోస్తా తీరానికి తుపానుల ఆటుపోట్లు, కోనసీమకు బ్లో అవుట్‌లు కొత్తేమీకాదు. అదోసారి ఇదోసారి విడివిడిగా వస్తే ఈ దుస్సంఘటనలను ఎలాగోలా ఎదుర్కోవచ్చునని ప్రభుత్వాలు కాస్త స్థిమితపడతాయి. కానీ ఆ రెండూ ఒకేసారి కలిసివస్తే మానవ మాత్రుడెవరూ తట్టుకోలేడు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురుమండలం గెద్దాడ నగరం సమీపంలోని తాడిమెరక గ్రామంలో ఒఎన్‌జిసి పాత బావి నుంచి గ్యాస్ లీకేజీతో జనం ఆందోళనతో విలవిల్లాడిపోతున్నారు. నిజానికి ఇదే సమయంలో నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం బలహీనపడి మంగళవారం తుఫాన్‌గా మారింది. ప్రస్తుతం చెన్నైకు 720 కి.మీ, విశాఖపట్టణానికి 820 కి.మీ, గోపాల్‌పూర్‌కు 940 కి.మీ దూరంలో వాయుగుండం కేంద్రీకృతమయి ఉండగా ప్రభుత్వం కోనసీమ ప్రాంత రైతాంగాన్ని అప్రమత్తం చేసింది. తలవని తలంపుగా బ్లో అవుట్, మీద కొచ్చింది. గత నెల రోజుల్లో ఒకదాని వెంట ఒకటిగా 'అర్నాబ్' 'మురసు' తాజాగా 'అక్వాన్' తుఫాన్ కోనసీమ వద్దనే కేంద్రీకృతమయ్యింది. తుఫాన్‌కు సంబంధించి ప్రభుత్వం పలు జాగ్రత్తలు తీసుకుంది. కానీ తుఫాన్ తీవ్రతను తట్టుకోవడం ఈసారి కష్టమేనన్న భావనతో ఎపి ప్రభుత్వం జనాన్ని అప్రమత్తం చేసింది. నిన్నటి 'మురసు' మొన్నటి అర్నాబ్‌లు ఆంధ్రప్రదేశ్‌కు చేసిన నష్టం అంతాకాదు. కోస్తా తీరం 926 కి.మీ పొడవునా విస్తరించి ఉండగా మూడు తుఫాన్‌లు మూడు చోట్ల కేంద్రీకృతమై ఆయాప్రాంతాలను తుడిచిపెట్టేసింది. ప్రస్తుతం గ్యాస్ లీక్ ఏ స్థాయిలో ఎన్ని గ్రామాలకు నష్టం చేర్చిందో తెలియాల్సి ఉంది. ఈ లీకేజీని పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ఒఎన్‌జిసి చేపట్టింది. గ్యాస్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు, లైట్లు, అగ్ని సంబంధిత లైట్లు వెలిగించరాదని ఆంక్షలు విధించారు. నిప్పుతో చెలగాటం మంచిది కావనే సూచనలు చేయడంతో అధికారులు నిమగ్నమయ్యారు. గ్యాస్ లీకేజీ ప్రాంతాలకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ హుకుం జారీ చేశారు. లీకేజి ప్రదేశం నుంచి 500 మీటర్ల వరకు నివాసితులను ఖాళీ చేయించారు. 'వాటర్ అంబ్రెల్లా'తో ఆ ప్రదేశాన్ని తడిపి ఉంచుతున్నారు. కానీ ఇదే ప్రయత్నంలో గ్యాస్ లీకేజీ అదుపులోకి వచ్చే పరిస్థితులు చిక్కడం లేదు. దాదాపు 200 పైగా కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తరచు మామిడికుదురు ప్రాంతంలో గ్యాస్ లీకేజీలు ఏర్పడడం కోనసీమ ప్రజల భద్రతపై భయాందోళనలు ఏర్పడుతున్నాయి. దీన్నొక సాంకేతిక లోపమనో చమురు సహజవాయు సంస్థ వైఫల్యామో అనడం కన్నా చాలా విషయాలను క్రోడీకరించుకుని చర్చించుకోవాలి. ఆ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ కూడా అత్యంత ప్రధానమే. ఈ యేడాది జనవరిలో మలికిపురం ఇరుసుమండ మోరి-5వ బావి వద్ద బ్లో అవుట్ మంటలు జరిగాయి. దాదాపు 5 రోజుల పాటు మంటలు అదుపులోకి రాలేదు. ప్రజలు భయభ్రాంతులైనారు. అయితే ఎలాంటి ప్రాణనష్టం కలుగకపోవడం చెప్పుకోదగిన విషయం.ఈ నవంబరుతొలి నాళ్లలో పాశర్లపూడి లంకలో మూసివేసిన బావి నుంచి తుప్పుపట్టిన బోల్టు కారణంగా 'గ్యాస్ లీక్' అయ్యింది. తాజా గ్యాస్ లీక్ తాడిమెరక వద్ద రీ-డ్రిల్లింగ్ జరుగుతుండగా తెల్లవారుజామున ఒక్కసారిగా భారీ శబ్దంతో గ్యాస్ ఎగజిమ్మడం వల్లనే అనుకోని అవాంతరం ఏర్పడింది. ఈ విధంగా ఒఎన్‌జిసి అజాగ్రత్త వలన ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నారు. తరచు గెయిల్, ఒఎన్‌జిసి బావుల నుంచి గ్యాస్ లీకేజ్ ఆ ప్రాంతం వారికి ఇబ్బందికరమే. కానీ కామధేనువులా ప్రపంచానికే చమురు నిల్వలు అందిస్తున్న ఒఎన్‌జిసి కార్యకలాపాలను నిందించలేము. కేవలం వారి ఇంజినీరింగ్ వైఫల్యాలను మాత్రమే ప్రశ్నించాల్సి వస్తోంది. ప్రస్తుతం కోనసీమ ప్రజల్ని గందరగోళపరుస్తోన్న బావి జాతీయరహదారి-216 బైపాస్‌పక్కనే ఉంది. ఆ చుట్టూ ఉన్న జనావాసాల వారికే ప్రాణాంతకం. దాంతో అక్కడ రహదారిపై రాకపోకలను నిలిపివేశారంటే ప్రమాదతీవ్రతను అంచనా వేసుకోవచ్చు.గాలివేగం,రానున్న తుఫాను తీవ్రతలరీత్యా ఒక్క నిప్పురవ్వ ఎగిసిమీదపడినా కోనసీమ బుగ్గి భస్మీపటలమౌతుంది. ఇదేమీ శాపనార్థం కాదు. రాబోయే ప్రమాదాన్ని అంచనా వేయడమే. పూర్తి అప్రమత్తం కోసమే. దేశ ఇంధన అవసరాలు తీర్చే ప్రాంతాల్లో ప్రజల ప్రాణాలుకాపాడడం,వారి జీవనోపాధికి ఎలాంటి ఆటంకం కలుగకుండా ముందస్తు ప్రణాళికలతో కార్యకలాపాలు చేపట్టాల్సిన బాధ్యత ఒఎన్‌జిసి మీద ఉంది. పదే పదే గ్యాస్ లీకేజి సంఘటనలు వెలుగు చూస్తున్నాయంటే దానివెనుక వైఫల్యాన్ని కనిపెట్టడం తేలికే. భద్రతా ప్రమాణాలను గాలికొదిలేసే ధోరణి సమ్మతంకాదు. కోనసీమలో పచ్చని పెర్లు, కొబ్బరితోటలతో అలరారే సారవంతమైన భూములున్నాయి.ఇక్కడ నేలమీద బంగారు పంటపండితే, భూ అంతర్భాగంలో చమురునిధి నిక్షేపాలున్నాయి. అక్కడ లభ్యమయ్యే ఆర్థిక ప్రయోజనాలతో ఆంధ్రప్రదేశ్‌కు సుభిక్షంగా ఉంచుకోవచ్చు. ఇలాంటి ప్రాంతంలో చాలాకాలం నాడు మూసివేసిన వేలాది బావులున్నాయి. ఏ బావి తవ్వినా చమురు నిధుల ఆచూకీఉండనే ఉంటుంది. పైగా చాలా కాలం తర్వాత ఇప్పుడు తవ్వినప్పుడు ఎన్నో భద్రతా ప్రమాణాలు పాటించాలి. ఉరుకురికి వచ్చే గంగమ్మను, ఉబికిపైకి ఎగదన్నే సహజవాయువును అరచేతిని అడ్డుపెట్టి ఆపలేం. అందుకే సాంకేతిక భద్రతను పాటించాలి. ఈ బావులలో రీడ్రిల్లింగ్, వర్క్‌ఓవర్ పనులు చేపట్టే ముందు 'బ్లో అవుట్ ప్రీవెంటర్' పరికరాల సామర్థ్యం ఏ మేరకో పరీక్షించుకోవాలి. అగ్నిమాపక సిబ్బందిని సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి. ప్రతి గ్యాస్ బావి వద్ద అత్యాధునిక గ్యాస్ లీకేజ్ 'టెన్షన్ సెన్సార్'లను ఏర్పాటు చేసుకోవాలి. జనాన్ని అప్రమత్తం చేసే ఆటోమేటిక్ సైరన్ వ్యవస్థను సిద్ధం చేసుకోవాలి. ఇవన్నీ ఉన్నప్పుడే 'గ్యాస్ లీకేజి' వల్ల కలిగే ప్రమాదాలు దరిచేరకుండా కాపాడుకోగలం.

బదలీలతో మార్పు సాధ్యమా?

మొన్న జరిగిన బదలీలు పరిపాలనా నిర్ణయాలు మాత్రమే అనుకోవచ్చు. బదలీల వెనుక శిక్షాత్మక ఉద్దేశాలున్నాయని ఆధారాలు లేకుండా చెప్పడం సరికాదు. అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రజలకు అందే సేవల్లో మెరుగుదల కనిపించేలా చర్యలు తీసుకోవాలి. పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, దర్యాప్తు నాణ్యత, మహిళలు, పిల్లల భద్రత, బెటాలియన్లలో పర్యవేక్షణ, సిబ్బంది ప్రవర్తనపై నిరంతర సమీక్ష అవసరం. పోలీసు వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపడం అంటే మొత్తంశాఖను కించపరచడం కాదు. ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసే సిబ్బంది గౌరవం నిలవాలన్నా, వ్యవస్థపై నమ్మకం పెరగాలన్నా జవాబుదారీతనం అవసరం. బదిలీలు పరిపాలనా మార్పునకు ఆరంభం కావచ్చు. కానీ నిజమైన మార్పు కనిపించేది ప్రజలకు అందే సేవల్లోనే. అధికారం ప్రదర్శించడం కాదు. న్యాయం చేయడమే పోలీసు వ్యవస్థకు గౌరవం తెస్తుంది. ప్రజలకు భయంకాదు, భరోసా కల్పించిన ప్పుడే శాఖపై విశ్వాసం మరింత బలపడుతుంది.

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన వ్యవస్థే భయానికి కారణమైతే సామాన్యుడు న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలి? ఫిర్యాదు స్వీకరించి న్యాయం చేయాల్సిన అధికారులపైనే లంచం డిమాండ్ చేస్తున్నారన్న ఆరో పణలు వస్తే బాధితుడి పరిస్థితి ఏమి టి? నేరాలను అరికట్టాల్సిన పోలీసు శాఖలో అవినీతి, అధికార దుర్వినియోగం, అంతర్గత విభేదాల ఆరోప ణలు వెలుగుచూడటం ఆందోళన కలిగించే అంశం. హైదరాబాద్ కేబీఆర్ పార్కు సమీపంలో పర్యావరణ కార్యకర్తల అరెస్టులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ స్పందన, యాపల్‌గూడ ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో వివాదం, రిమ్స్‌లో చికిత్స అనంతరం రాహుల్ కాంబ్లే మృతి, ఆదిలాబాద్ బజార్‌హత్నూర్‌లో ఎస్ఐ ఏసీబీకి పట్టుబడిన ఘటన.. ఒక్కో పరిణామం ఒక్కో ప్రశ్నను ముందుకు తెస్తోంది. మరోవైపు, నవంబర్ 12న రాష్ట్ర ప్రభుత్వం 21 మంది ఐపీఎస్ అధికారులకు కొత్త బాధ్యతలు అప్పగించింది. అయితే బదలీలను, ఏసీబీ దాడులను, వివిధ ఫిర్యాదులను ఒకే కోణంలో చూడలేం. ప్రతి ఘటనకు ప్రత్యేక నేపథ్యం ఉంటుంది. ఆరోపణలు విచారణలో నిర్ధారణ కావాలి. అయినప్పటికీ ప్రజల ముందున్న ప్రశ్న ఒక్కటే. చట్టాన్ని అమలు చేసే అధికారులే చట్టపరమైన హద్దులు దాటితే సామాన్యుడికి భరోసా కల్పించేది ఎవరు? హైదరాబాద్ కేబీఆర్ పార్కు పరిసరాల్లో చెట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ మే 13న నిరసన తెలిపిన ఐదుగురు పర్యావరణ కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ మే 20న స్వయంగా విచారణకు స్వీకరించింది. తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ జిల్లా మేజిస్ట్రేట్‌కు నోటీసులు జారీ చేసి నివేదిక కోరింది. వార్తల్లో వచ్చిన ఆరోపణలు నిజమైతే మానవ హక్కుల ఉల్లంఘన అంశాలు తలెత్తవచ్చని కమిషన్ పేర్కొంది. ఇది తుది నిర్ధారణ కాదు. అధికారుల వివరణ కోరిన ప్రాథమిక చర్య మాత్రమే. మరోవైపు తెలంగాణ హైకోర్టు జూన్ 10న ఒక నిర్దిష్ట రౌడీషీట్ నిర్వహణలో సరైన సమీక్ష జరగలేదని గుర్తించి దాన్ని మూసివేయాలని ఆదేశించింది. అన్ని రౌడీషీట్లనూ తప్పు బట్టినట్లు ఈ ఉత్తర్వులను అర్థం చేసుకోరాదు. చట్టం నిర్దేశించిన విధానాలు, ఆధారాలు, సమీక్ష ప్రక్రియ పాటించాల్సిందేనన్నది ఇందులోని ప్రధాన అంశం. ప్రజా నిరసనలను నియంత్రించడం పోలీసుల విధి అయినా, ఆ చర్యలు చట్టపరిధిలోనే ఉండాలి. ఆదిలాబాద్ జిల్లాయాపల్‌గూడ రెండో తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో

ఎల్లల సంతోష్ కుమార్

చోటుచేసుకున్న పరిణామాలు శాఖలో అంతర్గత పర్యవేక్షణ అవసరాన్ని గుర్తుచేస్తున్నాయి. సెప్టెంబర్ 25న రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఫిర్యాదు మేరకు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ హత్యాయత్నం కేసు నమోదైంది. జీపుతో ఢీకొట్టిన ఘటనలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ గాయపడినట్లు వార్తా కథనాలు వెల్లడించాయి. బెటాలియన్‌లో బదిలీలు, విధుల కేటాయింపు, నిర్మాణ పనులు, ఇంధన వినియోగం, మందుల కొనుగోళ్లు, సంక్షేమ కార్యక్రమాల్లో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు కూడా వెలువడ్డాయి. అక్రమాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకే కక్ష పెంచుకున్నారన్న వాదనలూ



ఉన్నాయి. అక్టోబర్ 30న ఇద్దరు ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే సస్పెన్షన్ నేర నిర్ధారణ కాదు. ఆరోపణలన్నింటిపైనా స్వతంత్రంగా, పారదర్శకంగా విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలి. బెటాలియన్‌లో పనిచేసే సిబ్బందికి ఫిర్యాదు చేసే స్వేచ్ఛ, భద్రత కల్పించడమూ ఉన్నతాధికారుల బాధ్యతే. అక్టోబర్ 29న రాహుల్ కాంబ్లే మృతి మరో తీవ్ర చర్చకు దారితీసింది.తేలుకుట్టడంతో చికిత్స కోసం రిమ్స్‌కు వెళ్లిన రాహుల్ అక్కడి వైద్య సేవలపై మొబైల్‌లో వీడియో తీసినట్లు వార్తా కథనాలు తెలిపాయి. ఈ క్రమంలో వైద్యసిబ్బందితో వాగ్వాదం జరిగిందని, పోలీసులు ఆయనను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అనంతరం తండ్రికి అప్పగించారని పోలీసుల వివరణగా వార్తలు వెల్లడించాయి. ఇంటికి వెళ్లిన తర్వాత రాహుల్ ఆత్మహత్య చేసుకున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. సూసైడ్ నోట్‌లో వైద్య సిబ్బంది, పోలీసుల ప్రవర్తనపై ఆరోపణలు చేసినట్లు సమాచారం. మరోవైపు పోలీసులపై చేసిన దాడి ఆరోపణలను అధికారులు ఖండిస్తూ సీసీటీవీ ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నట్లు పీటీఐ కథనం తెలిపింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బందిపై కేసు నమోదైనట్లు వార్తలువచ్చాయి. ఇలాంటి ఘటనలో ఆరోపణలే తుది వాస్తవాలుగా మారకూడదు. సీసీటీవీ దృశ్యాలు, వైద్య రికార్డులు, పోలీస్‌స్టేషన్ వివరాలు, సాక్షుల వాంగ్మూలాలను నిష్పక్షపాతంగా పరిశీలించాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరగడంతోపాటు విచారణ చట్ట బద్ధంగా సాగాలి. పోలీసు శాఖలో అవినీతి ఆరోపణల తీవ్రతను ఇటీవలి ఏసీబీ చర్యలు మరోసారి గుర్తుచేస్తున్నాయి. 2025 అక్టోబర్ 1 నుంచి 2026 జూన్ 9 వరకు తెలంగాణలో 192 అవినీతి కేసులు నమోదయ్యాయి. వాటిలో 95 ట్రాప్ కేసులు, 12 ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు, 23 క్రిమినల్ మిస్‌కండక్ట్ కేసులు ఉన్నాయి. ఆగస్టు 22న చందానగర్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన ఎస్ఐ,ఔ కానిస్టేబుల్ రూ.75 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. సెప్టెంబర్ 16న కీసర ఎస్ఐ రూ.5 లక్షల లంచం తీసుకుంటూ పట్టుబడగా,నవంబర్ 9న అదే పోలీస్ స్టేషన్‌కు చెందిన మరో ఎస్ఐ రూ.2 లక్షలు తీసుకుంటూ చిక్కారు. ఈ ఘటనలన్నింటిలోనూ ఏసీబీ ఆరోపణలు, దర్యాప్తు వివరాలే ప్రస్తుతానికి ఆధారం. నేరం నిరూపితమయ్యేవరకు చట్టపరమైన ప్రక్రియ కొనసాగాలి. అవినీతి నిరోధక చర్యలు అరెస్టులతోనే ఆగిపోకుండా కేసుల పరిష్కారంవరకుసాగాలి. నిజాయితీగా పనిచేసే సిబ్బందికి అండగా నిలుస్తూనే, తప్పు నిరూపితమైన వారిపై హోదాతో సంబంధం లేకుండా చర్యలు తీసుకోవాలి. మొన్న జరిగిన బదలీలు పరిపాలనా నిర్ణయాలు మాత్రమే అనుకోవచ్చు. బదలీల వెనుక శిక్షాత్మక ఉద్దేశాలున్నాయని ఆధారాలు లేకుండా చెప్పడం సరికాదు. అయితే కొత్త బాధ్యతలు చేపట్టిన అధికారులు ప్రజలకు అందే సేవల్లో మెరుగుదల కనిపించేలా చర్యలు తీసుకోవాలి. పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ,దర్యాప్తు నాణ్యత, మహిళలు, పిల్లల భద్రత, బెటాలియన్లలో పర్యవేక్షణ, సిబ్బంది ప్రవర్తనపై నిరంతర సమీక్ష అవసరం. పోలీసు వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపడం అంటే మొత్తంశాఖను కించపరచడం కాదు. ప్రజల కోసం నిబద్ధతతో పనిచేసే సిబ్బంది గౌరవం నిలవాలన్నా,వ్యవస్థపై నమ్మకం పెరగాలన్నా జవాబుదారీతనం అవసరం. బదిలీలు పరిపాలనా మార్పునకు ఆరంభం కావచ్చు. కానీ నిజమైన మార్పు కనిపించేది ప్రజలకు అందే సేవల్లోనే. అధికారం ప్రదర్శించడం కాదు. న్యాయం చేయడమే పోలీసు వ్యవస్థకు గౌరవం తెస్తుంది. ప్రజలకు భయంకాదు, భరోసా కల్పించిన ప్పుడే శాఖపై విశ్వాసం మరింత బలపడుతుంది.

పదహారేళ్లకే 'నేర వయసు' న్యాయమేనా?

మైనర్ నేరస్థుల వయోపరిమితిని 18 ఏళ్ల నుంచి 16 ఏళ్లకు తగ్గించాలన్న కేరళ హైకోర్టు ప్రతిపాదన దేశవ్యాప్తంగా తీవ్రమైన చర్చకు దారితీసింది. ఇది పిల్లల పట్ల కఠినత్వం చూపే అంశం మాత్రమే కాదు, మారుతున్న సమాజం, పెరుగుతున్న నేర స్వభావం, బాధితులకు న్యాయం అనే మూడు కోణాల్లో చట్టసభలు గంభీరంగా పరిశీలించాల్సిన విషయం. నేటి 16 ఏళ్ల యువకుడు గత తరాల 16 ఏళ్ల పిల్లవాడు కాదు. స్మార్ట్‌ఫోన్, ఇంటర్నెట్, సోషల్ మీడియా ప్రపంచంలో అతడుమంచి-చెడుల గురించి విస్తృత అవగాహన పొందుతున్నాడు. డ్రగ్స్, ఆయుధాలు, వాహనాలు, సైబర్ నేరాలు వంటి ప్రమాదకర ప్రపంచం కూడా అతడికి అందుబాటులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో తీవ్రమైన, ముందస్తు ప్రణాళికతో కూడిన నేరాలకు పాల్పడిన వారిని కేవలం వయసు ఆధారంగా పూర్తిగా బాధ్యత నుంచి మినహాయించడం సముచితమేనా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఇటీవలి సంవత్సరాల్లో నమోదైన మైనర్ నేరాల గణాంకాలు కూడా ఆందోళన కలిగిస్తున్నాయి.అందుబాటులో ఉన్న ఎన్‌సిఆర్‌బి గణాంకాల ప్రకారం మైనర్లపై నమోదయ్యే కేసుల్లో గణనీయమైన వాటా 16-18 సంవత్సరాల వయస్సు వారిదే.

కొల్లను వెంకటేశ్వర రెడ్డి

హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, వాహన ప్రమాదాలు వంటి తీవ్రమైన నేరాల్లో కూడా యువకుల ప్రమేయం వెలుగులోకి వస్తోంది. దేశాన్ని కుదిపేసిన 2012 నిర్భయ కేసు ఈ చర్చకు ప్రధాన ఉదాహరణ. అత్యంత దారుణమైన నేరంలో పాల్గొన్న ఒక నిందితుడు జువైనల్ కావడంతో అప్పటి చట్టం ప్రకారం పరిమిత కాలం బాల సదనంలోనే ఉన్నాడు. ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైన తర్వాతే 2015లో జువైనల్ జస్టిస్ చట్టంలో మార్పులు వచ్చాయి. ప్రస్తుతం 16-18 సంవత్సరాల వారు హీనమైన నేరాలకు పాల్పడితే కొన్ని పరిస్థితుల్లో పెద్దల



మాదిరిగా విచారణకు అవకాశం ఉంది. 2024 పూణే పోర్షే ప్రమాదం కూడా మరో పెచ్చరికగా నిలిచింది. మద్యం సేవించి విలాసవంతమైన కారును నడిపిన 17 ఏళ్ల యువకుడి చర్య ఇద్దరు యువ ఇంజినీర్ల ప్రాణాలను బలిగొంది. నేరం చేసినవారి వయసు మాత్రమే కాకుండా, నేర తీవ్రత, ఉద్దేశం, మానసిక పరిపక్వత కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటనలు గుర్తుచేస్తున్నాయి. అయితే 16 ఏళ్ల నిండిన ప్రతి బాలుడినీపెద్ద నేరస్థుడిగా చూడడం కూడా సరైంది కాదు. పేదరికం, మాదకద్రవ్యాలు, ముఠాల ప్రభావం, కుటుంబ పరిస్థితులు వంటి అంశాలను పరిశీలించాలి. అందుకే పరిష్కారానికి అదనంగా శిక్షలు పెంచడం కాదు, తీవ్రమైన నేరాలకు మాత్రమే ప్రత్యేక న్యాయపరీక్ష, మానసిక-సామాజిక అంచనా, వేగవంతమైన విచారణ ఉండాలి. కేరళ హైకోర్టుసూచనను ఈ కోణంలో పరిశీలించాలి. బాలల సంస్కరణ అవసరం, కానీ బాధితులకు న్యాయం కూడా అంతే అవసరం. కాలం మారినప్పుడు చట్టంకూడా సమాజ వాస్తవాలకు అనుగుణంగా మారాలి.16ఏళ్ల వయోపరిమితి అంశంపైకేంద్రం,రాష్ట్రాలు, న్యాయనిపుణులు సమగ్ర చర్చ జరిపి సమతుల్యమైన నిర్ణయం తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

> ప్రపంచపు నైతిక స్పృహను సమీకరించుకోగలిగితే గొప్ప సైన్యానికి మించిన శక్తి మనకి లభిస్తుంది.
>
> ఉడ్రోవిల్సన్



> మీ ఆలోచనలు సదాచార మార్గం నుంచి మిమ్మల్ని దూరం చేసే సంకేతాలను ఇస్తున్నాయంటే దురదృష్టం మీకై కాచుకు కూర్చుంది అని అర్థం.
>
> తిరుక్కురళ్



ప్రజావాక్కు



ధరలకు రెక్కలు

రోజురోజుకూ పెరుగుతున్న జీవన వ్యయం సామాన్యుడి కుటుంబ బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది.ఆదాయం అంతంత మాత్రంగానే ఉంటుండగా నిత్యావసర వస్తువులు, కూరగాయలు,పాలు, వంటనూనెలు,విద్య,వైద్యం, ఇంటి అద్దెల ఖర్చులుపెరగడం మధ్యతరగతి, దిగువ మధ్యతర గతి కుటుంబాలను తీవ్ర ఆర్థికఒత్తిడికి గురిచేస్తోంది. సంపాదనలో అధికభాగం కనీస అవసరాలకే సరిపోతుండటంతో పొదుపు అనేది అందని కలగామారుతోంది.ఒక ప్పుడునెలవారీ ఆదాయంలో కొంత మొత్తాన్ని భవిష్యత్తు అవసరాలకు దాచుకునే కుటుంబాలు ఇప్పుడు నెలాఖరు గడవడమే గొప్పగా భావిస్తున్నాయి. పిల్లల చదువులు, వైద్య ఖర్చులు, రవాణా చార్జీలు కుటుంబాలపై అదనపు భారం మోపుతున్నాయి.అత్యవసర పరిస్థితుల్లో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా స్థిర ఆదాయం లేని కార్మికులు, చిన్న ఉద్యోగులు, పింఛనుదారుల పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోంది.

- సి.పెాచ్. ప్రతాప్, శ్రీకాకుళం

యువత తెలుసుకోవాలి

నేటి యువత ఏది నిజం,ఏది అబద్దం అనేది నిజ నిర్ధారణ చేసుకుని మాట్లాడాలి. ఎక్కడెలా ఏమి మాట్లాడాలి. మాట్లాడితే భవిష్యత్‌లోజరిగే పరిణామాలు ఏంటి అనేది ఆలోచించాలి. కొందరు యువత అడ్డగోలుగా మాట్లాడతారు. అసలు దేనికి ఏం మాట్లాడాలో అసలు వాళ్ళు ఏం మాటాడుతున్నారో వాళ్లకు కూడా తెలియదు. కొందరికి బానిసలుగా మారి చిన్నపెద్దతేడా లేకుండా ఊకదంపుడు మాటలు మాట్లాడతారు. మన స్థాయి ఏంటి మనం మాట్లాడేవారి స్థాయిఏంటి అనేది తీసుకోవాలి. అడ్డం పొడవు మాట్లాడి ఆదేరువు ఉండదు.

- ఎం. శివకుమార్, రంగారెడ్డిజిల్లా

కొబ్బరిపై దృష్టి పెంచాలి

ఏలనినో ఏలనీనో మనకు మంచే చేసింది అనుకుందాం. ఎందుకని అంటే వివిధ రకాల వైవిధ్యమైన పంటలు వైపురైతులను మళ్లించడానికి అవకాశం దొరికింది. అంత మాత్రమేకాదు,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన జలసిరి లాంటి కార్యక్రమం పైన ప్రజలలో అవగాహనా పెరిగింది. కొబ్బరి అంటే కోన సీమ మాత్రమే అనే దృష్టి కోణం పోవాలి. తెలంగాణ వాతావరణం కూడా ఆమోదయోగ్యం అనే నమ్మకం రావాలి.

-భరత అవినాష్, జనగామ

మన బాధ్యత

మెట్రో రైలు మన ప్రయాణాన్ని సులభంగా, వేగంగా చేస్తోంది. అయితే కొందరు తలుపుల పక్కనే నిలబడి ఉండటం వల్ల రైలులోకి ఎక్కేవారికి, దిగేవారికి ఇబ్బంది కలుగుతోంది. రైలులో తలుపుల దగ్గర నిలబడవద్దని పదేపదే ప్రకటనలు వస్తున్నా,కొందరు వాటిని పట్టించుకోకుండా అక్కడే నిలబడుతున్నారు. దయచేసి తలుపుల పక్కన నిలబడకుండా కొంచెం లోపలికి వెళ్లినిలబడండి. ముఖ్యంగా రద్దీ సమయంలో తలుపుల దగ్గర ఖాళీగా ఉంచడం చాలా అవసరం. లేకపోతే దిగాల్సిన స్టేషన్ వచ్చినప్పుడు ఇతరులు సులభంగా బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. మనం కొంచెం వెనక్కి జరిగి నిలబడితే ఎక్కేవారికి, దిగేవారికి సౌకర్యంగా ఉంటుంది.ముందుగా దిగేవారికి దారి ఇచ్చి,తరువాత ఎక్కడం అందరికీ మంచి పద్ధతి. చిన్న సహకారం వల్ల ప్రయాణం మరింత సౌకర్యంగా మారుతుంది. ఇతర ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బాధ్యతగా వ్యవహరించాలి.

- ఎన్. కృష్ణ, హైదరాబాద్

పెరుగుతున్న నిరుద్యోగులు

రెండువేల నలభైఏడు సంవత్సరం నాటికి భారతదేశాన్ని వికసిత దేశంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యం ఎంత గొప్పదైనా, దాని విజయాన్ని కేవలం జీడీపీ గణాంకాలు లేదా మౌలిక వసతుల ఆధారంగా కొలవలేం. దేశ యువతకు నాణ్యమైన, స్థిరమైన, గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే ఆ లక్ష్యానికి నిజమైన అర్థం లభిస్తుంది. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా కలిగిన దేశం. జనాభాలో సుమారు 65శాతం మంది 35 ఏళ్లలోపు వారే. ఈ యువశక్తిని సరైన దిశలో వినియోగించగలిగితే అది అభివృద్ధికి బలమైన ఇంధనంగా మారుతుంది.అయితే యువతకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతే విద్యావంతులైన యువతలో నిరుద్యోగిత అధికంగా ఉండటం ఆందోళనకరం.

- ఎన్.నాగరాజు, నల్గొండజిల్లా

బకాయిల చెల్లింపులు

ఏదిఏమైనప్పటికీ, 8వ వేతనసంఘం సిఫార్సులను పరిశీలించడం, వివిధ రాష్ట్రసంఘాల నుండి సమాచారాన్ని సేకరించడం వంటి ప్రక్రియలు దాదాపు ఒక కొలిక్కి వచ్చాయి. మరో ఆరునెలల గడువు పొడిగింపునుకోరకుండా ఆర్థికవేత్తలు, సంఘం సభ్యులు, ప్రభుత్వం కలిసి వేతనాలు, భత్యాలకు సంబంధించిన 'ఫిట్‌మెంట్'అంశాన్ని ఖరారు చేయడానికి సమిష్టి కృషి చేస్తే అందరికీ ఆమోదయోగ్యంగా ఉంటుంది.

- పి.రామయ్య, హైదరాబాద్

సంఘాల గుర్తింపులో ప్రజాస్వామ్యం అవసరం!

ఎన్నికల ద్వారా ప్రాతినిధ్యం.. పారదర్శకతతో గుర్తింపు.. బాధ్యతతో నాయకత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ సంస్థకైనా ప్రాతినిధ్యం అనేది ప్రజల విశ్వాసం నుంచి రావాలి. ఆ ప్రాతినిధ్యానికి ఎన్నికలు పునాది కావాలి. ఎన్నికైన ప్రతినిధులు తమను ఎన్నుకున్నవారికి జవాబుదారీగా ఉండాలి. ఈ సూత్రం ప్రతి వ్యవస్థకూ వర్తించినప్పుడు, వేలాది మంది ప్రభుత్వ ఉపాధ్యాయుల తరఫున మాట్లాడే ఉపాధ్యాయ సంఘాలకు కూడా ఇదే విధానం ఎందుకు వర్తించకూడదు? ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ సంఘాల గుర్తింపు, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో ప్రాతినిధ్యం, సభ్యత్వ నిర

భారత్, ఆసియాన్ కలిస్తేనే సమ్మిళిత అభివృద్ధి

23వ ఇండియా ఆసియాన్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ



మనీలా, నవంబరు 17: భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియాఆసియాన్ సదస్సులో మోడీ ప్రసంగించారు. భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగోవంతు ఉంటాయని మోడీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో వికసిత భారత్ 2047, ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045 మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా తమ యాక్ట్ ఈస్ట్ విధానం భారత్ ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోడీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోడీ ధన్యవాదాలు తెలిపారు.

సోనియా ఆత్మకథ సభలో

రాహుల్ భావోద్వేగం!



న్యూఢిల్లీ,నవంబరు 17: రాహుల్ గాంధీ తన తల్లి సోనియా గాంధీ జీవిత చరిత్ర "బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్" ఆవిష్కరణ సభలో తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రులైన రాజీవ్ గాంధీ, సోనియా గాంధీకి సంబంధించిన మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు. వారి ప్రేమకథలోని సరదా సంఘటనల నుంచి, రాజీవ్ హత్య తర్వాత సోనియా జీవితంలో వచ్చిన పెనుమార్పుల వరకు సభలో పంచుకుని అందరినీ కదిలించారు. తన తల్లిదండ్రులు తొలిసారి కలుసుకున్న కేంబ్రిడ్జ్‌లోని వర్సిటీ రెస్టారెంట్‌కు సంబంధించిన ఓ సరదా సంఘటనను రాహుల్ గుర్తుచేసుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత నేను కేంబ్రిడ్జ్‌లో ఉన్నప్పుడు, నా గర్ల్‌ఫ్రెండ్‌ను ఆ రెస్టారెంట్‌కు తీసుకెళ్లాను. అక్కడకు ఎందుకు వెళ్తున్నామో ఆమెకు ముందు చెప్పలేదు. లోపలికి వెళ్లే, మా అమ్మానాన్న ఇక్కడే కలిశారని అక్కడి సిబ్బందితో చెప్పాను. దానికి అతను, ఓ వాళ్లా నాకు బాగా తెలుసు అని సమాధానమిచ్చాడు. అతను చికెన్ చస్సార్ బాగుంటుందని చెబితే ఆర్డర్ చేశాం. కానీ ఆ ఫుడ్ చాలా దారుణంగా ఉంది. మీరు ప్రేమలో పడాలనుకుంటే వర్సిటీ రెస్టారెంట్‌కు వెళ్లండి, కానీ ఆ చికెన్ మాత్రం తినొద్దు అని రాహుల్ నవ్వుతూ చెప్పడంతో సభలో నవ్వులు పూశాయి. తన తల్లిదండ్రుల మధ్య ఉన్న గాఢమైన అనురాగం గురించి వివరించారు. భోజన సమయంలో మా నాన్న ఒడిలో అమ్మ కూర్చునేది. వారిద్దరూ గొడవపడటం నేను ఒక్కసారే మాశాను. పంజాబ్ మాజీ సీఎం కెప్టెన్ అమరీందర్ సింగ్‌తో నాన్న ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు ఈ ఘటన జరిగిందని తెలిపారు. రాజీవ్ గాంధీ హత్య తర్వాత సోనియా జీవితం పూర్తిగా మారిపోయిందని రాహుల్ భావోద్వేగంతో అన్నారు. "ఇందిరా గాంధీ, ఆ తర్వాత రాజీవ్ గాంధీ హత్యలతో మా కుటుంబానికి రెండు పెద్ద ఆధారాలు లేకుండా పోయాయి. సరదాగా, నవ్వుతూ ఉండే అమ్మ మాయమైంది. ఆమె జీవితంలో వెలుగు ఆరిపోయిందన్నారు.



గ్యాస్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి

టెహ్రాన్, నవంబరు 17: హర్మూజ్ జలసంధిలో మరోసారి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. 24 మంది భారతీయ నావికులు ఉన్న ఎల్పీజీ ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరిగింది. ఈ విషయాన్ని కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. నవంబరు 16న పనామా జెండాతో ప్రయాణిస్తున్న 'తారా గ్యాస్' అనే ఎల్పీజీ ట్యాంకర్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ దాడి జరిగినట్లు తెలిపారు. ఈ నౌకలో మొత్తం 25 మంది సిబ్బంది ఉండగా.. వారిలో 24 మంది భారతీయ నావికులు ఉన్నారు. అయితే, దాడి జరిగినప్పటికీ నౌకలోని భారతీయ పౌరులంతా సురక్షితంగా ఉన్నట్లు కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. వారి భద్రత, క్షేమాన్ని నిర్ధారించేందుకు సంబంధిత అధికారులు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

వాహన బీమా తప్పనిసరి



- ఇన్సూరెన్స్ లేదంటే ఫైన్
- టోల్ ప్లాజా దాటితే ఎస్ఎంఎస్ అలర్ట్
- ఢిల్లీలో పైలట్ ప్రాజెక్టుగా అమలు
- త్వరలో దేశవ్యాప్తంగా విస్తరణ

న్యూఢిల్లీ, నవంబరు 17: మీ వాహనానికి తప్పనిసరి అయిన చెల్లుబాటు అయ్యే థర్డ్‌పార్టీ బీమా లేకపోతే, జాతీయ రహదారిపై టోల్ ప్లాజాను దాటిన కొద్ది నిమిషాల్లోనే మీకు ఒక ఎస్ఎంఎస్ హెచ్చరిక వస్తుంది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) ఢిల్లీలోని యుఇఆర్-2 పై ఉన్న ముండ్కా టోల్ ప్లాజా వద్ద ఒక పైలట్ ప్రాజెక్టును ప్రారంభించింది. త్వరలో దీనిని దేశవ్యాప్తంగా విస్తరించనుంది. వాహన యజమానులు తమ బీమాను సకాలంలో పునరుద్ధరించుకునేలా ప్రోత్సహించే ఈ వ్యవస్థను స్థిరీకరించడానికి ఈ ట్రయల్ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఒక వాహనం టోల్ ప్లాజా గుండా ప్రయాణించిన వెంటనే ఆ వాహన రిజిస్ట్రేషన్ నంబర్ వివరాలు నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ వాహన్ డేటా బేస్‌కు ఆటోమేటిక్‌గా వెళ్తాయి. వాహన్ డేటా బేస్ తనిఖీలో ఆ వాహనానికి యాక్టివ్ థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేదని లేదా పాలసీ గడువు ముగిసిందని తేలితే, వాహన రిజిస్ట్రేషన్ రికార్డుతో లింక్ అయిన యజమాని మొబైల్ నంబర్‌కు కొద్ది నిమిషాల్లోనే ఆటోమేటిక్ ఎస్ఎంఎస్ వస్తుంది. ఆ ఎస్ఎంఎస్‌లో వాహన రిజిస్ట్రేషన్ నంబర్, టోల్ ప్లాజా దాటిన సమయం, ఇన్సూరెన్స్ పాలసీ గడువు ముగిసిన తేదీతో పాటు మోటార్ వెహికల్స్ చట్టం కింద భారీ జరిమానాల బారిన పడకుండా తక్షణే పాలసీని రెన్యువల్ చేసుకోవాలనే సూచన ఉంటుంది. ట్రయల్ దశలో టోల్ ప్లాజా వద్ద వాహనాన్ని ఆపడం గానీ, ఫాస్టాగ్ నుండి తక్షణమే జరిమానా కట్ చేయడం గానీ జరగదు. కేవలం యజమానులను అప్రమత్తం చేసి, వారంతట వారే బీమా రెన్యువల్ చేసుకునేలా ప్రోత్సహించడమే దీని ప్రధాన ఉద్దేశం. వేలాది వాహనాలు ఇన్సూరెన్స్ లేకుండా తిరుగుతున్నాయి. ఇలాంటి వాహనాల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు బీమా పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి అడ్డుకట్ట వేసేందుకు టోల్ ప్లాజాల వద్ద నిఘా పెంచారు.

థర్డ్ పార్టీ మోటార్ ఇన్సూరెన్స్ అనివార్యం

దేశంలో రోడ్లపై తిరిగే ప్రతి వాహనానికి కనీసం థర్డ్‌పార్టీ మోటార్ ఇన్సూరెన్స్ ఉండడం చట్టబద్ధంగా తప్పనిసరి. మొదటిసారి పట్టుబడితే వాహనం బేస్ ప్రీమియంకు 3 రెట్లు లేదా రూ.5000 ఏది ఎక్కువైతే అది జరిమానాగా విధిస్తారు. రెండోసారి లేదా ఆ తర్వాత పట్టుబడితే వాహనం బేస్ ప్రీమియంకు 5 రెట్లు లేదా రూ.10,000 ఏది ఎక్కువైతే అది జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుంది.

శక్తిమంతులు-అసీమ్ మునీర్, షరీఫ్

టాప్ 50 ముస్లిం నేతల్లో వారిది అగ్రస్థానం



ఇస్లామాబాద్, నవంబరు 17: సొంత దేశంలో ఆర్థిక సంక్షోభాలు, రాజకీయ కల్లోలాలతో రోజూ కుస్తీలు పడే పాకిస్థాన్ నాయకులకు అంతర్జాతీయ వేదికపై ఊహించని కిరీటం దక్కింది. ప్రపంచంలోనే అత్యంత ప్రభావవంతమైన 50 మంది ముస్లింల జాబితాలో పాక్ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసీమ్‌మునీర్, ప్రధాని షెహబాజ్ షరీఫ్ సంయుక్తంగా నంబర్‌వన్ స్థానాన్ని దక్కించుకున్నారు. జోర్డాన్‌కు చెందిన రాయల్ ఇస్లామిక్ స్ట్రాటజిక్ స్టడీస్ సెంటర్ విడుదల చేసిన ది ముస్లిం 500-2027 నివేదికలో ఈ చిత్రం చోటుచేసుకుంది. సౌదీ అరేబియా రాజు సల్మాన్, క్రౌన్ ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్, టర్కీ అధ్యక్షుడు తయ్యిప్ ఎర్డోగన్‌లతో కలిసి పాక్ నేతలిద్దరూ అగ్రస్థానాన్ని పంచుకున్నారు. నిన్న మొన్నటి వరకు 450 మంది సాధారణ జాబితాలో ఉన్న మునీర్, షరీఫ్ ఏకంగా మొదటి స్థానానికి దూసుకురావడం విడ్డూరంగా మారింది. గత ఆగస్టులో పాకిస్థాన్, సౌదీ అరేబియా, టర్కీల మధ్య కుదిరిన మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్ వల్లే అరుదైన గౌరవం దక్కినట్లు నివేదిక పేర్కొంది. ఒకరిపై దాడి జరిగితే ముగ్గురిపై దాడి జరిగినట్లేనని చేసుకున్న ఈ ఒప్పందంలో సౌదీ సంపద, టర్కీ సాంకేతికతకు తోడు పాక్ సైనిక బలం ఒక్కటైందని సంస్థ విశ్లేషించింది. పాకిస్థాన్‌ను తెరవెనుక నడిపే అసలైన శక్తిగా మునీర్‌ను అభివర్ణిస్తూనే, ఆయన సాగిస్తున్న రాజకీయ అణచివేత, ఇమ్రాన్ ఖాన్ జైలు వ్యవహారాలను కూడా ప్రస్తావించింది. టాప్50 జాబితాలో భారతదేశం నుంచి కేవలం ఒకే ఒక్కరికి చోటు దక్కింది. జమియత్ ఉలేమాఎ హింద్ అధ్యక్షుడు మౌలానా మహమూద్ మదానీ 18వ స్థానంలో నిలిచారు. పౌరసత్వ హక్కులు, మైనారిటీల రక్షణ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ఆయన సాగిస్తున్న న్యాయపోరాటాలను నివేదిక ప్రశంసించింది. కాగా టాప్ 50 కాకుండా మిగిలిన 450 మంది జాబితాలో అసదుద్దీన్ ఒవైసీ, అజీమ్ ప్రేమ్‌జీ, జకీర్ నాయక్‌లతో పాటు షారుక్ ఖాన్, అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్, ఏఆర్ రెహమాన్ తదితరులు ఉన్నారు.

అమెరికాలో విదేశీ విద్యార్థులు,జర్నలిస్టులకు ఊరట



న్యూయార్క్,నవంబరు 17: అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న వేలాది మంది విదేశీ విద్యార్థులకు, జర్నలిస్టులకు భారీ ఊరట లభించింది. వారి వీసాల కాలపరిమితిని పరిమితం చేసేందుకు ట్రంప్ యంత్రాంగం చేసిన ప్రతిపాదనను అమెరికా ఫెడరల్ కోర్టు కొట్టివేసింది. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్ఎస్) నిర్ణయం ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా ఉందని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో భారత విద్యార్థులు సహా లక్షలాది మంది అంతర్జాతీయ విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. గతంలో అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం (డీహెచ్ఎస్) విదేశీ విద్యార్థులు, స్కాలర్లు, జర్నలిస్టుల వీసా నిబంధనలను కఠినతరం చేయాలని ప్రతిపాదించింది. అంతర్జాతీయ విద్యార్థులు గరిష్ఠంగా 4 సంవత్సరాలు మాత్రమే దేశంలో ఉండేందుకు వీలుంటుంది. ఆ తర్వాత ఉండాలంటే ప్రత్యేక ఫెడరల్ అనుమతి తప్పనిసరి. విదేశీ జర్నలిస్టుల వీసా గడువును చాలా సంవత్సరాల నుంచి 240 రోజులకు, చైనా జర్నలిస్టులకు 90 రోజులకు కుదించాలని ప్రతిపాదించారు. చదువు పూర్తయ్యాక ఇచ్చే గ్రేస్ పీరియడ్‌ను 60 రోజుల నుంచి 30 రోజులకు తగ్గించాలని సూచించారు. ఈ ప్రతిపాదనను బోస్టన్ ఫెడరల్ జడ్జి ఎఫ్. డెన్నిస్ సేలర్ కొట్టివేశారు. "డీహెచ్ఎస్ ప్రతిపాదన ఏకపక్షమైనది, విచక్షణారహితమైనది, అధికార దుర్వినియోగం, చట్టానికి విరుద్ధమని ఆయన తన తీర్పులో స్పష్టం చేశారు. నిక్కచ్చిగా చెప్పాలంటే, విదేశీ విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించాలన్న కాంగ్రెస్ ఉద్దేశాన్ని డీహెచ్ఎస్ నిరుత్సాహపరచాలని చూస్తోంది. ఎఫ్1 వీసా కార్యక్రమాన్ని బలహీనపరిచేంత విస్తృత అధికారం డీహెచ్ఎస్‌కు చట్టం ఇవ్వలేదని జడ్జి వ్యాఖ్యానించారు.

ఎప్‌స్టీన్‌ది ఆత్మహత్య కాదు హత్యే



అమెరికా ఫోరెన్సిక్ నిపుణుడి సంచలన ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 17: ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారి ఎప్‌స్టీన్ 2019 ఆగస్టు 10న జైల్లో ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు అప్పట్లో వెల్లడించారు. అయితే అతడిని హత్య చేశారని అమెరికాకు చెందిన ఫోరెన్సిక్ నిపుణుడు ప్రొఫెసర్ మైఖేల్ ఫ్రీమాన్ తాజాగా సంచలన ప్రకటన చేశారు. అతడి మరణంపై వివరాలు సేకరించానని అందులో గొంతు నులమడం, మెడకు తాడు బిగించడం వల్ల మరణించినట్లు తేలిందని స్థానిక మీడియా వర్గాలకు వెల్లడించారు. అతడి ఎడమ భుజంలో తీవ్ర రక్తస్రావం, ముఖంపై పలు గాయాలు ఉన్నట్లు తెలిపారు. ప్లాన్ ప్రకారం చేసిన హత్యను కొందరు ఆత్మహత్యగా చిత్రీకరించారని ఆరోపించారు. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టాలని అధికారులను కోరారు.ఎప్‌స్టీన్ మరణించి ఏడేళ్లయినా. ఆత్మహత్యకు సంబంధించి పలు ప్రశ్నలు వినిపిస్తూనే ఉన్నాయి. అతడు ప్రాణాలు కోల్పోవడానికి ముందు సిసిటివి ఫుటేజీలో మూడు నిమిషాల పాటు అంతరాయం ఏర్పడడం, సెల్ బయట ఉన్న రెండు కెమెరాలు పనిచేయకపోవడం వంటి కారణాలపై పలువురు అనుమానాలు లేవనెత్తారు. ఫోరెన్సిక్ నిపుణుడి తాజా ప్రకటనతో ఈ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.ఎప్‌స్టీన్ 2019 ఆగస్టు 10న అనుమానాస్పదస్థితిలో మన్‌హట్టన్ జైల్లో మృతి చెందాడు. జైలు గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని అప్పట్లో అధికారులు ధ్రువీకరించారు.

సంక్షిప్త వార్తలు

బస్సు లోయలో పడి 8 మంది మృతి



హరిద్వార్, నవంబరు 17 : ఉత్తరాఖండ్‌లోని రిషికేశ్ సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హరిద్వార్ నుంచి జోషి మఠ్‌కు వెళ్తున్న ప్రైవేట్ బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో ఎనిమిది మంది ప్రయాణికులు మృతి చెందగా, మరో 26మంది గాయపడ్డారు. ఉత్తరా ఖండ్‌లోని బద్రీనాథ్ జాతీయ రహదారికి సమీపంలో ఈ ప్రమాదం సంభవించింది. హరిద్వార్ నుంచి జోషి మఠ్‌కు వెళ్తున్న విశ్వనాథ్ సేవా సంస్థకు చెందిన బస్సు రిషికేశ్ సమీపంలోని గూలర్ ప్రాంతం వద్ద ప్రమాదానికి గురైంది. అదుపు తప్పిన బస్సు రహదారి పక్కన ఉన్న రక్షణ గోడను ఢీకొట్టి లోతైన లోయలోకి దూసుకెళ్లింది.

కుప్పకూలిన 50 యేళ్ల భవనం.. ఇద్దరి మృతి

న్యూఢిల్లీ, నవంబరు 17: ఢిల్లీలో ఘోరప్రమాదం జరిగింది. ఓ భవనం కుప్పకూలడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం తూర్పు ఢిల్లీలోని షాదరా జిల్లాలోని వివేక్‌విహార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న జ్వాలానగర్ ప్రాంతంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. 50 యేళ్లనాటి రెండు అంతస్తుల పురాతన భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక, పోలీసు సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న ఎనిమిది మందిని సురక్షి తంగా కాపాడారు.

విమానాశ్రయాల్లో సిఐఎస్ఎఫ్ భద్రత కుదింపు!

న్యూఢిల్లీ, నవంబరు 17: దేశంలోని విమానాశ్రయాల్లో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం సిబ్బంది సంఖ్య తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. విమానాశ్రయాల్లో ఆయుధాలు అవసరం లేని కొన్ని సాధారణ భద్రతా విధులను ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. బ్యూరో ఆఫ్ సివిల్ ఏవియేషన్ సెక్యూరిటీ జారీ చేసిన సవరించిన విమానాశ్రయ భద్రతా మార్గదర్శకాల ప్రకారం ఈ మార్పులు అమలులోకి రావచ్చని తెలుస్తోంది.

కాలిఫోర్నియా హిందూ ఆలయంలో చోరబాట్లు



కాలిఫోర్నియా, నవంబరు 17: అమెరికాలోని హిందూ దేవాలయాల భద్రత అంశం మరోసారి చర్చనీయాంశమైంది. కాలిఫోర్నియాలోని సిలికాన్ వ్యాలీలో ఉన్న సుప్రసిద్ధ శివదుర్గ ఆలయంలోకి గుర్తుతెలియని దుండగులు చొరబడ్డారు. గత మూడేళ్ల కాలంలో ఈ ఆలయంలో ఇటువంటి ఘటన చోటుచేసుకోవడం ఇది మూడోసారి కావడంతో, స్థానిక హిందూ సమాజంలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. శాంటా క్లారా బే ఏరియాలోని శివదుర్గ ఆలయంలో ఆదివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ విషయాన్ని ధ్రువీకరించిన ఆలయ నిర్వాహకులు, ప్రస్తుతం పోలీసు దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సహకరిస్తున్నట్లు వెల్లడించారు.

ఎన్విడియాలో ట్రంప్‌కు 62 మిలియన్ డాలర్ల వాటాలు



వాషింగ్టన్,నవంబరు 17: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రముఖ చిప్ మేకర్ కంపెనీ ఎన్విడియాలో భారీగా షేర్లు ఉన్నట్లు వెలుగులోకి రావడం సంచలనం సృష్టిస్తోంది. 2026 ఆగస్టు చివరి నాటికి ఆయనకు ఈ కంపెనీలో 13 మిలియన్ల డాలర్ల నుంచి 62 మిలియన్ల డాలర్ల (సుమారు రూ. 121 కోట్ల నుంచి రూ. 579 కోట్ల) విలువైన షేర్లు ఉన్నాయని ది వాషింగ్టన్ పోస్ట్ తన నివేదికలో పేర్కొంది. ట్రంప్ ప్రభుత్వానికి, ఎన్విడియా కంపెనీకి మధ్య సంబంధాలపై అనుమానాలు పెరుగుతున్న సమయంలో ఈ వివరాలు బయటకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ట్రంప్ ఆర్థిక లావాదేవీల పత్రాలను సమీక్షించిన తర్వాత ఈ నివేదికను రూపొందించారు.

ఇరాన్‌లో మిస్టరీ ఆనకట్టలు

టెహ్రాన్, నవంబరు 17: అమెరికా డేగ కళ్ల నుంచి తన మిసైల్ ఫ్యాక్టరీలను రక్షించుకోవడానికి ఇరాన్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. తాజా వ్యూహాల్లో ఒకటి వెలుగులోకి వచ్చింది. ఇరాన్‌లో నిర్మించిన ఆనకట్టలు.. నీటి పంపిణీ ప్రాజెక్టులు కొన్నింటిని పరిశీలిస్తే... ఎంతటి నిపుణులకైనా సందేహాలు ఏర్పడడం ఖాయం. ఇలా సందేహించిన వారిలో జర్మనీలోని హాంబర్గ్ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ నిమా షోక్రీ అనే శాస్త్రవేత్త ఒకరు. ఇరాన్ 533 డ్యామ్‌లు నిర్మించడాన్ని ఆయన గుర్తించారు. ఇలా ఎందుకు నిర్మిస్తున్నారని ఆయన అయోమయానికి గురయ్యారు.

సోనియా సభలో రాహుల్ వ్యాఖ్యలపై బిజెపి ఫైర్

న్యూఢిల్లీ, నవంబరు 17: న్యూఢిల్లీ, నవంబరు 17: సోనియా గాంధీ రాసిన జ్ఞాపకాల పుస్తక విష్కరణ సోమవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వివాదానికి కారణమయ్యాయి. రాహుల్ తన తల్లిదండ్రులు రాజీవ్ గాంధీ, సోనియాగాంధీల మధ్య అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ప్రతి భోజన సమయంలో నాన్న ఉండేవారు. నాన్న ఒడిలో అమ్మ కూర్చునేవారు. ఇదంతా నాకు చాలా సాధారణమైన విషయంగా అనిపించేని రాహుల్ చెప్పారు. ఈ అలవాటు తనకు సహజంగా అనిపించేదని, ఒకసారి తన స్నేహితుడి తల్లి కూడా అతడి నాన్న ఒడిలో ఎందుకు కూర్చోవడం లేదని అడిగినట్లు గుర్తు చేసుకున్నారు. రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అనిర్బన్ గంగూలీ ఈ వ్యాఖ్యలపై స్పందించారు. "సాధారణ ముసుగులో కనిపిస్తున్న సిగ్గులేని ప్రవర్తన అని విమర్శించారు. దేశ ప్రజలకు చెప్పే నిద్రకథలా ప్రతీ భోజన సమయంలో తన తల్లి తండ్రి ఒడిలో కూర్చునేవారని రాహుల్ ఎందుకు చెప్పాల్సి వచ్చిందని ప్రశ్నించారు. 55 ఏళ్లకి వ్యక్తి డిన్నర్ టేబుల్‌కు, బహిరంగ వేదికకు మధ్య తేడా తెలియకపోతే, ఒక వేళ ప్రధాని అయినట్లు ఊహించుకుంటే, ప్రధాని కార్యాలయంలోని రహస్య ఫైళ్లను ఏం చేస్తారు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. కొంతమంది నెటిజన్లు ఇది భారత సంస్కృతికి భిన్నంగా ఉందని అభిప్రాయపడ్డారు. పిల్లల సమక్షంలో తల్లి తండ్రి ఒడిలో కూర్చునే సంస్కృతి భారత్‌లో లేదని కామెంట్ చేస్తున్నారు. తన తల్లిదండ్రుల మధ్య ప్రేమానుబంధం గురించి చేసిన వ్యాఖ్యలపై విమర్శలు వెల్లువెత్తడంతో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మంగళవారం కౌంటర్ ఇచ్చారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారుల మనసుల్లో భయం, కోపం, ద్వేషం ఒక వలలా అల్లుకుపోయాయని, అవి వారిని ప్రేమను అనుభవించకుండా, వ్యక్తపరచకుండా అడ్డుకుంటున్నాయన్నారు. నిజమైన హిందువుగా ఈ వల నుంచి వారిని విముక్తి చేయడం నా బాధ్యత అని పరమశివుడు, పార్వతీ దేవి నందిపై కలిసి కూర్చున్న ఫోటోను ఎక్స్‌లో షేర్ చేశారు. సత్యం శివం సుందరం అంటూ పోస్ట్‌లో పేర్కొన్నారు.

డర్టీబాంబ్ ప్రయోగానికి ఇరాన్ కసరత్తులు

- యుఎస్ ఇంటెల్ అంచనా



వాషింగ్టన్,నవంబరు 17: వాషింగ్టన్‌లోని ట్రంప్ ప్రభుత్వ అగ్రశ్రేణి అధికారులను లక్ష్యంగా చేసుకుని రసాయన దాడి లేదా డర్టీ బాంబ్ పేల్చేందుకు ఇరాన్ వ్యూహం రచిస్తోందని అమెరి కా భావిస్తోంది. ఈ విషయం ఇప్పుడు అగ్రరాజ్యాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. యూ ఎస్ ఇంటెలిజెన్స్ తాజా నివేదికల ఆధారంగా సీఎన్ఎన్ ఈ సంచలన కథనాన్ని వెల్లడించింది. దాడులు చేయాలనుకుంటున్న నిర్దిష్ట ప్రాంతాలు, లక్ష్యాలకు సంబంధించిన వివరాలు తమ నిఘా వర్గాలకు లభించినట్లు అమెరికా ఉన్నతాధికారులు తెలిపారు. ఈ హెచ్చరికల నేపథ్యంలో అమెరికా రక్షణ విభాగాలు తమ భద్రతా చర్యలను ముమ్మరం చేశాయి. ప్రస్తుతం స్వదేశానికి ఎటు వంటి ప్రమాదం లేదని, పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నామని వైట్‌హౌస్ ప్రతినిధి లారెన్ బిస్ వెల్లడించారు. ఇటీవల 123 మంది చిన్నారులు మరణించిన మినాబ్ పాఠశాల దాడికి బాధ్యులుగా పేర్కొంటూ ఇద్దరు యూఎస్ నేవీ అధికారులకు ఇరాన్ నేరుగా హెచ్చరికలు జారీ చేసింది. ఆ వెంటనే అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్‌ను ఆయన నివాసం నుంచి సురక్షితమైన మిలిటరీ స్థావరానికి తరలించారు. హర్మూజ్ జలసంధి దిగ్బంధనం, యుద్ధం వల్ల తలెత్తిన ఆర్థిక ఒత్తిళ్ల నడుమ, అమెరికా గడ్డపైనే దాడులు చేయడానికి టెహ్రాన్ పథకాలు రచిస్తోందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. అణ్వాయుధం మాదిరిగా విచ్ఛిత్తి జరగక పోయినా, సంప్రదాయ పేలుడు పదార్థాలతో రేడియోధార్మిక లేదా రసాయన పదార్థాలను కలిపి డర్టీ బాంబ్ తయారు చేస్తారు. దీనివల్ల విస్తారమైన ప్రాంతంలో ప్రమాదకర రసాయనాలు వ్యాపించి ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఉంది. అమెరికాలోనే ఉన్న వ్యక్తుల సాయంతో బాంబు తయారీ సామాగ్రిని ఇప్పటికే సిద్ధం చేసి ఉండవచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. అలాగే అమెరికా అధికారులపై రసాయన దాడి జరిగితే ఎదుర్కొనేందుకు బలగాలు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా లేవన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాగా, రసాయన ఆయుధాల వినియోగాన్ని తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని, ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలని ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ మిషన్ కొట్టి



హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

స్పోర్ట్స్ మాబ్‌గా తెలంగాణ

ఖేలో ఇండియా నిర్వహణకు రూ.203 కోట్లు

క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ స్పోర్ట్స్ మాబ్‌గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను దేశంలోనే అత్యు త్తమంగా నిర్వహించి రాష్ట్ర సత్తాను చాటుదామని పిలుపునిచ్చారు. హైదరా బాద్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణను జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు ప్రధాన వేదికగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఖేలో ఇండియా నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.203.36 కోట్లు కేటాయించిందన్నారు. రాబోయే 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి చేస్తు న్నామని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ ద్వారా క్రీడా రంగానికి పెట్టు బడులను ఆకర్షించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ఖేలో ఇండియా నిర్వహణ కేవలం ఒక క్రీడా కార్యక్రమానికి పరిమితం కాకూడదని, భవిష్యత్తులో ఒలింపిక్స్ స్థాయి క్రీడాకారులను తయారు చేసే దిశగా అడుగులు వేయాలనే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోందని తెలిపారు. ఖేలో ఇండియా నిర్వహణలో ప్రముఖ క్రీడాకారులు, మాజీ అంతర్జాతీయ క్రీడాకారుల భాగస్వామ్యం తప్పనిసరి అని వెల్లడించారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో క్రీడా పండుగ వాతావరణం నెలకొనుందని తెలిపారు. దేశవ్యాప్తంగా వచ్చే వేలాది మంది క్రీడాకారులకు ఆతిథ్యం, వసతులు కల్పిస్తామన్నారు. గ్రామీణ, గురుకుల విద్యార్థులను క్రీడా పోటీలకు తీసుకొచ్చి వారిలో క్రీడా స్ఫూర్తి నింపుతామని వెల్లడించారు. ఖేలో ఇండియా విజయంతో భవిష్యత్తులో క్రీడా రంగానికి రూ.1,500 కోట్ల నుంచి రూ.2,000 కోట్ల వరకు నిధులు సాధించే దిశగా కృషి చేస్తామని చెప్పారు. ప్రతి క్రీడా వేదికను దత్తత తీసుకుని పర్యవేక్షించేలా ప్రముఖ క్రీడాకారులకు బాధ్యతలు అప్పగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రీడల వేదికల నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిరక్ష్యం చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. క్రీడాకారుల సూచనలను స్వీకరించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ వీసీ అండ్ ఎండీ సోనిబాలాదేవి, ప్రముఖ క్రీడాకారులు జె.జె. శోభ, నీతా ఎల్. దాడ్వే, ఇస్మాయిల్ బేగ్, ఈషా సింగ్, అంబటి తిరుపతి రాయుడు, అగసర నందిని, గగన్ నారంగ్, జ్వాలా గుత్తా, కల్నల్ నచ్చతర్ సింగ్ జోహల్, బోరియా మజుందార్, నిఖత్ జరీన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం దృష్టికి ఆయిల్‌పామ్ గిట్టుబాటు ధర

రైతులకు ఆర్థిక భరోసా కోసం కృషి

వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విషయమై కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని సచివాల యంలో మంగళవారం ఆయిల్ పామ్ రైతులు మంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పామాయిల్ సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన తుమ్మల మాట్లాడుతూ ఆదాయ పంపిణీ నిష్పత్తిని 80:20కి మార్చే అంశాన్ని కేంద్రంతో సంప్రదిస్తానన్నారు. దీనిపై వెంటనే కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శికి లేఖ రాయాల్సిందిగా వ్యవసాయశాఖ సెక్రటరీని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు.

పెరుగుతున్న సాగు ఖర్చులు, వాతావరణ పరిస్థితుల ప్రభావం రైతులపై పడకుండా వారికి తగిన ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఆయిల్ పామ్ సాగును మరింత ప్రోత్సహించడంతో పాటు రైతులకు న్యాయమైన ధర, స్థిరమైన ఆదాయం లభించేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంతకు ముందు రైతులు తమ సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకొస్తూ ఆయిల్ పామ్ సాగులో పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రైతులు-కంపెనీల మధ్య ఆదాయ పంపిణీ నిష్పత్తిని ప్రస్తుతమున్న 75:25 నుంచి 80:20కి మార్చాలని, తద్వారా రైతుకు ప్రతి టన్ను ఆయిల్ పామ్ గెలలపై సుమారు రూ.1,516 అదనపు ఆర్థిక ప్రయోజనం లభిస్తుందని పేర్కొన్నారు. లేదా ఆయిల్ పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేల కనీస గ్యారంటీ ధర నిర్ణయించాలని తెలిపారు. గత కొంతకాలంగా ఎరువుల ధరలు, కూలీల వేతనాలు, సాగుకు అవసరమయ్యే ఇతర పెట్టుబడి ఖర్చులు కూడా రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. ఎల్.ని.నో పరిస్థితులతో దిగుబడి తగ్గిందని, పెరుగుతున్న ఖర్చులతో ఆయిల్ పామ్ సాగు భారంగా మారుతోందని, రైతులకు తగిన ఆదాయం లభించేలా ధరల నిర్ణయ విధానంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.

ప్రెసిషన్ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా హైదరాబాద్

ఏరోస్పేస్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించేలా ప్రత్యేక కార్యాచరణ

స్థానికంగానే విమాన విడిభాగాల తయారీ, నిర్వహణకు అవసరమైన టూలింగ్

జెఇహెచ్ ఏరోస్పేస్ 'టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రారంభోత్సవంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: ప్రెసిషన్ ఇంజినీరింగ్‌కు కేంద్రంగా హైదరాబాద్‌ను తీర్చి దిద్దుతామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. విడిభాగాల తయారీతో పాటు వాటికి అవస రమైన టూలింగ్, అధునాతన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రాష్ట్రం లోనే అందుబాటులోకి తెచ్చేలా పరిశ్రమలను ప్రోత్స హిస్తున్నామన్నారు. విమా నాలు, విమాన ఇంజిన్ల అసెంబ్లీ, మరమ్మతులు, నిర్వహణకు అవసరమైన ప్రత్యేక టూల్స్, ఫిక్చర్లు, గేజ్‌ల తయారీ కోసం రంగారెడ్డి జిల్లా కొత్తూరులో జెఇహెచ్ ఏరోస్పేస్ ఏర్పాటు చేసిన 'టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స లెన్స్'ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లా డుతూ.. 'తెలంగాణ రైజింగ్- 2047' విజన్ లో భాగంగా రాష్ట్రాన్ని అడ్వాన్స్‌డ్ మాన్యు ఫ్యాక్చరింగ్, ఏరోస్పేస్, రక్షణ, సాంకేతిక రం గాల్లో ప్రపంచస్థాయి పెట్టు బడులకు, పరిశ్రమలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామన్నారు. ముఖ్యం గా ఏరోస్పేస్ రంగంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలు తెలంగాణలో పెట్టు బడులు పెట్టేలా కాంప్ర హెన్సివ్ ఎకో సిస్టంను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తున్నా మన్నారు. విడిభాగాల తయారీతో పాటు డిజైన్, ఇంజినీరింగ్, ప్రెసిషన్ మ్యాన్యు ఫ్యాక్చ రింగ్, టెస్టింగ్ తదితర విభాగాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు. ప్రపంచ స్థాయి సంస్థలు, దేశీయ పరిశ్రమలు, పరిశోధనా సంస్థలతో స్థానిక ఎంఎస్ఎంఇలను అనుసంధానించడంపై ప్రత్యేక దృష్టి సారిం చామన్నారు. విమా నాలకు అవసరమైన ప్రత్యేక పరికరాలు, ఫిక్చర్లు, గేజ్‌ల కోసం ఇప్పటి వరకు కొద్దిమంది ప్రత్యేక సరఫరాదారులపై లేదా విదేశాలపై కంపెనీలు ఆధారపడాల్సి వచ్చేదని మంత్రి శ్రీధర్‌బాబు వివరించారు. ఇలాంటి అధునాతన టూలింగ్ సామర్థ్యాలు హైదరాబాద్‌లో అందు బాటులోకి రావడం రాష్ట్ర పారిశ్రామికరంగ వృద్ధికి మరింత ఊతమిస్తుందన్నారు. ఏరోస్పేస్ గ్లోబల్ సప్లైచైన్‌లో 'మేడిన్ తెలంగాణ' బ్రాండ్ మరింత విశ్వ వ్యాప్తమయ్యేందుకు ఇలాంటి కేంద్రాలు దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్, జేఈహెచ్ ఏరోస్పేస్ సిఇఒ విశాల్ సంఘావి, సీవోవో వెంకటేష్ ముద్రగళ్ల తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం 'టూలింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ప్రారంభించిన తర్వాత మాట్లాడుతున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రబీకి అత్యవసర ప్రణాళిక.. డైనమిక్ డాష్‌బోర్డు అభివృద్ధి

అందుబాటులో జిల్లాస్థాయి సమగ్ర సమాచారం

ఎన్‌నినో ప్రభావ 225 జిల్లాల్లో అమలు

ఎరువుల వినియోగానికి ప్రత్యేక నేల ఆరోగ్య విధానం

నూనెగింజలు, పప్పుధాన్యాల సాగు పెంపునకు టాస్క్‌ఫోర్స్

భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ జాట్

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: ఎల్‌నినో వాతావరణ సరళి కారణంగా ఈ యేడాది అస్త వ్యస్త రుతుపవనాల వల్ల ప్రభావితమైన దేశ వ్యాప్తంగా 225 జిల్లాల్లో ప్రస్తుత రబీ సీజన్‌లో విత్తనాలు వేయడాన్ని సులభతరం చేయడానికి ప్రభుత్వం అత్యవసర ప్రణాళికలను రూపొం దించింది. స్థానిక పరిస్థితుల ఆధారంగా అధికారులు నిర్ణయాలు తీసు కోవడంలో సహాయపడటానికి, భారత వాతావరణ శాఖ వాతావరణ సూచ నలు, జలవనరుల డేటా, ఇతర సంబంధిత సమాచా రాన్ని ఏకీకృతం చేసే డైనమిక్ డాష్‌బోర్డ్‌ను అభి వృద్ధి చేయడం ద్వారా రైతాంగానికి ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించే వీలుంటుందని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్) డైరెక్టర్ జనరల్ ఎంఎల్ జాట్ మీడియాతోకు వెల్లడిం చారు. ప్రతిపాదిత డాష్‌బోర్డ్ ద్వారా ప్రధానంగా రైతాంగం జిల్లా స్థాయిలో సమాచారాన్ని పొంద గలన్నారు. ప్రారంభంలో కరవు ముప్పు ఉన్నట్లు గుర్తించిన జిల్లాకు రాబోయే రోజుల్లో తగినంత వర్షపాతం లభిస్తే, ఆ జిల్లా వర్షాభావ పరిస్థితుల నుండి బయటపడగలదని పేర్కొన్నారు. అందు వల్ల, నవీకరించిన ఐఎండీ వాతావరణ సూచ నలు, వర్షపాత సమాచారంతోపాటు, రాబోయే 15 రోజుల అంచనాలను కూడా డ్యాష్ బోర్డులో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. గత నెలాఖరు నాటికి, గోధుమలతో సహా రబీ పంట లను 38 లక్షల హెక్టార్లలో విత్తగా ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే దాదాపు 46 శాతం తక్కువన్నారు. అయితే, గోధుమ, వరి తదితర పంటలు పండించే ప్రాంతంలో అకాల వర్షాలు కురవడం కూడా ఇందుకు ఒక కారణమని, దీనివల్ల విత్తనాలు వేయడం ఆలస్యమైందని, ఇప్పుడు ఆ ప్రక్రియ వేగవంతం అవుతుందని భావిస్తున్నట్లు వివరించారు. అత్యవసర ప్రణాళిక కోసం గుర్తించిన 225 జిల్లాలకే కాకుండా, ఈ కొత్త డాష్‌బోర్డ్ దేశం మొత్తాన్ని కవర్ చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ కేవలం అత్యవసర ప్రణాళికకు మాత్రమే పరిమితం కాదన్నారు. ఇది సాధారణ వ్యవసాయ పరిస్థితులకు కూడా సలహాలు అందిస్తుందని, తద్వారా వివిధ పరిస్థి తుల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయించు కోవడానికి రైతులకు, అధికారులకు సహాయ పడుతుందన్నారు. వివిధ వ్యవసాయ వనరుల నుండి సమాచారాన్ని ఒక చోట చేర్చేందుకు, ఐసి ఎఆర్ అంతిమంగా డాష్‌బోర్డ్‌ను అగ్రిస్టాక్ కార్య క్రమంతో అనుసంధానించాలని ఉద్దేశిస్తోందని తెలియచేశారు. వరి కోత తర్వాత మిగిలిపోయిన బీడు భూముల్లో నూనె గింజలు, పప్పుధాన్యాల సాగును పెంచే అవకాశాలను పరిశీలించేందుకు ఐసీఏఆర్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింద న్నారు. ఈ ప్రాంతాలు పంటల వైవిధ్యీకరణకు గణనీయమైన అవకాశాన్ని కల్పిస్తున్నాయని పేర్కొ న్నారు. పోషకాల లోపాన్ని బట్టి రైతులు సమర్థ వంతంగా ఎరువుల వినియోగానికి ప్రణాళిక రూ పొందించుకు నేందుకు వీలుగా, రాబోయే రెండు నుంచి నాలు గు నెలల్లో ప్రత్యేక నేల ఆరోగ్య విధానాన్ని ప్రవేశ పెట్టనున్నట్లు తెలిపారు.

రేవంత్ పాలనలో వెంటిలేటర్‌పై విద్యావ్యవస్థ

ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయంతో స్థానికత అంశంలో నష్టం

9 నుంచి 12 తరగతులకు అనుమతిస్తే ఎపి విద్యార్థులు అమలాపురంలో అడ్మిషన్ తీసుకొని ఇక్కడ పరీక్ష రాస్తారు

చంద్రబాబు శిష్యుడిగా ఆంధ్రకు మేలుచేసేలా రేవంత్‌రెడ్డి నిర్ణయాలు

తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డి పాలనలో విద్యా వ్యవస్థ వెంటిలేటర్‌పైకి వెళ్లిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పాలనలో ఐసీయూలో ఉన్న విద్యా వ్యవస్థ కాం గ్రెస్ అధికారంలోకి వచ్చాక మరింత ప్రమాదకర పరిస్థి తుల్లోకి వెళ్లి పోయిం దన్నారు. ఇంటర్ బోర్డును రద్దు చేయాలన్న నిర్ణయం వెనుక తెలం గాణ విద్యార్థులకు స్థానికత అంశంలో నష్టంచేసే కుటిలయత్నం ఉందని ఉంద న్నారు. తన గురువు చంద్రబాబు మెప్పుకోసం ఆంధ్ర ప్రజ లకు మేలు చేసేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంటర్ బోర్డును రద్దుచేసి 9 వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఆంధ్ర విద్యాసంస్థలకు అనుమతిచ్చే పని చేస్తున్నా రన్నారు. దీని కారణంగా ఆంధ్రా విద్యాసంస్థల్లో అమలా పురంలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు హైదరాబాద్‌లో పరీక్ష రాసి లోకల్‌గా చెలామణి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చ రించారు. 'ఇంటర్ బోర్డు రద్దు-తెలంగాణ విద్యపై ప్రభావం'పై టిఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమాజిగూడలోని ఓ హోటల్‌లో మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కవిత ప్రారంభ, ముగింపు ప్రసంగం చేస్తూ ఇంటర్ బోర్డు రద్దు అనే తప్పుడు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ నిర్ణయం కారణంగా ఏ రకంగానూ తెలంగాణ విద్యా ర్థులకు మేలు జరిగే అవకాశం లేదన్నారు. ఇంటర్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేయటమనేది విఫలప్రయోగమని ఎపి చేసిన ప్రయోగం ద్వారా మనకు స్పష్టమైందని గుర్తుచేశారు. ఈ అంశానికి సంబంధించి బిల్లు పెట్టాలని ప్రభుత్వం భావిస్తే కచ్చితంగా పబ్లిక్ హియరింగ్ నిర్వహించాల్సిందేనని డిమాండ్ చేశారు. సీనియర్ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు రద్దు కారణంగా తలెత్తే స్థానికత అంశంతోపాటు పదో తరగతికి ఉండే ప్రాధాన్యాన్ని తగ్గిస్తారా అని ప్రశ్నించారు.ఈ అనుమానాలకు సమాధానం చెప్పకుండా ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే అంగీకరించేది లేదన్నారు.



సోమాజిగూడలో మంగళవారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమా వేశంలో మాట్లాడుతున్న కవిత

పబ్లిక్ పాలసీ ఎవిడెన్స్ బేస్డ్‌గా ఉండాలి : ప్రొఫెసర్ కె.నాగేశ్వర్

ఏదైనా పబ్లిక్ పాలసీ అంటే కచ్చితంగా అది ఎవిడెన్స్ బేస్డ్ గా ఉండాలని ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ అన్నారు. కానీ ఇంటర్ బోర్డు రద్దు కారణంగా ఏం లాభం జరుగు తుందన్నది ప్రభుత్వం చెప్పలేకపోతోందన్నారు. జాతీయ విధానంలో ఉంది కనుక మనం కూడా అలాగే కొన సాగిద్దామనే విధానం సరికాదని చెప్పారు. ఇంటర్ బోర్డు రద్దు కారణంగా విద్యార్థులకు లాభమా? నష్టమా అన్నది ప్రభుత్వం చెప్పాలన్నారు.

డైవర్షన్ రాజకీయాల కోసమే : పాపిరెడ్డి, ఉన్నత విద్యా మండలి మాజీ ఛైర్మన్

ప్రభుత్వంపై పెరిగిన వ్యతిరేకత నుంచి తప్పిం చుకునేం దుకే ఇలాంటి సున్ని తమైన అంశాన్ని ముఖ్య మంత్రి డైవర్షన్ రాజకీయాల కోసం వాడుకుంటు న్నారని ఉన్నత విద్యామండలి మాజీ ఛైర్మన్ పాపిరెడ్డి అన్నారు. లేదంటే ఒక్క యేడాదిలో ఇంటర్ బోర్డు రద్దు చేసి విద్యాశాఖలో కలపటం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. యేడాదిలో ఇంటర్ బోర్డును రద్దుచేస్తే కచ్చి తంగా అది సంక్షోభంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సమావేశంలో అశోక్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ, శివరాత్రి యాదగిరి, ట్రస్మా ప్రెసిడెంట్, ఎస్.నాగేశ్వర్, జార్జ్‌రెడ్డి పీడీఎస్‌యూ, విజ య్, పీడీఎస్‌యూ స్టేట్ జనరల్ సెక్రటరీ, శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్మా ప్రెసిడెంట్, మధుసూదన్, ట్రస్మా ఛైర్మన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు 27 స్పెషల్ రైళ్లు

సంక్రాంతి పండుగ సందర్భంగా ఎపికి 40 స్పెషల్ ట్రైన్లు

బిజెపి ఎంపి లక్ష్మణ్ వినతితో స్పందించిన ద.మ.రైల్వే జిఎం

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్ర ప్రజలు, భక్తులు, నిత్య ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే కనెక్టివిటీని మరింత మెరుగు పరచాలని కోరుతూ మంగళవారం బిజెపి ఎంపి, పార్ల మెంటరీ బోర్డు మెంబర్ డా. కె. లక్ష్మ ణ్ బిజెపి బృందంతో కలిసి సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌ను స్వయంగా కలిసి వినతిపత్రాలు సమర్పించారు. ఉపాధి, విద్య, వ్యాపారం, ఆధ్యాత్మిక యాత్రల కోసం రైల్వే సేవలపై ఆధారపడే హైదరాబాద్ సహా పరిసర జిల్లాల ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నూతన దూరప్రాంత రైళ్ల ఏర్పాటు, సబర్బన్ సేవల పెంపు, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు రానున్న సంక్రాంతి పండుగ, శబరిమల యాత్రా రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లను నడపాలని ఆయన వేర్వేరు లేఖల ద్వారా విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో చర్చించిన దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ డా. కె. లక్ష్మ ణ్ విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించారు.

అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు 27 స్పెషల్ ట్రైన్లను నడుపుతామని, అదేవిధంగా సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు 40 స్పెషల్ ట్రైన్లను ఏర్పాటు చేస్తామని జీఎం హామీ ఇచ్చారు. మిగిలిన నూతన రైళ్లు, హాల్టింగ్ మరియు ఇతర ప్రతిపాదనలను తక్షణమే రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కాగా, ప్రయాణికుల విపరీతమైన రద్దీ కారణంగా ఇప్పటికే ఖమ్మం, విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, తిరుపతి సహా పలు ప్రధాన ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో ఆన్‌లైన్ రిజర్వేషన్లు 'రిగ్రెట్' చూపిస్తున్నాయని, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని ఎంపి లక్ష్మణ్ జిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో, ప్రయాణికుల డిమాండ్‌కు అనుగుణంగా హైదరాబాద్ నుండి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ప్రాంతాలకు అదనపు ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో అదనపు సర్వీసులు నడిపి ప్రస్తుత రైళ్లలో రద్దీని నివారించాలని కోరారు. అదేవిధంగా, శబరిమల యాత్రా సీజన్ ప్రారంభమైనందున అయ్యప్ప భక్తుల రద్దీ దృష్ట్యా, భక్తుల సౌకర్యార్థం కేరళకు కూడా ప్రత్యేక రైళ్ల నడపాలని లక్ష్మ ణ్ విజ్ఞప్తి చేశారు.

ఉత్తర భారతదేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లే భక్తుల రద్దీని తగ్గించేందుకు సికింద్రాబాద్ నుండి అయోధ్యకు నేరుగా రైలు సర్వీసును (వారణాసి, ప్రయాగ్‌రాజ్ మీదుగా అనుసంధానంతో) ప్రారం భించాలని కె.లక్ష్మ ణ్ కోరారు. అదేవిధంగా, బీహార్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్ - దానాపూర్ మధ్య అదనపు రైలును, సికింద్రాబాద్ - గోరఖ్‌పూర్ మధ్య ప్రతిరోజూ నడిచే ప్రత్యేక రైలును ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు, శబరిమల యాత్రా సీజన్‌లో కేరళకు వెళ్లే అయ్యప్ప భక్తులు మరియు ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సికింద్రాబాద్ / చర్లపల్లి / కాచిగూడ నుండి తిరువనంతపురం (త్రివేండ్రం సెంట్రల్) వరకు అదనపు రెగ్యులర్ రైలు సర్వీసును ప్రవేశపెట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ నగర ప్రయాణికుల రవాణా కష్టాలను తీర్చేందుకు పాతబస్తీలోని ఫలక్‌నుమా నుండి లింగంపల్లి మధ్య రోజంతా లీలీగిళీ రైళ్ల ఫ్రీక్వెన్సీని పెంచాలని, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం రద్దీ వేళలతో పాటు నాన్‌పీక్ అవర్స్‌లోనూ తక్కువ విరామంతో రైళ్ల నడపాలని లక్ష్మ ణ్ కోరారు. ఫలక్‌నుమా, యాకుత్ పురా, దబీర్‌పురా, మలక్‌పేట ప్రాంతాల ప్రజలు సికింద్రాబాద్ స్టేషన్‌కు చేరుకుని దూరప్రాంత రైళ్ల అందుకోవడానికి వీలుగా టైమింగ్స్ రూపొందించాలని సూచించారు. అలాగే, నూతనంగా అభివృద్ధి చేసిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు లాస్ట్‌మైల్ కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు సికిందరాబాద్, లింగంపల్లి, ఫలక్‌నుమా, కాచిగూడ స్టేషన్ల నుండి అదనపు ఎంఎంటిఎస్ రైళ్ల నడపడంతోపాటు, రాష్ట్ర ప్రభు త్వంతో సమన్వయం చేసుకుని అప్రోచ్ రోడ్ల అభివృద్ధి, ఆర్టీసీ బస్సులు, ఆటో, ట్యాక్సీ సదు పాయాలను కల్పించాలని కోరారు.వీటితో పాటు, వేగంగా అభివృద్ధి చెందుతున్న రామన్నపేట పట్టణం మరియు పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారుల ప్రయాణ ఇబ్బందులను తొలగించేందుకు రామన్నపేట రైల్వే స్టేషన్‌లో 'నారాయ ణాద్రి ఎక్స్‌ప్రెస్' రైలుకు హాల్ట్ (స్టాపేజ్) కల్పించాలని లక్ష్మ ణ్ విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల డిమాండ్, సాంకేతిక సాధ్యాసాధ్యాలపై సంబంధిత విభాగాలతో తక్షణమే అధ్యయనం నిర్వహించి, అవసరమైన ప్రతిపాదన లను రైల్వే బోర్డు దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆయన దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌ను కోరారు.

కొండగట్టు ఆంజనేయస్వామి చందనోత్సవం, మహాసంప్రోక్షణ.. గవర్నర్ శుక్లాకు ఆహ్వానం

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా మల్యాల మండ లంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న 60 యేళ్లకోసారి జరిగే చందనోత్స వం, మహాసంప్రోక్షణ, నిజరూప దర్శన మహోత్స వాలకు హాజరుకావాల్సిందిగా గవర్నర్ శివప్రతాప్‌శుక్లాను ఆహ్వానించారు. చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రెవెన్యూ, దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి శైలజారామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ ఎం. హను మంతరావు తదితరులు మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొండగట్టు క్షేత్ర పురాణం, ఆలయ ఆవిర్భావం, స్థలపురాణం, ఆధ్యాత్మిక విశిష్టత, చారిత్రక ప్రాశ స్త్యాన్ని గవర్నర్‌కు వారు వివరించారు. 60 యేళ్లకోసారి నిర్వహించే ఈ విశిష్ట ఆధ్యాత్మిక ఉత్స వాల ప్రాధాన్యతను తెలియజేస్తూ, మహోత్స వాల్లో పాల్గొనాల్సిందిగా గవర్నర్‌ను ఆహ్వానించారు.

ప్రపంచ స్థాయికి తెలుగు సినీపరిశ్రమ

ఇండియా జాయ్-2026కు సన్నద్ధం

తెలుగు సినీప్రముఖుల సంపూర్ణ మద్దతు

లక్ష మందికిపైగా సందర్శకులు, 200కుపైగా ప్రదర్శక సంస్థలు, 100 మందికిపైగా అంతర్జాతీయ పెట్టుబడిదారుల రాక

హైదరాబాద్,నవంబరు17,ప్రభాతవార్త: తెలంగాణలో సినీ, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ రంగాలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకు రావడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా డిసెంబరు 7 నుంచి 13

ఆర్.కృష్ణయ్యకు జ్యోతిరావు పూలే పురస్కారం



హైదరాబాద్(రవీంద్రభారతి), నవంబరు 17 ప్రభాతవార్త: రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘ జాతీయాధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను రవీంద్రభారతిలో మంగళవారం సత్కరించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో, సేవాసమ్రాట్ సీల్‌వెల్ కార్పొరేషన్ సిఎండి బండారు సుబ్బారావు, పలు సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో ఆయన్ని సన్మానించారు. మహాత్మా జ్యోతిరావుపూలే స్ఫూర్తి పురస్కారం-2026, నిశబ్ద విప్లవకారుడు బిరుదును ఆయనకు ప్రదా నం చేశారు. ఆర్.కృష్ణయ్య గత 5 దశాబ్దాలుగా 15వేలకుపైగా ఉద్యమాలు చేసి ఉభయ తెలుగురాష్ట్రాలలో 5వేలకుపైగా బిసి, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లు, 1500 పైగా గురుకుల పాఠశాలలు, పేద విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ మంజూరు, స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వే షన్లు, లక్షలాదిమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీచేయించి వారి అభివృద్ధికి ఎంతగానో పాటు పడ్డారని వక్తలు కొనియాడారు. పి.విజయబాబు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సిరికొండ మధు సూదనాచారి విశిష్ట అతిథులు కోలేటి దామో దర్‌గుప్తా, డాక్టర్. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, దైవజ్ఞశర్మ, ఆమని ఆర్.కృష్ణయ్యను సత్కరించారు.

యాదాద్రి ప్లాంట్‌పై సర్కార్ ఫోకస్

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త : తెలంగాణ విద్యుత్ అవసరాలను సమర్థంగా తీర్చే దిశగా రాష్ట్ర సర్కార్ కీలక చర్యలు చేపట్టింది. యాదాద్రి థర్మల్ కేంద్రాన్ని పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ మేరకు మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం 4000 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ భారీ విద్యుత్ ప్రాజెక్టులో ఇప్పటికే నాలుగు యూనిట్లు విజయవంతంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా, ఐదో యూనిట్ కూడా గ్రిడ్‌కు అనుసంధానమైంది. డిసెంబర్‌లో ఐదో యూనిట్ వాణిజ్య ఉత్పత్తి ప్రారంభం కానుంది. మరోవైపు బొగ్గు సరఫరా వ్యవస్థలోని సాంకేతిక సమస్యలను పరిష్కరించి, ఈ రబీ సీజన్‌లో 5 యూనిట్ల ద్వారా పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ ప్లాంట్‌లో ప్రధాన ఉత్పత్తి వ్యవస్థలైన బాయిలర్, టర్బైన్, జనరేటర్‌తో పాటు, బూడిద నిర్వహణ, నీటి సరఫరా వ్యవస్థలు సంతృప్తికరంగా పనిచేస్తున్నాయి. బొగ్గు నిర్వహణ ప్లాంట్‌లోని కొన్ని సాంకేతిక సమస్యలను గుర్తించిన ప్రభుత్వం వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా సింగరేణి నైనీ ద్వారా రోజుకు 3-4 రేకుల బొగ్గును తరలించే ఏర్పాట్లు చేసింది. ఇప్పటివరకు అక్కడి నుంచి 4.26 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గును యాదాద్రికి తరలించారు. అదేవిధంగా వేలం ద్వారా 4.6 లక్షల టన్నుల కొనుగోలుకు ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల నుంచి బొగ్గు రవాణా ప్రారంభమైంది. అంతేకాకుండా కోల్ ఇండియా అనుబంధ సంస్థల నుండి యాదాద్రి రెండు యూనిట్లకు ఏడాదికి 7.71 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు స్టాండింగ్ లింకేజ్ కమిటీ ఆమోదం తెలిపింది.

హౌసింగ్ డిఇఇ చంద్రపాల్ సస్పెన్షన్

ఇండ్ల తనిఖీల విషయం లీక్ చేయడంతో వేటు

హౌజింగ్ ఎండి గౌతమ్ ఉత్తర్వుల జారీ

హైదరాబాద్, నవంబరు17,ప్రభాతవార్త: డబుల్ బెడ్ రూం ఇండ్లలో లబ్ధిదారులు ఉంటున్నారా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు హౌసింగ్ అధికారులు చేపట్టిన ఆకస్మిక తనిఖీల సమాచా రాన్ని లీకు చేసిన హౌసింగ్ కార్పొరేషన్ డిప్యూ టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డీఈఈ) చంద్రపాల్ సస్పెండ్ అయ్యారు. దీనిపై సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి. గౌతమ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లను ఇతరులకు అద్దెకు ఇవ్వడం, విక్రయించడం చేపట్టకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం తనిఖీలు నిర్వహిస్తోంది. భాగ్య నగర్ వాసులు చాలామందికి కొల్లూరులో డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించి నా...అక్కడ ఉండటం లేదని హౌసింగ్ అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే చాలా మందికి నోటీసులు జారీచేశారు. దీనిపై ఆక స్మిక తనిఖీలను మరింత విస్తృతం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఆదివారం పెద్ద ఎత్తున తనిఖీలు చేయడానికి ఉన్నతాధికారులు ప్రణాళిక రూపొందించారు. హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తున్న డీఈఈ చంద్రపాల్ ఈ సమాచారాన్ని ముం దుగానే లబ్ధిదారులకు లీకు చేసినట్టు ప్రచారం ఊపందుకుంది. అధికారక సమాచార గోప్యతను పాటించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించిన ఎండీ సస్పెండ్ చేశారు.

ప్రాజెక్టులకు కాంగ్రెస్ నేతల పేర్లు మారుస్తాం

ఏ ప్రాజెక్టును, ఏ ప్రాంతాన్నీ వదలం: కెటిఆర్



హైదరాబాద్,నవంబరు17,ప్రభాతవార్త: ప్రాజెక్టులు, పథకాలకు పేర్లు మార్చే రాజకీయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపితే, భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న అన్ని ప్రాజెక్టుల పేర్లను మార్చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ఏ ఒక్క ప్రాజెక్టునూ వదిలిపెట్టబోమన్నారు. ఇది కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుకు మాత్రమే పరిమితమైన అంశం కాదన్నారు. రాజీవ్ గాంధీ విమానాశ్రయం, ఇందిరా గాంధీ ఓపెన్ యూనివర్సిటీ, రాజీవ్ సాగర్, ఉప్పల్ స్టేడియం వంటి పేర్లతో పాటు కాంగ్రెస్ నాయకుల పేర్లతో ఉన్న ఇతర సంస్థలు, ప్రాజెక్టుల విషయంలోనూ ఇదే విధానం అనుసరిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల పేర్లతో వ్యక్తిగత రాజకీయ ప్రయోజ నాల కోసం పెట్టిన పేర్లపైనే తమ అభ్యంతరమన్నారు. నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల పేర్లతో తమకు ఎలాంటి పంచాయతీ లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతుల జీవన విధానాన్ని మార్చిన గొప్ప ప్రాజెక్టు అని కేటీఆర్ అన్నారు. దాని పేరు మార్చడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.

మారిస్తే మార్పు రాదు..

అన్నపూర్ణ క్యాంటీన్ పేరును ఇందిరమ్మ క్యాంటీన్గా మార్చినంత మాత్రాన ప్రజల జీవితాల్లో మార్పు రాదని కేటీఆర్ అన్నారు. రేపు ప్రభుత్వం మారితే మళ్లీ పేర్లు మారతాయన్నారు.

పెండింగ్ కేసులపై కలెక్టరేట్‌లో సమీక్ష

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: నిజామాబాద్ జిల్లాలో న్యాయస్థానాల్లో వున్న పెండింగ్ కేసుల విచారణను వేగవంతం చేయడం, జైళ్లలో ఉన్న ఖైదీలకు సంబంధించిన న్యాయపరమైన ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించడపై నిజామాబాద్ జిల్లా కోర్టు డ్యూటీ అధికారులతో సోమవారం కలెక్టరేట్‌లో సమ న్వయ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిభరత లక్షీ ్మ, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సహా ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మీ మాట్లాడుతూ కేసుల విచారణలో కోర్టు డ్యూటీ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. కమిషనర్ సాయిచైతన్య మాట్లాడుతూ సీసీటీన్స్, ఈ ఫోరెన్సిక్ వంటి డిజిటల్ వ్యవస్థలను మరింతగా వాడాల ని సూచించారు. అదనపు డి.సి.పి (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి దుర్గాప్రసాద్ ,ఫ్యామిలీ కోర్టు జడ్జి కె. ఉషా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అధికారుల పదోన్నతులపై కసరత్తు

సీనియార్టీ వివాదాలు, కోర్టు కేసులపై చర్చించిన డిజిపి ఆనంద్ : అడిషనల్ ఎస్పీ, నాన్ క్యాడర్ ఎస్పీలుగా ప్రమోషన్లకు మార్గం సుగమం



హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న పోలీసు అధికారుల పదోన్నతుల ప్రక్రియలో కీలక ముందడుగు పడింది. డీజీపీ ఆనంద్ తన కార్యాలయంలో పదోన్నతులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. సీనియారిటీ వివాదాలు, రిజర్వేషన్ ఆఫ్ రోస్టర్ (ఆర్ఓఆర్), ఖాళీలు, అర్హతలపై నెలకొన్న విభేదాలను పరస్పర అంగీకారంతో పరిష్కరించేందుకు డిజిపి సి.వి. ఆనంద్ చొరవ తీసుకున్నారు. కేసులు, వివాదాల కారణంగా అర్హులైన అధికారులు పదోన్నతులు కోల్పోకూడదనే ఉద్దేశంతో ఏకాభిప్రాయ సాధనకు మంగళవారం డిజిపి తన కార్యాలయంలో 1991, 1995, 1996 బ్యాచ్‌లకు చెందిన సివిల్ ఎస్పైలతో సమావేశం నిర్వహించారు. వరంగల్, హైదరాబాద్ రేంజ్‌లతోపాటు హైదరాబాద్ నగరానికి చెందిన అధికా రులు ఇందులో పాల్గొన్నారు. పదోన్నతుల ప్రక్రియలో ఎదురవుతున్న అభ్యంతరాలు, సీనియారిటీ, రోస్టర్ పాయింట్లు, ఖాళీలు, అర్హతలపై ఈ సమావేశంలో చర్చించారు. తొలిదశలో 54 అదనపు ఎస్పీ పోస్టులు డీఎస్పీ స్థాయి అధికారులకు అదనపు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించేందుకు మొత్తం 54 పోస్టులు తొలిదశలో అందుబాటులో ఉన్నట్టు డిజిపి తెలిపారు. రెండో దశలో 2027 ఆగస్టు నాటికి మరో 34 పోస్టుఉ అ ందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు. ఈ మేరకు 1991, 1995, 1996 బ్యాచ్‌లకు సంబంధించి పదోన్నతి ప్యానళ్లను సిద్ధం చేశా రు. గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 74 ప్రకారం పదోన్నతుల ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా, సీనియారిటీపై కొందరు అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో వివాదాలు తలెత్తాయి. కమిటీ నివేదిక, ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలను ప్రస్తుత సమావేశంలో సమీక్షి ంచారు. 12 ఎస్పీ (నాన్ క్యాడర్) పోస్టుల పదోన్నతులకి చర్యలుప్రస్తుతం 12 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టుల విషయంలో ఎలాంటి న్యాయప రమైన వివాదాలు, కోర్టు కేసులు లేనందున వాటిని తక్షణమే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు డిజిపి తెలిపారు. వీటితోపాటు ప్యానల్ ఇయర్‌లో మరో 10 నాన్ క్యాడర్ ఎస్పీ పోస్టులు కేటాయించనున్నట్లు ఆయన వివరించారు. దీనిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో కుదిరిన ఏకాభిప్రాయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని డిజిపి ఆనంద్ అభయమిచ్చారు. సీనియారిటీ వివాదాలు, కోర్టు కేసులు దీర్ఘకా లం కొనసాగితే చివరకు అందరికీ నష్టం జరుగుతుందన్నారు. ముఖ్యంగా పదవీ విరమణకు చేరువలో ఉన్న అధికారులు పదో న్నతుల అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి అధికారికి న్యాయం జరగాలన్నదే పోలీసు శాఖ ఉద్దేశమన్నారు. సమావేశంలో మహిళా భద్రతా విభాగం డిజి సౌమ్య మిశ్రా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ మహేశ్ మహేష్ భగవత్, అదనపు డిజిలు (శాంతిభద్రతలు) అకున్ సబర్వాల్, (ఇంటెలిజెన్స్) విజయ్‌కుమార్, ఐజీలు షానవాజ్ ఖాసీం (పర్సనల్, మల్టీజోన్ 2), కార్తికేయ (మల్టీజోన్1), జాయింట్ డైరెక్టర్ రోడ్డు సేఫ్టీ జోయల్ డేవిస్, జాయింట్ పోలీస్ కమిషనర్ చందనా దీప్తి, డిఐజిలు నారాయణ నాయక్, ఎల్ ఎస్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ సంస్థలపై రెరా కొరడా

పలు కంపెనీలకు జరిమానా

హైదరాబాద్, నవంబరు17,ప్రభాతవార్త : నిబంధనలు ఉల్లంఘించిన పలు రియల్ ఎస్టేట్ సంస్థలకు రెరా అధికారులు జరిమానా విధించారు. సనాలి ఐటీ పార్క్ష సంస్థకు రూ.25 లక్షల జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని 30 రోజుల్లోగా చెల్లించాలని ఆదేశించింది. మంచిరేవులలోని రెరా నమోదు లేని 'సనాలి ది ఎడ్జ్' ప్రాజెక్టుకు సంబంధించి ప్రకటనలు, ప్రచారం, బుకింగ్‌లు, విక్రయాలను తక్షణమే నిలిపివేయాలని, రెరా నమోదు పొందే వరకు ఎలాంటి విక్రయ కార్యకలాపాలు చేపట్టరాదని స్పష్టం చేసింది. ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం వల్ల కొనుగోలుదారు బుకింగ్‌ను రద్దు చేసుకున్నప్పటికీ, నగదు తిరిగి చెల్లిస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడంతో కొనుగోలుదారు చెల్లించిన రూ.17 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని శ్రీ ఆదిత్య స్కేర్స్ సంస్థను రెరా ఆదేశించింది. నిర్దిష్ట వ్యవధిలో నిర్మాణం పూర్తి చేయకపోవడంతో కొనుగోలుదారు చెల్లించిన రూ.41.85 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని త్రిపుర కన్ స్ట్రక్షన్స్ సంస్థకు రెరా ఆదేశాలు జారీ చేసింది. సకాలంలో ప్రాజెక్టు పూర్తి చేయని వాసవి రియల్టర్స్ సంస్థకు జరిమానా విధించింది. కొనుగోలుదారు చెల్లించిన 49.50 లక్షలపై 2025 ఫిబ్రవరి 7 నుంచి ప్లాట్‌ను అప్పగించే వరకు సంవత్సరానికి 10.85 శాతం వడ్డీ చెల్లించాలని ఆదేశించింది. ఎస్‌వీఎం ఆదిత్య హోమ్స్ సంస్థ కొనుగోలుదారు చెల్లించిన రూ.27.16 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. మియాపూర్‌లోని అరైన్ ఎమరాల్డ్ ప్రాజెక్టులో ప్లాట్ నంబర్ 502ను కొనుగోలుదారుకు తక్షణమే అప్పగించాలని అరైన్ ఇన్‌ఫ్రా సంస్థను ఆదేశించింది. ఒప్పందం ప్రకారం ప్లాట్ రిజిస్ట్రేషన్ పూర్తి చేయకపోవడం, కొనుగోలుదారుకు స్థలాన్ని అప్పగించక పోవడం, నగదు తిరిగి చెల్లిస్తామని చెక్కులు జారీ చేసినప్పటికీ చెల్లించకపోవడంతో బీవీఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు జరిమానా విధించిందిన రెరా కొనుగోలుదారు చెల్లించిన రూ.7 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది. ఇంటి కొనుగోలుదారుల నుంచి భారీ మొత్తంలో అడ్వాన్స్‌లు వసూలు చేసినప్పటికీ, ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా పూర్తిగా నిలిపివేయడం, ఒప్పందం ప్రకారం ప్లాట్‌లను అప్పగించక పోవడాన్ని తెలంగాణ రెరా తీవ్రంగా పరిగణించింది. ఈ నేపథ్యంలో భువంతేజ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ కొనుగోలుదారులకు రూ.26 లక్షలను వడ్డీతో సహా తిరిగి చెల్లించాలని ఆదేశించింది.

జరిమానా వివరాలు

వాసవి రియల్టర్స్- రూ.49.50 లక్షలు, త్రిపుర కన్‌స్ట్రక్షన్స్- రూ.41.85 లక్షలు,ఎస్‌వీఎం ఆదిత్య హోమ్స్-రూ.27.16 లక్షలు,భువంతేజ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్-రూ.26 లక్షలు,సనాలి ఐటీ పార్క్ష-రూ. 25 లక్షలు, శ్రీ ఆదిత్య స్కేర్స్-రూ. 17 లక్షలు,బీవీఆర్ ఇన్‌ఫ్రా డెవలపర్స్-రూ. 7 లక్షలు చొప్పున జరిమానా విధించింది. ఆదేశాలను పాటించకపోతే, రెరా చట్టం, 2016లోని సెక్షన్ 63 ప్రకారం అదనపు జరిమానాలు విధించాల్సి వస్తుందని సంబంధిత నిర్మాణ సంస్థలను అథారిటీ హెచ్చరించింది

తీరానికి దూసుకుని వస్తున్న అక్వాన్ తుపాను

నేడు తీవ్రతుఫాన్‌గా మారే అవకాశం

ఎపిలోని పలు జిల్లాలకు భారీ వర్ష సూచన

శుక్రవారం నెల్లూరు-తుని మధ్య తీరం దాటుతుందని అంచనా

ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమగోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో తీరప్రాంతాలకు ముంపు ప్రమాదం

అమరావతి, నవంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి: బంగాళా ఖాతంలో శక్తివంతమైన మరో తుపాను తీరం వైపు దూసుకొస్తోంది.మంగళవారం సాయం త్రం తరువాత తీవ్ర తుపానుగా మారనున్న అక్వాన్, శుక్రవారం నెల్లూరు- తుని మధ్య తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. ఈనెల 19, 20 తేదీల్లో ఇది రాష్ట్రంపై విరుచుకుపడుతుందని భారత వాతావరణశాఖ హెచ్చరిస్తోంది. ఆ 2 రోజులు అప్రమత్తంగా ఉండాలంటున్న ప్రభుత్వ యంత్రాంగం, తుపానును ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టింది. దక్షిణ, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అక్వాన్ తుపాను కేంద్రీకృతమై ఉంది. గత 6 గంటలుగా 3 కి.మీ. వేగంతో ఉత్తరవాయవ్య దిశగా కదులుతోంది. ప్రస్తుతం ఇది చెన్నైకి 610 కి.మీ., మచిలీపట్నానికి 660 కి.మీ., విశాఖకు 670 కి.మీ., గోపాల్‌పూర్ (ఒడిశా)కు 790 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉంది. సాయంత్రానికి బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా, ఎల్లుండి ఉదయానికి అతి తీవ్ర తుపాను గా మరింత బలపడే అవకాశం ఉంది. తీరాన్ని దాటే సమయంలో గంటకు 120130 కి.మీ. వేగంతో, గరిష్ఠంగా 145 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది. తుపాను ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుపాను దిశ, గమనం, వేగాన్ని వెదర్ డాప్లర్ రాదార్లు నిరంతరం పర్యవేక్షి స్తున్నాయి. అతి తీవ్ర తుపానుగా రూపాంతరం చెందనున్న అక్వాన్, రాష్ట్రంపై విరుచుకుపడ నుందని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తు న్నారు. ముఖ్యంగా ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు తీవ్ర ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. తుపాను ప్రభావంతో కోస్తాంధ్రలో బుధవారం నుంచి అక్కడక్కడ భారీ వర్షాలు కురవనున్నాయి. గురు, శుక్రవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఏలూరు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కోనసీమ, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ బలమైన ఈదురుగాలులతో కూడిన అత్యంత భారీ వర్షాలు కురవొచ్చని వాతావరణ విభాగం అంచనా వేస్తోంది. విజయనగరం, విశాఖ, అనకాపల్లి, గుంటూరు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికా రులు చెబుతున్నారు. శ్రీకాకుళం, పార్వతీ పురం మన్యం, అల్లూరి సీతారామ రాజు, పోలవరం, ఎన్టీఆర్, పల్నాడు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ రెండు రోజులు పలుచోట్ల 21 సెం.మీ. మించి వర్షం కురిసే అవకాశం ఉంది.అక్వాన్ తుపాను రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపనుం దన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం, అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. తుపాను పరిస్థితులు ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉం డాలని జిల్లా యంత్రాం గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశిం చారు. పరిస్థితిని ఎప్పట ికప్పుడు అంచనా వేస్తూ తగిన జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. ప్రభావిత ప్రాంతాలకు ముందుగానే ఎన్‌డీ ఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను పం పాలని సీఎం స్పష్టం చేశారు. అక్వాన్ తుపాను ప్రభావంతో రేపటి నుంచి రాష్ట్రంలో వర్షాలకు అవకాశం ఉంది. రేపు కోస్తాంధ్ర, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికా రులు తెలిపారు. ఉత్తర తమిళనాడు, పుదుచ్చే రిలలో భారీ నుంచి అతి భారీ వర్షాలకు అవకాశం ఉందన్నారు. ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర, యానాంలో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 20, 21 తేదీల్లో తెలంగాణలో భారీ వర్షాలకు అవకాశం ఉందన్నారు. తుపాను తీరం దాటే సమయంలో అలలు 12 మీటర్లు ఎగ సిపడే అవకాశం ఉందని చెప్పారు. ప్రకాశం, బా పట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో తీరప్రాంతాలకు ముంపు ప్రమాదం ఉందన్నారు.

పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో కేంద్రీకృతమై అక్వాన్ తుపాన్ పశ్చిమ మధ్య బంగాళా ఖాతం లోని అక్వాన్ తుపాన్ గడిచిన మూడు గంటల్లో స్థిరంగా కేంద్రీకృతమై ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థమేనేజింగ్ డైరెక్టర్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సిఇఒ ప్రఖర్ జైన్ మంగళ వారం రాత్రి తెలిపారు. ఇది ఉత్తరవాయవ్య దిశగా కదులుతూ పశ్చిమమధ్య బంగాళాఖాతంలో రేపు ఉదయానికి తీవ్ర తుపానుగా.. బలపడ నుందని వెల్లడించారు. ఇది వాయవ్య దిశగా పయనిస్తూ గురువారం సాయంత్రానికి మరింత బలపడి అతి తీవ్రతుపానుగా మారే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతానికి ఇది చెన్నైకి 590 కి.మీ, మచిలీపట్నానికి 650 కి.మీ, విశాఖ పట్నానికి 650 కి.మీ, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 780 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో గురు, శుక్రవారాల్లో కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు, అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రైతులు వ్యవసాయ పను ల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రేపు సాయంత్రం నుంచి కోస్తా తీరం వెంబడి గంటకు 100110 కిమీ వేగంతో ఈదురుగాలులు, ఎల్లుండి నుంచి తీరం దాటే వరకు గంటకు 120 130 కి.మీ, గరిష్ఠంగా 145 కి.మీ వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. ఆర్టీజిఎస్ విపత్తుల నిర్వహణ సంస్థ సమన్వ యంతో తుపాన్ పయనాన్ని నిరంతరం పర్య వేక్షిస్తూ ఎప్పటికప్పుడూ జిల్లా యంత్రాంగానికి తగిన సూచనలు జారీ చేస్తున్నామన్నారు.

డంప్ స్వాధీనం

చర్ల, నవంబరు 17 ప్రభాతవార్త: భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టు ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. లొంగి పోయిన మావోయిస్టులు అందించిన విశ్వసనీయ సమాచారంతో నవంబరు 16న చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, బాంబ్ డిస్పోజల్ బృందం కలిసి తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహ ద్దులోని పూజారి కాంకేర్ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టారు. ఈ తని ఖీల్లో సిపిఐ మావోయిస్టు పార్టీ పిఎల్‌జిఎ బెటాలియన్‌కు చెందిన మూడు రహస్య డంపు లను గుర్తించారు. వాటిలో సింథటిక్ వాటర్ ట్యాంక్ డ్రమ్స్‌లో దాచిన మొత్తం 280 బిజిఎల్ షెల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

2025లో దాచిన ఆయుధ సామగ్రి:

2025 ప్రారంభంలో పిఎల్‌జిఎ బెటాలియన్ వికేంద్రీకరణ సమయంలో మొదటి కంపెనీకి చెందిన ఈ షెల్స్‌నుభవిష్యత్తు అవసరాలకోసం అడవిలో దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తిం చారు. మావోయిస్టు కార్యక లాపాలు తిరిగి పుంజుకు న్నప్పుడు వీటిని ఉపయోగిం చాలనే ఉద్దేశంతో డంపులు ఏర్పాటు చేసినట్లు పోలీసుల పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు నగదు రివా ర్డులు, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి, ఉపాధి రుణాలు, ఆరోగ్య కార్డులు, నైపుణ్య శిక్షణ వంటి కల్పిస్తున్నట్లు పోలీ సులుతెలిపారు.

గుజరాత్ పారిశ్రామికవేత్తలకు తెలంగాణ ఆహ్వానం

దక్షిణాదిలో రెండో వ్యాపార కేంద్రంగా హైదరాబాద్

రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టీకరణ

హైదరాబాద్,నవంబరు17,ప్రభాతవార్త: గుజరాత్ పారిశ్రామికవేత్తలు తమ వ్యాపార కార్యకలాపాలను తెలంగాణకు విస్తరించి, హైదరాబాద్‌ను దక్షిణ భారతదేశంలో రెండో ప్రధాన వ్యాపార కేంద్రంగా మలచుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, అధునాతన తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఏరోస్పేస్, రక్షణ, ఐటీ, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగాల్లో తెలంగాణలో అపార పెట్టుబడి అవకాశాలున్నా యని చెప్పారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సన్నాహాల్లో భాగంగా ఫిక్కీతో కలిసి మంగళవారం నాడు అహ్మదాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మంత్రి పారిశ్రామికవేత్తలు, వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగించారు.గుజరాత్ నుంచి పెట్టుబడులను తరలించుకురావడం తెలంగాణ ఉద్దేశం కాదని, ఇక్కడి వ్యాపారాలను మరింత విస్తరించుకునేందుకు కొత్త అవకాశాలు కల్పిం చడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. 'గుజ రాత్ నుంచి ఒక

ఆట



ఎఎఫ్‌సి ఆసియా కప్‌లో పాలస్తీనాను 4-1తో

ఓడించిన భారత్

కౌలాలంపూర్: గ్రూప్ దశలో మంగళవారం జరిగిన మూడో మ్యాచ్‌లో పాలస్తీనాను 4-1 తేడాతో ఓడించిన భారత్, 2027 ఏఎఫ్‌సి అండర్17 ఆసియా కప్‌కు అర్హత సాధించేందుకు మరింత చేరువైంది. సింగపూర్, గ్వామ్‌లపై విజయాల తర్వాత బ్లూ కోల్ట్స్‌కు ఇది వరుసగా మూడో విజయం. ప్రస్తుతం వారు తొమ్మిది పాయింట్లతో గ్రూప్ ఇ లో అగ్రస్థానంలో పటిష్టంగా నిలిచారు. మలేషియాలోని కౌలాలంపూర్‌లో ఉన్న కౌలాలంపూర్ ఫుట్‌బాల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్, స్కోరు 1-1తో సమంగా ఉన్నప్పుడు, కుండపోత వర్షం కారణంగా హాఫ్‌టైమ్‌లో ఒక గంట పాటు నిలిపివేయబడింది. తొలి ఏడు నిమిషాల్లోనే భారత ఆటగాడు కమ్‌గౌహావో డౌంగెల్ తన జట్టుకు ఆధిక్యాన్ని అందించగా, పాలస్తీనా ఆటగాడు యాజాన్ స్కోరును సమం చేశాడు. అయితే, ఈ రెండు గోల్స్ మధ్య 10వ నిమిషంలో భారత ఆటగాడు రాజ్ వాహెంగ్‌బామ్‌పై పాలస్తీనా ఆటగాడు మహమ్మద్ జమ్మోర్ రెడ్ కార్డ్ తప్పిదానికి పాల్పడటంతో, పాలస్తీనా జట్టు 10 మంది ఆటగాళ్లకే పరిమితమైంది. ప్రతికూల వాతావరణం కారణంగా సుదీర్ఘ జాప్యం తర్వాత, ముకుందో నింగ్‌థౌజమ్, కెప్టెన్ దల్లాల్‌మువాన్ గాంగ్టే మరియు జోరమ్‌దింతరల ద్వారా భారత్ మరో మూడు గోల్స్ సాధించింది. మెహ్రాజుద్దీన్‌వాడూ శిక్షణలో ఉన్న ఈ జట్టు, తమ చివరి మ్యాచ్‌లో నవంబర్ 20న ఆతిథ్య మలేషియాతో తలపడనుంది.



వరల్డ్ పారా టిటి ఛాంపియన్‌షిప్‌లో

భారత్‌కు తొలిపతకం

థాయ్‌లాండ్: మంగళవారం థాయ్‌లాండ్‌లోని పట్టాయాలో జరిగిన ఐటిటిఎఫ్ ప్రపంచ పారా టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2026లో భారతదేశానికి మొట్టమొదటి పతకాన్ని సోనాల్బెన్ పటేల్ ఖరారు చేశారు. భారత ప్యాడ్లర్ బ్రెజిల్‌కు చెందిన థాయిస్ ఫ్రాగా సెవెరోపై వరుస గేమ్‌లలో 11-9, 11-4, 11-5తో విజయం సాధించి, మహిళల సింగిల్స్ క్లాస్ 3 సెమీఫైనల్స్‌లో తన స్థానాన్ని ఖాయం చేసుకుంది. దీంతో ఆమె తన తొలి ప్రపంచ పతకాన్ని ఖరారు చేసుకుంది. బుధవారం జరిగే ఫైనల్‌లో స్థానం కోసం ఇటలీకి చెందిన పారిస్ పారాలింపిక్ పతక విజేత కార్లోట్టా రగజ్జినీతో తలపడనుంది. ఆమె తన ప్రచారాన్ని ప్రారంభించడానికి ముందు జరిగిన ప్రీక్వార్టర్ ఫైనల్‌లో దక్షిణ కొరియాకు చెందిన రెండుసార్లు ఆసియా గేమ్స్ పతక విజేత లీ మి గ్యును 12-10, 4-11, 9-11, 11-9, 11-7తో ఓడించింది. ఇదిలా ఉండగా, ఇదే రోజు మరో మ్యాచ్‌లో టోక్యో పారాలింపిక్ పతక విజేత భారత్‌కు షట్లర్ భావినా పటేల్, చైనాకు చెందిన బియాన్ జాంగ్ చేతిలో 0-3 తేడాతో (8-11, 7-11, 8-11 తేడాతో ఓటమి పాలై మహిళల సింగిల్స్ క్లాస్ 45 క్వార్టర్ ఫైనల్ నుండి నిష్క్రమించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో శుభమ్ వాధ్వా, మహిళల సింగిల్స్‌లో బేబీ సహానా రవి రౌండ్ ఆఫ్ 16లో ఓటమితో టోర్నమెంట్ నుండి నిష్క్రమించారు.

హాంగ్‌కాంగ్ సూపర్:

మెయిన్ డ్రాకు ధ్రువ్-రాధిక

తొలి రౌండ్ సత్విక్-చిరాగ్ విజయం





కౌలూన్ (హాంగ్‌కాంగ్): భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ ధ్రువ్ కపిల, రాధిక శర్మ మంగళవారం ఇక్కడ తమ స్థానిక ప్రత్యర్థులపై స్ట్రెయిట్ గేమ్‌లో విజయం సాధించి హాంగ్ కాంగ్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మెయిన్ డ్రాకు చేరుకున్నారు. ధ్రువ్ మరియు రాధిక కేవలం 36 నిమిషాల్లోనే హాంకాంగ్‌కు చెందిన యింగ్ కిట్ చెంగ్ మరియు యుయెట్ యీ ల్యాంగ్‌లను 21-17 21-17 తేడాతో ఓడించారు. ఆ తర్వాత ఐదవ సీడ్ అయిన భారత స్టార్ పురుషుల డబుల్స్ జోడీ సత్విక్‌సైరాజ్ రంకిరెడ్డి మరియు చిరాగ్ శెట్టి, తమ తొలి రౌండ్ మ్యాచ్‌లో చైనీస్ తైపీకి చెందిన ఝేహుయ్ లీ మరియు పోహసువాన్ యాంగ్‌లను 15-21, 21-17, 28-26 తేడాతో ఓడించారు. ప్రపంచ నంబర్ 15 లీ యాంగ్‌తో జరిగిన హోరాహోరీ పోరులో, తొలి గేమ్ 14-14తో సమంగా ఉంది. అయితే, చైనీస్ తైపీకి చెందిన ఈ జోడీ తర్వాతి ఎనిమిది పాయింట్లలో ఏడింటిని గెలుచుకుని ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక భారత ఆటగాడు లక్ష్య సేన్ కూడా ఈ సీజన్‌లో వరుసగా తన మూడవ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఈ 25 ఏళ్ల ఈ ఆటగాడు ఇటీవల హైలో ఓపెన్ మరియు కుమామోటో మాస్టర్స్ జపాన్‌లలో వరుసగా టైటిళ్లను గెలుచుకున్నాడు.

ఇక న్యూజిలాండ్‌తో కీలక టెస్ట్

ఈ సిరీస్ గెలిస్తే భారత్‌కు డబ్ల్యుటిసి ఫైనల్స్ ఆశలు సజీవం



న్యూఢిల్లీ: న్యూజిలాండ్ పర్యటనలో టీ20, వన్డే సిరీస్ గెలిచిన భారత జట్టు ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27లో భాగంగా న్యూజిలాండ్‌తో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. ఈ నెల 19 నుంచి వెల్లింగ్టన్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్త్ దక్కించుకోవాలంటే ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు అత్యంత కీలకం. ఈ సిరీస్ గెలిస్తేనే భారత్‌కు ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంటాయి. ఈ క్రమంలోనే ఈ సిరీస్‌కు టీమిండియా అత్యంత ప్రాధాన్యతను ఇచ్చింది. ప్రత్యేక ప్రాక్టీస్ క్యాంప్‌తో సన్నదమైంది. అయితే తుది జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. 4 పేసర్లు, 7 బ్యాటర్లుతో బరిలోకి దిగాలని టీమిండియా నిర్ణయించింది. దాంతో తుది జట్టులో చోటు దక్కించుకునే ఆటగాళ్లు ఎవరా? అనేది చర్చనీయాంశమైంది. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ ఓపెనర్లుగా ఆడనుండగా, దేవదత్ పడిక్కల్ ఫస్ట్ డౌన్‌లో బరిలోకి దిగనున్నాడు. అయితే అతనికి సాయి సుదర్శన్ నుంచి పోటీ నెలకొంది. కానీ సాయి గైర్హాజరీలో పడిక్కల్ ఇటీవల మ్యాచ్‌లోన అద్భుతంగా రాణించాడు. సాయి కూడా ఫామ్‌లో ఉన్నప్పటికీ పడిక్కల్‌ను ఆడించే అవకాశం ఉంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో ఆడనుండగా, గాయం నుంచి కోలుకున్న రిషభ్ పంత్ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయనున్నాడు. ఎక్స్‌ట్రా బ్యాటర్‌గా ధ్రువ్ జురెల్ ఆడనుండగా, స్పిన్ ఆల్‌రౌండర్‌గా రవీంద్ర జడేజా బరిలోకి దిగనున్నాడు. అన్షూల్ కాంబోజ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ పేసర్లుగా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అయితే హార్డ్ హిట్ బౌలర్‌కు ప్రాధాన్యతనిస్తున్న నేపథ్యంలో ప్రసిధ్ కృష్ణ హార్డ్ హిట్ బౌలర్ అయినప్పటికీ, గుర్నూర్ బ్రార్ వన్డే సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేశాడు. ఒకవేళ గుర్నూర్ బ్రార్‌ను ఆడించాలనుకుంటే ప్రసిధ్ కృష్ణ బెంచ్‌కే పరిమితమయ్యే వీలుంది. ఆకాష్ దీప్‌ను తీసుకోవాలనుకుంటే సిరాజ్‌కు ఉద్వాసన తప్పదు. పేస్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్‌కు కూడా చోటు దక్కే అవకాశాలు లేవు. నలుగురు స్పెషలిస్ట్ పేసర్లు కావాలని చెప్పిన నేపథ్యంలో నితీష్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఎక్స్‌ట్రా పేస్ ఆప్షన్ కావాలనుకుంటే ధ్రువ్ జురెల్ స్థానంలో నితీష్ ఆడించవచ్చు. వాషింగ్టన్ సుందర్ కూడా బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశాలు ఉన్నాయి.



మహిళల ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీ..

సూపర్ సిక్స్‌కు పాకిస్థాన్

51 పరుగుల తేడాతో జింబాబ్వే ఓటమి

అజ్మాన్: ఐసీసీ మహిళల ఎమర్జింగ్ నేషన్స్ ట్రోఫీ-2026, 14వ మ్యాచ్‌లో, కెప్టెన్ మునీబా అలీ కీలక అర్ధశతకం, దానికి తోడు నష్రా సంధు 3 వికెట్ల ప్రదర్శనతో పాకిస్థాన్ జింబాబ్వేపై 51 పరుగుల భారీ విజయాన్ని నమోదు చేసింది. జింబాబ్వే కెప్టెన్ జోసెఫిన్ న్కోమో మొదట ఫీల్డింగ్ చేయాలన్న నిర్ణయం బెడిసికొట్టింది. ఫామ్‌లో ఉన్న అయేషా జాఫర్, కెప్టెన్ మునీబాల మధ్య మూడో వికెట్‌కు పునాది వేసిన భాగస్వామ్యంతో గ్రీన్ షర్ట్స్ తమ 20 ఓవర్లలో 150/6 భారీ స్కోరును నమోదు చేసింది. బ్యాటింగ్ పవర్‌ప్లేలోనే కేవలం 35 పరుగులకే తమ ఓపెనర్లు సదాఫ్ షమాస్ (7) మరియు షవాల్ జుల్ఫికర్ (16) ఇద్దరినీ పాక్ కోల్పోయింది. ఆరంభంలో అయేషా కెప్టెన్ మునీబాతో కలిసి 68 పరుగులు జోడించి పాకిస్థాన్‌కు అనుకూలంగా మ్యాచ్‌ను మలుపు తిప్పింది. అయితే ఆయేషా 42 పరుగులు చేసి 15వ ఓవర్‌లో ఒలిందర్ చారే బౌలింగ్‌లో అవుటయ్యింది. తర్వాత మునీబా (51), ఐమాన్ ఫాతిమా(16)తో కలిసి నాలుగో వికెట్‌కు 37 పరుగులు చేసి ఇద్దరూ వరుస ఓవర్లలో అవుటయ్యారు. జింబాబ్వే బౌలర్లలో క్రిస్టీన్ ముటాసా 2, నోమ్వెలో సిబాండా, చారే చెరో వికెట్ పడగొట్టారు. ఇక 151 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, జింబాబ్వే తమకు కేటాయించిన ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 99 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో ఆ జట్టు ఘోర పరాజయాన్ని చవిచూసింది. 10 జట్ల ఈ టోర్నమెంట్‌లో వారికి ఇది రెండో ఓటమి. జింబాబ్వే తరఫున చిపో ముగేరితిరిపానో (31) టాప్ స్కోరర్‌గా నిలవగా, చిడ్జా ధురురు (17), న్యాషా గ్వాన్‌జురా (15), కెలిస్ నధ్లోవు (14), కెప్టెన్ న్కోమో (13) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు.

బ్యాంకింగ్ ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సేవలకు తీవ్ర అంతరాయం



వాషింగ్టన్, నవంబరు 17: అమెరికాలోని పలు దిగ్గజ బ్యాంకుల ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ సేవలకు సోమవారం భారీగా అంతరాయం ఏర్పడింది. జెపి మోర్గాన్ ఛేజ్ సిస్టమ్స్‌లో తలెత్తిన సాఫ్ట్‌వేర్ లోపం కారణంగా ఈ సమస్య ఉత్పన్న మైంది. దీంతో లావాదేవీలు నిలిచిపోయి వేలాది మంది ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ న్నారు. అయితే ఇది ఎలాంటి సైబర్ దాడి కాదని, అంతర్గత సాంకేతిక సమస్యేనని బ్యాంకింగ్ వర్గాలు స్పష్టం చేశాయి. సోమవారం మధ్యాహ్నాం వేళ జెపి మోర్గాన్ ఛేజ్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, వెల్స్ ఫార్గో, యూఎస్ బ్యాంక్, క్యాపిటల్ వన్, ట్రూయిస్ట్ వంటి ప్రముఖ బ్యాంకుల ఖాతాదారులకు ఆన్‌లైన్ సేవలు అందుబాటులో లేకుండా పోయాయి. నెట్ బ్యాంకింగ్, మొబైల్ యాప్‌లలోకి లాగిన్ కావడం, అకౌంట్ బ్యాలెన్స్ చూసుకోవడం, వైర్ బదిలీలు చేయడం వంటి సేవలు నిలిచిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఎటిఎంలు, బ్రాంచ్ సేవలపైనా దీని ప్రభావం పడింది. ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ జెల్లేళి ద్వారా జరిగే లావాదేవీల్లోనూ తీవ్ర జాప్యం చోటుచేసుకుంది. సేవల్లో అంతరాయంపై అవుటేజ్ ట్రాకింగ్ వెబ్‌సైట్ డౌన్‌డిటెక్టర్‌లో వేలాది మంది ఫిర్యాదులు నమోదు చేశారు. ఒక్క జెపి మోర్గాన్ ఛేజ్ బ్యాంక్‌పైనే దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. ఇతర బ్యాంకుల సేవలపైనా గణనీయమైన స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. లావాదేవీలు జరిపే సమయంలో సర్వీసెస్ టెంపరరీలీ అన్‌అవైలబుల్ అనే ఎర్రర్ మెసేజ్‌లు దర్శనమిచ్చినట్లు కస్టమర్లు పేర్కొన్నారు. ఈ అంతరాయంపై జెపి మోర్గాన్ ఛేజ్ స్పందిస్తూ వివరణ ఇచ్చింది. తమ అంతర్గత హార్డ్‌వేర్ వ్యవస్థల్లో ఏర్పడిన సాఫ్ట్‌వేర్ బగ్ వల్లే లావాదేవీల ప్రాసెసింగ్ నెమ్మదించిందని తెలిపింది. ఇది బ్యాంకింగ్ వ్యవస్థ వైఫల్యం కాదని, సైబర్ దాడికి ఎలాంటి ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. ఛేజ్ బ్యాంకుతో లావాదేవీలు ముడిపడి ఉన్న కారణంగానే ఇతర బ్యాంకుల సేవలపైనా ప్రభావం పడిందని వెల్లడించింది.

ఖాతాదారుల నగదు, ఖాతాలు పూర్తిగా సురక్షి తంగా ఉన్నాయని భరోసా ఇచ్చింది. సాంకేతిక లోపాన్ని సరిదిద్దేందుకు ఇంజనీరింగ్ బృందాలు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టడంతో మంగళ వారం ఉదయానికి బ్యాంకింగ్ సేవలు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. కాగా, ఇదే సమ యంలో యునైటెడ్ ఎయిర్‌లైన్స్ పైలట్లకు సంబం ధించిన వెయిట్‌అండ్‌బ్యాలెన్స్ డేటా సిస్టమ్‌లోనూ స్వల్ప సాంకేతికలోపం తలెత్తి వెంటనే పరిష్కార మైంది. అమెరికాలో ఇటీవల కాలంలో ఫెడరల్ ఏవియేషన్, మైక్రోసాఫ్ట్ వ్యవస్థల్లో ఇలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తిన నేపథ్యంలో బ్యాంకింగ్ సేవలకూ అంతరాయం కలగడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం లావాదేవీలు యథావిధిగా కొనసాగుతుండటంతో వినియోగదారులు ఊపిరి పీల్చుకున్నారు.

స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ చేయాల్సిందే

టాటాసన్స్‌కు ఆర్బీఐ లేఖ

ముంబయి, నవంబరు 17: టాటా గ్రూపునకు చెందిన ప్రధాన హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్‌కు రిజర్వ్‌బ్యాంకు మరోసారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అప్పర్‌లేయర్ నాన్‌బ్యాంకింగ్ ఫైనాన్షి యల్ కంపెనీలకు (ఎన్‌బిఎఫ్‌సి) వర్తించే అన్ని నిబంధనలను పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. అందులో స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్టింగ్ నిబంధన కూడా తప్పనిసరి అని తేల్చిచెప్పింది. ఈ మేరకు టాటా సన్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌కు ఆర్‌బిఐ ఒక లేఖ జారీచేసింది. గత నెలలో టాటా సన్స్ రెగ్యులేటరీ మార్గదర్శకాలను కోరుతూ రాసిన లేఖకు సమాధానంగా ఆర్‌బిఐ ఈ ఆదేశాలు ఇచ్చింది. టాటాసన్స్ నిర్దిష్ట నిబంధనలపై ఎలాంటి స్పష్టత కోరకపోయినప్పటికీ, ఆలేఖ స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అంశానికి సంబంధించిన చర్చలతో ముడిపడి ఉన్నట్లు ఆర్‌బిఐ పేర్కొంది. అప్పర్ లేయర్ ఎన్‌బిఎఫ్‌సిలకు వర్తించే ప్రస్తుత నిబంధ నలు, మార్గదర్శకాలు, ఆదేశాలన్నింటినీ తప్ప కుండా అనుసరించాలని సూచించింది. ఈ నెలాఖ రులో టాటా సన్స్ బోర్డు సమావేశం జరగనున్న నేపథ్యంలో ఆర్‌బిఐ నుంచి ఈ స్పందన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. గత సెప్టెంబరులో కోర్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీగా తన రిజిస్ట్రేషన్‌ను స్వచ్ఛందంగా రద్దు చేసుకోవాలంటూ టాటా సన్స్ పెట్టుకున్న దరఖాస్తును ఆర్‌బీఐ తిరస్కరించింది. రుణాలన్నింటినీ పూర్తిగా తీర్చివేసినందున తమకు ఎన్‌బిఎఫ్‌సి నిబంధనలు వర్తించవని టాటా సన్స్ వాదించింది. అయినప్పటికీ ఆ విజ్ఞప్తిని తోసి పుచ్చిన నియంత్రణ సంస్థ ప్రస్తుత ఫ్రేమ్‌వర్క్‌కు కట్టుబడి ఉండాల్సిందేనని ఆదేశించింది.

లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ



ముంబయి,నవంబరు 17: ముడి చమురు ధరల తగ్గుదల, విదేశీ సంస్థాగత పెట్టుబడుల కొనుగోళ్లు, రూపాయి బలోపేతం, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం స్వల్ప లాభాలతో ముగిశాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్ల ప్రధాన సూచీలు వరుసగా రెండో ట్రేడింగ్ సెషన్‌లోనూ లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 92 డాలర్ల స్థాయికి తగ్గడం మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చింది. ప్రపంచవ్యాప్తంగా చమురు సరఫరా మిగులు ఉండొచ్చన్న అంచనాలతో ధరలు తగ్గాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు వరుసగా 11వ ట్రేడింగ్ సెషన్‌లోనూ కొనుగోళ్లు కొనసాగించారు. సోమవారం ఒక్కరోజే రూ.4,864.68 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. ఈ 11 సెషన్లలో వారి మొత్తం నికర కొనుగోళ్లు రూ.94,000 కోట్ల మార్కును దాటాయి. మరోవైపు నిఫ్టీ బ్యాంక్ సూచీ ఇంట్రాడేలో 62,442.20 పాయింట్ల సరికొత్త గరిష్ఠాన్ని తాకింది. బిఎస్ఇ సెన్సెక్స్ 427.40 పాయింట్లు లాభపడి 82,532.19 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 సూచీ 96.30 పాయింట్లుపెరిగి 25,387.40 వద్ద స్థిరపడింది. వరుసగా రెండు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ 1.15 శాతం, నిఫ్టీ 0.97 శాతం చొప్పున లాభపడ్డాయి. నిఫ్టీ పెరుగుదలకు యాక్సిస్ బ్యాంక్ 1.98, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1.66, రిలయన్స్ ఇండస్ట్రీస్ 1.65 షేర్లు ప్రధానంగా దోహదపడ్డాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 సూచీ 0.27 శాతం లాభపడగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 సూచీ 0.09 శాతం నష్టపోయింది. ఎన్ఎస్ఇలో 1,815 షేర్లు లాభాల్లో ముగియగా, 1,813 షేర్లు నష్టాలను నమోదు చేశాయి. మరో 120 షేర్లలో ఎలాంటి మార్పు చోటుచేసుకోలేదు. కమోడిటీ మార్కెట్ కమోడిటీ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ డిసెంబరు 2026 కాంట్రాక్ట్ ధర 13 సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 92.27 డాలర్లకు చేరింది. డిసెంబరు 4, 2026 సెటిల్‌మెంట్‌కు సంబంధించిన ఎంసిఎక్స్ గోల్డ్ ఫ్యూచర్స్ ధర 0.31 శాతం తగ్గి రూ.1,34,125కు చేరింది. బాండ్ మార్కెట్ భారత్ 10 యేళ్ల బెంచ్‌మార్క్ ప్రభుత్వ బాండ్ల రాబడి గత సెషన్ ముగింపు స్థాయి 7.303 శాతం నుంచి 0.86 శాతం తగ్గి 7.255 శాతానికి చేరింది.అమెరికా 10 యేళ్ల బాండ్ల రాబడి 0.47 శాతం తగ్గి 5.100 శాతంగా నమోదైంది.ఫారెక్స్ మార్కెట్‌విదేశీ మారక మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి స్వల్పంగా బలపడింది. గత ట్రేడింగ్ సెషన్‌లో 93.9400 వద్ద ముగిసిన రూపాయి, మంగళవారం 93.5075 స్థాయిలో ట్రేడయింది. ఎస్ఎంఎల్ మహీంద్రా షేరు 5 శాతం,సెంకో గోల్డ్ షేరు 4.89 శాతం,టిటికె హెల్త్‌కేర్ షేరు 18.47 శాతం, దూసుకెళ్లింది.డిక్సన్ టెక్నాలజీస్ షేరు 1.48 శాతం పెరిగాయి. గ్రీవ్స్ కాటన్ షేరు 6.74 శాతం.టిసిపిఎల్ ప్యాకేజింగ్ షేరు 2.92 శాతం, ఆస్ట్రాజెనెకా ఫార్మా ఇండియా షేరు 2.24 శాతం లాభపడ్డాయి. గతంలో బార్బెక్యూనేషన్ హాస్పిటాలిటీగా పిలిచిన యునైటెడ్ ఫుడ్‌బ్రాండ్స్ షేరు 0.56 శాతం పెరిగింది. ముడి చమురు ధరల తగ్గుదల, విదేశీ పెట్టుబడుల ప్రవాహం, రూపాయి బలోపేతం, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్లు దేశీయ మార్కెట్లకు అండగా నిలిచాయి.

బలపడుతున్న భారత్ రూపాయి



ముంబయి,నవంబరు 17: అంతర్జాతీయంగా సానుకూల పరిణామాలతో ఈరోజు అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ భారీగా బలపడింది. ముడి చమురు ధరలు తగ్గడం, దేశీయ మార్కెట్లలోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహం బలంగా కొనసాగడం రూపాయికి మద్దతుగా నిలిచాయి. నేటి ట్రేడింగ్ ప్రారంభంలో రూపాయి విలువ 31 పైసలు లాభపడి 93.62 వద్ద కొనసాగింది. ఈ ఉదయం మార్కెట్ ప్రారంభంలో 93.72 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టిన రూపాయి, కొద్దిసేపటికే మరింత పుంజుకుంది. నిన్నటి ట్రేడింగ్ ముగిసే సమయానికి రూపాయి 25 పైసలు లాభపడి 93.94 వద్ద స్థిరపడిన విషయం తెలిసిందే. కరెన్సీ నిపుణుల విశ్లేషణ ప్రకారం తగ్గుతున్న చమురు ధరల వల్ల ద్రవ్యోల్బణ ఆందోళనలు తగ్గడం, దేశీయ మార్కెట్లు బలంగా ఉండటం వంటి అంశాలు రూపాయికి సానుకూలంగా మారాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు వరుసగా ఐదో రోజు నికర కొనుగోలుదారులుగా నిలిచారు. నిన్న ఒక్కరోజే వారు రూ. 4,864 కోట్ల విలువైన ఈక్విటీలను కొనుగోలు చేశారు. మరోవైపు అమెరికా డాలర్ బలపడటం రూపాయి లాభాలకు కొంతమేర అడ్డుకట్ట వేస్తోంది. ప్రపంచంలోని ఆరు ప్రధాన కరెన్సీలతో డాలర్ బలాన్ని కొలిచే డాలర్ ఇండెక్స్ 0.04 పెరిగి 103.50 వద్ద ఉంది. ఇది 2025 ఏప్రిల్ తర్వాత ఇదే అత్యధిక స్థాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచవచ్చనే అంచనాలు డాలర్‌కు బలాన్నిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ఫ్యూచర్స్ ధర 0.75 శాతం తగ్గి బ్యారెల్‌కు 91.75 వద్ద ట్రేడ్ అవుతోంది. పశ్చిమాసియా నుంచి సరఫరా మెరుగవడంతో చమురు ధరలు తగ్గుముఖం పట్టాయి.

కోటక్ మ్యూచువల్ ఫండ్ నుంచి కొత్త ఎన్ఎఫ్ఒ



ముంబయి, నవంబరు 17: దేశీయ మ్యూచువల్ పండ్ దిగ్గజాల్లో ఒకటైన కోటక్ మ్యూచువల్ ఫండ్ తమ స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ప్లాట్ ఫామ్ కింద ఇన్ఫినిటీ ఈక్విటీ లాంగ్ షార్ట్ ఫండ్ ప్రారంభించింది. ఇది ఒక ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ స్కీమ్. ఈ న్యూ ఫండ్ ఆఫర్ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించగా డిసెంబరు 1, 2026 వరకు కొనసాగనుంది. ఆ తర్వాత డిసెంబరు 10 నుంచి క్రయ విక్రయాలకు ఓపెన్ మార్కెట్ల అందుబాటులో ఉండనుంది. ఈ పథకంలో కనీస పెట్టుబడి మొత్తం రూ.10 లక్షలు. కోటక్ మ్యూచువల్ ఫండ్ కొత్తగా ఇన్ఫినిటీ ఈక్విటీ లాంగ్ షార్ట్ ఫండ్ అనే ఓపెన్ ఎండెడ్ ఈక్విటీ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీని తమ స్పెషలైజ్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ప్లాట్‌ఫారమ్ మీదుగా లాంచ్ చేసింది. ఈ కేటగిరీలో ఫండ్ హౌస్ రెండో ఫండ్ మాత్రమే కావడం గమనార్హం. ఇప్పటికే సబ్‌స్క్రిప్షన్ ఓపెన్ అవగా డిసెంబరు 1 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. డిసెంబరు 10 నుంచి ఓపెన్ మార్కెట్లోకి వస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ.10 లక్షలుగా ఉంటుంది. ఆ తర్వాత ఎంతైనా ఇన్వెస్ట్ చేయవచ్చు. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్ వంటివి సైతం ఎంచుకోవచ్చు. ఈ కొత్త ఫండ్ నిఫ్టీ 100 టిఆర్ఐ బెంచ్ మార్క్‌గా తీసుకుంటుంది. ఈ ఫండ్‌ను కల్పేశ్ జైన్, రోహిత్ టండన్, అభిశేఖ్ బైసెన్ నిర్వహిస్తారని ఎఎంసి తెలిపింది.

సాధారణ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ కేవలం షేర్ల ధరలు పెరిగినప్పుడు మాత్రమే లాభాలను ఆర్జిస్తాయి. కానీ ఈ సింగిల్ లాంగ్‌షార్ట్ వ్యూహం అదనపు సాధనాలను ఉపయోగిస్తుంది. కోటక్ మహీంద్రా ఏఎంసీ ఎండీ నీలేశ్ షా, ఫండ్ మేనేజర్లు కల్పేశ్ జైన్, రోహిత్ టండన్, అభిశేక్ బైసెన్ తెలిపిన వివరాల ప్రకారం ఈ ఫండ్ ప్రధానంగా నాణ్యమైన, బలమైన వృద్ధి సామర్థం ఉన్న లార్జ్ క్యాప్ కంపెనీల షేర్లలో బాటమ్ అప్ విధానంలో పెట్టుబడి పెడుతుంది. మార్కెట్ ప్రతికూలంగా ఉన్నప్పుడు నష్టాలను పరిమితం చేసేందుకు కవర్డ్ కాల్స్ ద్వారా ఆప్షన్ ప్రీమియం సంపాదించడం, పుట్ ఆప్షన్లు, షార్ట్ ఫ్యూచర్స్ ద్వారా హెడ్జింగ్ చేయడం, పరిస్థితులకు అనుగుణంగా ట్యాక్టికల్ క్యాష్ కాల్స్ తీసుకునే వెసులుబాటు దీనికి ఉంటుంది. ఈ పథకం నిఫ్టీ 100 టిడిఆర్ఐ సూచీని బెంచ్ మార్క్‌గా అనుసరిస్తుంది. గత జులై 2026లో కోటక్ ప్రారంభించిన తొలి